Crime News ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

సోమవారం
27.10.2025

### ఇంట్లో ఈగల మోత...

## బయట పల్లకిల మోత

సిద్దిపేటలో ట్రాక్టర్లు అందించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొరం కొట్టుకునే తమపై అక్రమ కేసులు పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని వడ్డెర సోదరుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. కేసీఆర్ ఉన్నప్పుడు హైదరాబాద్‌లో బిల్డింగులు నిర్మించేవాళ్లకు, మీకు చేతినిండా కూడా పని దొరికేదని అన్నారు. కేసీఆర్ హైదరాబాద్‌లో లక్ష డబల్ బెడ్ రూమ్ ఇల్లులు కట్టిండని హరీశ్‌రావు అన్నారు. రేవంత్ రెడ్డి లక్ష ఇండ్లను కూలగొట్టిండని పేర్కొన్నారు. పేదల ఇండ్లు కూల్చొద్దంటే, హైడ్రా బందు కావాలంటే కాంగ్రెస్ ను ఓడకొట్టాలే అని విమర్శించారు. హైదరాబాద్‌లో ఇల్లులు కూలగొట్టినా ప్రజలు నాకే ఓటేసిర్రని రేవంత్ రెడ్డి విర్రవీగుతాడని చెప్పారు. ఎన్నికల ముంగట మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని గ్యారెంటీ కార్డు ఇచ్చారని హరీశ్‌రావు అన్నారు. రెండువేల పెన్షన్ రూ.4000 చేస్తామన్నారని.. చేశారా కాంగ్రెస్ వాళ్లు అని ప్రశ్నించారు. 200 ఉన్న పెన్షన్ కేసీఆర్ 2000 చేసిండని చెప్పారు. 4000 పెన్షన్ ఇవ్వకపోయినా మహిళలకు 2500 ఈయకపోయినా నాకే ఓటేశారు అని రేవంత్ రెడ్డి అంటాడని తెలిపారు. మహిళలకు 2500 రావాలన్నా, వృద్ధులకు 4000 పెన్షన్ రావాలన్నా జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను ఓడగొట్టాలని పిలుపునిచ్చారు. ఓటుతో రేవంత్ రెడ్డి చెంపలు వాయించి బుద్ధి చెప్పాలన్నారు. రేవంత్ రెడ్డి డబ్బు మూటలను, గుండాలను నమ్ముకున్నారని తెలిపారు. నేను కేటీఆర్.. కేసీఆర్‌తో మాట్లాడి రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా పైకి రావడానికి సంపూర్ణమైన బాధ్యత తీసుకుంటానని హరీశ్‌రావు తెలిపారు. ఆరోజు మీరు అడగకపోయినా హైదరాబాద్‌లో వడ్డెర సంఘానికి కేసీఆర్ ఎకరం భూమి ఇచ్చిండని గుర్తుచేశారు. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్‌లో వడ్డెర ఆత్మగౌరవ భవనానికి స్థలాలను కేటాయించిందని చెప్పారు. దాని నిర్మాణానికి డబ్బులు ఇచ్చిందని తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం అంటే కటింగ్ మాస్టర్ అని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఎక్కడా కొత్త స్కీమ్ పెట్టింది లేదు కొత్త భవనం కట్టింది లేదని విమర్శించారు. కేసీఆర్ కట్టిన ఫ్లైఓవర్లకు, బిల్డింగ్ లకు రిబ్బన్లు కట్ చేసుడు.. కేసీఆర్ పెట్టిన స్కీములను కటింగ్ చేసుడు చేస్తుండని అన్నారు. కేసీఆర్ కిట్టు, బతుకమ్మ చీర, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ అన్ని పథకాలకు కత్తెర పెట్టిండని మండిపడ్డారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవులకు, కురుమలకు ఆత్మగౌరవ భవనాలను హైదరాబాద్‌లో నిర్మించామని చెప్పారు. రేవంత్ రెడ్డి.. ఒక రూపాయి అయినా బీసీల ఆత్మగౌరవ భవన నిర్మాణాలకు ఇచ్చావా అని హరీశ్‌రావు విమర్శించారు.రేవంత్ రెడ్డికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ ప్రారంభించిన బీసీ ఆత్మగౌరవ భవనాలకు నిధులు విడుదల చేసి పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వడ్డెర సమాజం రాజకీయంగా, ఆర్థికంగా పైకొచ్చే విధంగా బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ ఎప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. వడ్డెర అంటే బండ జాతి, మొండి జాతి, మాట తప్పని జాతి అని హరీశ్‌రావు అన్నారు. జూబ్లీహిల్స్‌లో మాగంటి సునీతమ్మ భర్తను కోల్పోయి చిన్నపిల్లలు ఉన్నారని హరీశ్‌రావు తెలిపారు. గోపీనాథ్ చనిపోతే ఆ కుటుంబాన్ని అనాథలుగా వదిలేయమంటారా అని ప్రశ్నించారు. భర్త చనిపోతే ఏడ్చిన ఆడపడుచుని కాంగ్రెస్ నాయకులు అవహేళన చేశారని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరి ఓటు 11వ తారీఖు రోజు పోలింగ్ బూత్‌కు పోయి సునీతమ్మకు ఓటు వేయాలన్నారు. కారు మీద ఓటు గుద్దితే రేవంత్ రెడ్డి గువ్వ గుయ్యిమనాలన్నారు.

## విద్యార్థుల వరుస మరణాలు ఆందోళనకరం

రాష్ట్రంలో ఉన్న 840 సంక్షేమ హాస్టళ్లు, స్కూళ్లు సమస్యలకు కేంద్రాలుగా మారాయని అన్నారు. తాగేందుకు గుక్కెడు నీళ్లు కరువు. ఆర్వో ప్లాంట్లు పనిచేసిన దాఖలాలు లేవని అన్నారు. గిరిజన విద్యార్థుల వరుస మరణాలపై కూటమి ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మరణించిన 21 మంది విద్యార్థులకు రూ. 50 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బడుల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలని సూచించారు.

### మొంథా తుపాను

## నేపథ్యంలో స్కూల్స్ బంద్

ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కాలేజీలకు, అంగన్‌వాడీలకు ఈ నెల 27, 28 తేదీల్లో సెలవులు ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

**అనకాపల్లి జిల్లాలో స్కూల్స్ బంద్...**

మొంథా తుపాను ప్రభావం దృష్ట్యా అనకాపల్లి జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థలకు అక్టోబరు 27, 28, 29 మూడు రోజుల పాటు సెలవులు ప్రకటించారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఓ ప్రకటన విడుదల చేశారు. భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా విద్యా సంస్థలను తెరిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ హెచ్చరించారు.

**తూర్పుగోదావరి జిల్లాలో విద్యాసంస్థలకు సెలవులు..**

తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తం అయ్యారు. ఈనెల 27, 28వ తేదీల్లో తూర్పుగోదావరి జిల్లాలో విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించారు. కలెక్టరేట్, రెవెన్యూశాఖ కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే, విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మరో పది రోజుల్లో వరిపంట చేతికి వచ్చే సమయంలో తుపాను హెచ్చరికలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో ఈదురుగాలులకు వరిపంట నేలకొరుగుతోందని అన్నదాతలు వాపోతున్నారు. వరి దుబ్బులు నీటమునగటంతో పంట నష్టపోయామని రైతులు ఆవేదన చెందుతున్నారు.

**ప్రయాణాలు చేయొద్దు: కలెక్టర్ చదలవాడ నాగరాణి**

మరోవైపు.. పశ్చిమగోదావరి జిల్లాలోని తీరప్రాంతాల్లో మొంథా తుపాను ప్రభావం ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలకు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పలు సూచనలు చేశారు. ఈ మేరకు కలెక్టర్ చదలవాడ నాగరాణి ఓ ప్రకటన విడుదల చేశారు. తుపాను పరిస్థితుల దృష్ట్యా ఈనెల 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు అత్యవసరమైతే తప్పా ప్రయాణాలు చేయొద్దని సూచించారు. ముఖ్యంగా సముద్రతీర ప్రాంతాల్లో ప్రజలు తిరగవద్దని దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే బీచ్‌లు, పర్యాటక రీక్రియేషన్ సంబంధిత కార్యకలాపాలను నిలిపివేసినట్లు గుర్తుచేశారు. విద్యుత్ ఉద్యోగులు అంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి మార్గనిర్దేశం చేశారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్ సమస్యలు తలెత్తితే వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆజ్ఞాపించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులంతా అందుబాటులో ఉండాలని సూచించారు. కిందపడిన కరెంట్ వైర్లు, స్తంభాలతో ప్రజలు జాగ్రత్త వహించాలని దిశానిర్దేశం చేశారు. రేపు(సోమవారం) నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)ని రద్దు చేస్తున్నట్లు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు.

# 21వ శతాబ్దం ఆసియాన్ దేశాలవే

సెంట్రాలిటీని, ఇండో పసిఫిక్ దృష్టికోణాన్ని భారత్ మద్దతు ఇస్తుందని స్పష్టమైందన్నారు. ప్రపంచంలో ఏర్పడుతున్న అనిశ్చిత పరిస్థితుల్లో భారత్-ఆసియాన్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం నిరంతరం బలపడుతోందని మోదీ పేర్కొన్నారు. ఈ బలమైన భాగస్వామ్యం ప్రపంచ స్థిరత్వానికి, అభివృద్ధికి మూలం అవుతోందన్నారు. ఈ ఏడాది ఆసియాన్ సదస్సు థీమ్ 'ఇంక్లూజివిటీ అండ్ సస్టైనబిలిటీ'గా ఉండడం ఉమ్మడి కృషిని ప్రతిబింబిస్తున్నదని, డిజిటల్ ఇన్‌క్లూజన్, ఫుడ్ సెక్యూరిటీ, సరఫరా గొలుసు స్థిరత్వం వంటి రంగాల్లో సహకారం మరింత బలోపేతమవుతుందన్నారు. సమన్వయకర్త పాత్రను సమర్థవంతంగా నిర్వర్తించినందుకు ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు మార్కోస్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇంకా మాట్లాడుతూ థాయిలాండ్ రాణి తల్లి మరణంపై అన్ని భారతీయుల తరపున, థాయిలాండ్ రాజకుటుంబం, ప్రజలకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నానన్నారు. దసరా, దీపావళి పండుగల వేళ జీఎస్టీ శ్లాబులలో తీసుకొచ్చిన మార్పులు అన్ని వర్గాల్లో సంతోషాన్ని నింపాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. మన్‌కీ బాత్ 127వ ఎపిసోడ్‌లో ఆయన మాట్లాడారు. జీఎస్టీ మార్పులవల్ల ఈ సీజన్లో దేశీయ వస్తువుల కొనుగోళు గణనీయంగా పెరిగాయన్నారు.

వంట నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించాలని రాసిన లేఖకు సానుకూల స్పందన వచ్చిందని ప్రధాని వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్‌లోని అంబికాపుర్‌లో గార్బేజ్ కేఫ్ వినూత్నంగా పర్యావరణానికి సేవలు అందిస్తోందని తెలిపారు. అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలను ఇచ్చి ఫుల్ మీల్స్ తినొచ్చు. మీరు కిలో వ్యర్థాలు ఇస్తే.. లంచ్ లేదా డిన్నర్ ఏర్పాటు చేస్తారు. అదే అరకిలో ఇస్తే అల్పాహారం ఇస్తారు. ఈ కేఫ్‌ను అంబికాపూర్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తోందని ప్రధాని అభినందించారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో జరుపుకుంటున్న ఛాత్‌పూజ మహోత్సవం గురించి, మావోయిస్టుల గురించి కూడా ప్రధాని మోదీ మన్ కీ బాత్‌లో ప్రస్తావించారు.

# 21 మంది మావోయిస్టుల లొంగుబాటు..!

కేశ్‌కాల్ డివిజన్ కుమారి, కిస్కోడా ఏరియా కమిటీ మావోయిస్టులని.. లొంగిపోయిన వారిలో కేశ్‌కాల్ డివిజన్ కమిటీ కార్యదర్శి ముకేష్, నలుగురు డీవీసీఎంలు (డివిజన్ వైస్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ఏఎంసీ (ఏరియా కమిటీ సభ్యులు)లతో పాటు ఎనిమిది మంది పార్టీ సభ్యులు ఉన్నారని పోలీసు అధికారులు తెలిపారు. బస్తర్‌రేంజ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పీ సుందర్‌రాజ్ మాట్లాడుతూ.. మావోయిస్టులు తాము అనుసరిస్తున్న మార్గం వ్యర్థమని భావించి.. వారి జీవితాలను పునర్నిర్మించుకునేందుకు జనజీవన స్రవంతిలోకి తిరిగి రావాలని ఎంచుకున్నారన్నారు. ఆయుధాలను విడిచిపెట్టిన 21 మందిలో 13 మంది మహిళలు, ఎనిమిది మంది పురుషులు ఉన్నారన్నారు. వారంతా సాయుధ పోరాటాన్ని వీడి శాంతి, పురోగతి మార్గంలో వెళ్లాలనుకుంటున్నారని పోలీస్ అధికారి పేర్కొన్నారు. లొంగుబాటు సమయంలో మావోయిస్టులు 18 ఆయుధాలను అప్పగించారు. ఇందులో మూడు ఒకే 47 రైఫిల్స్, నాలుగు ఎస్ఎల్ఆర్‌లు, రెండు ఇన్సాస్ రైఫిల్స్, ఆరు 303 రైఫిల్స్, రెండు సింగిల్ షాట్ రైఫిల్స్, ఓ బీజీఎల్ (బారెల్ గ్రెనేడ్ లాంచర్) ఉన్నాయి. చట్టప్రకారం పునరావసం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. లొంగుబాటు, పునరావాసానికి సంబంధించిన వివరాలన్నీ త్వరలోనే వివరిస్తామని ఐజీ సుందర్‌రాజ్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. ఇటీవల పెద్ద సంఖ్యలో మావోయిస్టులు అడవి మార్గాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారు. అక్టోబర్ మూడో వారంలో దాదాపు 238 మంది మావోయిస్టులు లొంగిపోచారు. 17న బస్తర్ జిల్లా ప్రధాన కార్యాలయం జగదల్‌పూర్‌లో అధికారుల ముందు లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యుడితో సహా దాదాపు 210 మంది మావోయిస్టులు లొంగిపోయిన విషయం తెలిసింది. రూ.9.18 కోట్ల రివార్డును ప్రకటించారు. లొంగిపోయిన సీనియర్ నేతల్లో కేంద్ర కమిటీ సభ్యుడు రూపేష్ అలియాస్ సతీశ్, భాస్కర్ అలియాస్ రాజ్‌మన్ మాండవి, రాణిత, రాజు సలాం, ధన్ను వెట్టి, అలియాస్ సంతు, నలుగురు సభ్యులు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ, ప్రాంతీయ కమిటీ సభ్యుడు రతన్ ఎలామ్ ఉన్నారు.

# మొంథా తుపాను ముప్పు

**ఎస్ఎంఎస్ అలర్ట్స్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్ కాల్స్, వాట్సప్‌ల ద్వారా ప్రజలకు ముందస్తుగా హెచ్చరికలు పంపాలి. రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించి అందుకు అనుగుణంగా కార్యాచరణ అమలు చేయాలి" అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.**

సాంకేతికతను వినియోగించుకుంటూ తుపాను సహాయక చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. 6 ఎన్డీఆర్ఎఫ్, 13 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు చెప్పారు. కోస్తా జిల్లాలన్నింటిపైనా తుపాను ప్రభావం చూపే అవకాశం ఉందని, కాకినాడ పరిధిలోని 6 మండలాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని చెప్పారు. అవసరమైతే ప్రజలను తరలించేందుకు హెలికాప్టర్లను కూడా సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మొంథా తుపాను దృష్ట్యా రెవెన్యూ అధికారులను మంత్రి అనగాని సత్యప్రసాద్ అప్రమత్తం చేశారు. నాలుగు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురుస్తాయన్న హెచ్చరికలతో ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులంతా క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు.

తుపాను నేపథ్యంలో అంబేడ్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా ముందస్తు రక్షణ ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ ఆర్ మహేశ్‌కుమార్ వెల్లడించారు. జిల్లాలో 90 కి.మీ పరిధిలో సముద్రతీర ప్రాంతం ఉందని ప్రతి మూడు కిలోమీటర్లకు ఒక వాచ్‌పాయింట్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించుతున్నామన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు పెట్టుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 28, 29 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించినట్లు చెప్పారు. మరోవైపు దూసుకొస్తున్న మొంథా తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కాకినాడ జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఉప్పాడ కొత్తపల్లి మండలంలో తీర ప్రాంత గ్రామాలపై తుపాను తీవ్ర ప్రభావం చూపనున్న నేపథ్యంలో స్థానికులతో అధికారులు సమావేశం నిర్వహించారు.

కాకినాడ ఆర్టీవో మధుబాబు, పిఠాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పీడీ చైత్ర వర్షిణి ఆధ్వర్యంలో స్థానిక మత్స్యకారులతో సమావేశం నిర్వహించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని, బోట్లను సురక్షితంగా ఒడ్డుకు చేర్చాలని కోరారు. మండలంలో 27 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తీర ప్రాంత వాసులను ఆయా పునరావాస కేంద్రాలకు తరలించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం క్షేత్రస్థాయిలో తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆర్డీవో మల్లిబాబు అధికారులతో చర్చించారు.

# పరకామణిలో చోరీ

విధులకు వచ్చి 900 డాలర్లు తస్కరించారన్నారు. పరకామణిలో చోరీ ఘటన, తదితర అంశాలపై పట్నా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నర్సింహారెడ్డి, సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణతో కలిసి ఎల్వీ సుబ్రహ్మణ్యం మీడియాతో మాట్లాడారు. "2012 నుంచి పరకామణి లెక్కింపులో కొన్ని మార్పులు తెచ్చారు. విధుల్లో ఉండే సిబ్బంది అందుబాటులో లేకపోవడం వంటి సమస్యల కారణంగా భక్తులను లెక్కింపు కోసం తీసుకురావడం ప్రారంభించారు. 2023 ఏప్రిల్ 29న రవికుమార్ అనే క్లర్క్ పరకామణి విధులకు వచ్చారు. ఆయన పెద్ద జీయంగార్ కార్యాలయానికి చెందిన వ్యక్తి. రవికుమార్ పరకామణిలో డబ్బు దొంగిలించేందుకు ప్రయత్నిస్తే సతీశ్‌కుమార్ అనే విజిలెన్స్ అధికారి పట్టుకున్నారు. 900 డాలర్లు తస్కరించినట్లు రవికుమార్ అంగీకరించాడు. మే 19న తితిదేకు 7 ఆస్తులను దానం చేస్తానని ప్రతిపాదించారు. ఆ ఆస్తుల విలువ రూ.కోట్లలో ఉన్నట్లు బోర్డు దృష్టికి తీసుకొచ్చాడు. ఆస్తుల డొనేషన్ ఇవ్వాలంటే వాటి వివరాలను పత్రికల్లో ప్రచురించి ఎవరికీ అభ్యంతరం లేకపోతేనే తీసుకోవాలి. అయితే ప్రకటన ఇచ్చేంత సమయం లేదని.. దాని నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరడంతో బోర్డు అంగీకారం తెలిపింది. అసలు అంత త్వరగా ప్రక్రియ పూర్తిచేయడానికి కారణాలు మాత్రం చెప్పలేదు. ఆ ఆస్తుల విలువ రూ.14 కోట్లు అని రిజిస్టర్ వ్యాల్యూ ఉంది.. కానీ అతడు దొంగిలించింది రూ.70వేలు. ఆ తర్వాత సతీశ్, రవికుమార్ లోక్‌అదాలత్‌కి వెళ్లారు. సమస్యను తామే పరిష్కరించుకుంటామని అనుమతి తీసుకున్నారు. పోలీసుల ఒత్తిడితోనే తాను రాజీకి అంగీకరించినట్లు సతీశ్ చెబుతున్నారు. స్వామివారి ఆస్తులు కాపాడే ప్రక్రియ సరిగా జరగలేదని ఇదంతా చూస్తే తెలుస్తోంది. ఈ వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం విశ్రాంత న్యాయమూర్తితో విచారణ జరిపించాలి" అని ఎల్వీ సుబ్రహ్మణ్యం కోరారు.

**రూ.100 కోట్లు ఉన్న వ్యక్తి క్లర్క్‌గా పనిచేయడమేంటి?**

తితిదేలో ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం బాధాకరమని పట్నా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నర్సింహారెడ్డి అన్నారు. "నిరుపేదలు కూడా స్వామివారిని విరాళాలు ఇస్తారు. డబ్బు లెక్కించే స్థానంలో లేని రవికుమార్ వద్దకు డాలర్ల కట్ట ఎలా వచ్చింది. ఎవరి సహాయం లేకుండా అది అతడి వద్దకు వచ్చిందని అనుకోలేం. ఆలయంలో చేసిన దొంగతానికి కఠిన శిక్ష పడాలి.. కానీ ఈ ఘటనను రాజీ చేశారు. ఇది అత్యంత హీనమైన దొంగతనం. దాదాపు రూ.100 కోట్లు ఉన్న వ్యక్తి క్లర్క్‌గా పనిచేయడమేంటి? రవికుమార్‌ను శిక్షించడం.. ఇకపై ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవడం పాలకవర్గం బాధ్యత" అని అన్నారు.

**మళ్లీ విచారణ చేపట్టాలి : సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ**

పరకామణిలో చోరీ వ్యవహారంపై మళ్లీ విచారణ చేపట్టాలని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ కోరారు. దాదాపు 20 ఏళ్లు అక్కడ పనిచేసిన వ్యక్తి దొంగతానికి పాల్పడితే నమ్మకద్రోహం కింద కేసు నమోదు చేయాలన్నారు. "ఎఫ్ఐఆర్ చూస్తే చాలా సాధారణంగా కనిపించింది. రవికుమార్, అతడి భార్య తితిదేకి విరాళంగా ఇచ్చిన రూ.14కోట్లు ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై ఎక్కడా విచారణ జరగలేదు.

క్రిమినల్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న వాళ్లు తితిదే బోర్డులో ఉండకూడదు. భగవంతుడి పవిత్రతను కాపాడాలి అనుకునే వారు అక్కడ ఉండాలి. భక్తులు విశ్వాసంతో ఉండే చోట ఇలాంటి ఘటనలు చాలా బాధాకరం" అని అన్నారు. బోర్డు సభ్యుడిగా మొదటి సమావేశంలోనే ఈ ఘటనను లేవనెత్తానని తితిదే బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. 20 ఏళ్లుగా వెంకటేశ్వరస్వామికి సేవ చేస్తున్నానని చెప్పారు. స్వామి వారి విషయంలో తప్పు చేసిన వారు శిక్ష అనుభవిస్తారన్నారు. తనపై చాలా ఒత్తిడి తెస్తున్నారని చెప్పారు. ఈ ఘటన ఎంతో కలచివేసిందని చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకులు రంగరాజన్ అన్నారు. బాధ్యులను శిక్షించాలని కోరారు. భగవంతుడికి సంబంధించిన కానుకలను ఎంతో పవిత్రంగా భావించాలన్నారు. పరకామణి సేవలో పాల్గొనేవారిని ఎంపిక చేసేందుకు ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించాలని కోరారు.

## ఈ నెల 27న ఈసీ ప్రెస్‌మీట్.. దేశవ్యాప్తంగా 'ఎస్ఐఆర్'పై కీలక ప్రకటన!

బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కు ఎన్నికల సంఘం సిద్ధమైంది. ఈ నెల 27న సాయంత్రం 4.45 గంటలకు మీడియా సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించింది. తొలిదశలో భాగంగా 10-15 రాష్ట్రాల్లో 'ఎస్ఐఆర్' నిర్వహణపై సోమవారం ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. వచ్చే ఏడాది ఎన్నికలకు వెళ్లనున్న తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిలు ఈ జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది. 'ఎస్ఐఆర్' కార్యక్రమానికి రాష్ట్రాల సీఈవోలు సన్నద్ధం కావాలని కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల ఆదేశించిన విషయం తెలిసిందే. దిల్లీలో నిర్వహించిన సీఈవోల సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ ఈ మేరకు సూచనలు జారీ చేశారు. 'ఎస్ఐఆర్'పై అనుమానాలను నివృత్తి చేశారు. అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో పరిస్థితులను తెలుసుకున్నారు. దేశంలోని చాలావరకు రాష్ట్రాలు 2002-04 మధ్యకాలంలో ఓటరు జాబితాల సమగ్ర సవరణ చేపట్టాయి.తమిళనాడులో 'ఎస్ఐఆర్'.. భాజపా-అన్నాడీఎంకేపై సీఎం ఫైర్! నకిలీ ఓటర్లను తొలగించడంతోపాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది. బిహార్‌లో ఎన్నికలకు ముందు ఈ ప్రక్రియ నిర్వహించడంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. అయితే.. బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టే రాజ్యాంగబద్ధమైన అధికారం ఎన్నికల సంఘానికి ఉందని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా చూసుకోవాలని సూచించింది.

### ఇబ్బందులు పోవాలంటే..

## మన ప్రభుత్వం రావాలి

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మాట్లాడుతూ పల్లెటూర్లలో మాత్రమే నిర్వహించే బొడ్రాయి పండుగ ను హమాలీ బస్తీలో ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలు అంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఒక్క సనత్ నగర్ నియోజకవర్గంలోనే కాకుండా హైదరాబాద్‌లో ఎక్కడ ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా నిలిచే గొప్ప నాయకుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని.. బుద్ధి చెప్పాలి అంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కారుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉండే మీ బంధువులకు.. స్నేహితులకు నవంబర్ 11 నాడు కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని చెప్పాలని కోరారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, పద్మారావు నగర్ ఇన్‌చార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, కార్పొరేటర్ లు హేమలత, టీ మహేశ్వరి, సునీత, బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, కొలన్ బాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ పరిధిలోని వివిధ డివిజన్లకు చెందిన పలువురు నాయకులు, బస్తీవాసులు సత్యనారాయణ, సుభాష్, యాదగిరి, రవి, కుషాల్, వెంకటేశ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఏకంగా 22 ఫేక్ యూనివర్సిటీలు

ఆ సంస్థ జారీచేసే డిగ్రీలకు ఎలాంటి విలువ లేదని తెలిపింది. అసలు ఈ విశ్వవిద్యాలయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలకు సంబంధించిన ఏ చట్టాలకు లోబడి ప్రారంభించలేదని యూజీసీ స్పష్టం చేసింది. యూజీసీ డేటా ప్రకారం దేశంలో 22 గుర్తింపులేని యూనివర్సిటీలను నిర్వహిస్తున్నారని తేలింది. వీటిల్లో 9 దేశ రాజధాని ఢిల్లీలో ఉన్నాయి. వాటిలో ఐదు ఉత్తర్‌ప్రదేశ్‌లో ఉండగా.. మిగిలినవి కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరిల్లో నిర్వహిస్తున్నట్లు యూజీసీ గణాంకాలు చెబుతున్నాయి. ఢిల్లీలోని విద్యార్థులను మాయచేసి ఈ విశ్వవిద్యాల యాలు ఆకర్షిస్తున్నాయి. తమ సంస్థలకు పేర్లుపెట్టే సమయంలో 'నేషనల్', టెక్నాలజీ, మేనేజ్‌మెంట్, ఇన్‌స్టిట్యూట్ వంటి పదాలు వాడుతున్నారు. ఇక యూపీలో విద్యాపథ్, పరిషద్, ఓపెన్ యూనివర్సిటీ లాంటి పదాలను వినియోగిస్తున్నారు. విద్యార్థులు ఏదైనా సంస్థలో చేరే సమయంలో దాని పేరు సెక్షన్ 2 (ఎఫ్) లేదా 3 కింద యూజీసీ గుర్తించిన జాబితాలో ఉందో లేదో చెక్ చేసుకోవాలి. ఇక ఏఐసీటీఈ, పీసీఐ, ఎన్ఎంసీ వంటి కౌన్సిల్స్ నుంచి ఆయా సంస్థల్లో ఏ కోర్సుల నిర్వహణకు అనుమతులు లభించాయో సరిచూసుకోవాలి.

## తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు

ప్రారంభించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తరచూ నేరాలకు పాల్పడేవారిని 'హ్యాబిట్యువల్ అఫెండర్స్' అంటారని గుర్తుచేశారు. అందుకే అది ఒక రాజకీయ పార్టీనా 'హ్యాబిట్యువల్ అఫెండర్స్' ముఠానా అనే అనుమానం వస్తుందని దుయ్యబట్టారు. ఈ అసత్య ప్రచారాన్ని ప్రజలెవరూ నమ్మవద్దని విజప్తి చేశారు.

## ఏపీలో ప్రత్యేక డ్రైవ్...

**కర్నూలు, (నినాదం):** కర్నూలు బస్సు ప్రమాదం నేపథ్యంలో ఏపీ రవాణా శాఖ చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతోంది. రవాణా శాఖ కమిషనర్ మనీశ్ కుమార్ సిన్హా ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో రెండు రోజులుగా ప్రైవేటు వాహనాలను విస్తృతంగా తనిఖీ చేస్తున్నారు. ఇప్పటి వరకు నిబంధనలు ఉల్లంఘిస్తూ తిరుగుతున్న 361 ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేశారు. 40 బస్సులను సీజ్ చేశారు. అనుమతి లేకుండా బస్సులో సీటింగ్ మార్పులు చేసిన 63 ట్రావెల్స్ బస్సులు గుర్తించారు. అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేయని ట్రావెల్స్‌పై భారీగా జరిమానాలు విధించారు. అత్యవసర ద్వారాలు లేకుండా తిరుగుతున్న 11, అగ్నిమాపక పరికరాలు లేని 83 బస్సులపై కేసులు నమోదు చేసి జరిమానా విధించారు. బస్సుల్లో తగిన ఫైర్ అలారం, రక్షణ వ్యవస్థ లేని 14 బస్సులను గుర్తించారు. అనుమతి లేకుండా గూడ్స్, పార్సిళ్లను తీసుకెళ్లే 11 బస్సులకు జరిమానా విధించారు. నంద్యాల జిల్లాలో అత్యధికంగా 66, పల్నాడు 36, ప్రకాశం జిల్లాలో 34 బస్సులపై కేసులు నమోదు చేశారు. తిరుపతి జిల్లాలో 25, చిత్తూరు 8, కర్నూలు 14, ఎన్టీఆర్ 42, అన్నమయ్య జిల్లాలో 21 ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేశారు. బస్సుల్లో తనిఖీలు చేస్తూనే ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర ద్వారాల నుంచి ఎలా సురక్షితంగా బయటపడాలనే విషయమై ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

## సల్మాన్ ఖాన్ టెర్రరిస్ట్

**న్యూఢిల్లీ, (నినాదం) :** బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్ చేసిన వ్యాఖ్యలపై పాకిస్థాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అతడిని ఏకంగా ఉగ్రవాదుల జాబితాలో చేర్చింది. సల్మాన్‌ను పాక్ ప్రభుత్వం ఉగ్రవాదిగా ప్రకటిస్తూ అధికారిక నోటిఫికేషన్ జారీ చేసింది. ఇటీవల సౌదీ అరేబియాలో జరిగిన 'జాయ్ ఫోరమ్ 2025' కార్యక్రమంలో సల్మాన్ ఖాన్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఆ కార్యక్రమంలో పాకిస్థాన్‌ను, బలూచిస్థాన్‌ను సల్మాన్ వేరు చేసి మాట్లాడడమే ఆ దేశ ఆగ్రహానికి కారణం ఆ కార్యక్రమంలో పాల్గొన్న సల్మాన్ మాట్లాడుతూ.. 'సౌదీ అరేబియాలో హిందీ సినిమాలు సూపర్‌హిట్ అవుతున్నాయి. తమిళం, తెలుగు, మలయాళం సినిమాలు కూడా మంచి ఆదరణ పొందుతున్నాయి. ఇక్కడ పాకిస్థాన్ నుంచి, ఆఫ్ఘనిస్థాన్ నుంచి, బలూచిస్థాన్ నుంచి కూడా వచ్చిన వారు చాలా మంది ఉన్నారు' అని సల్మాన్ అన్నాడు. పాకిస్థాన్, బలూచిస్థాన్‌లను వేర్వేరుగా ప్రస్తావించడంతో పాక్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. సల్మాన్ వ్యాఖ్యలను దేశ వ్యతిరేక చర్యగా పరిగణించిన పాక్ ప్రభుత్వం అతడు ఒక ఉగ్రవాది అని ముద్ర వేసింది పాకిస్థాన్ ఉగ్రవాద నిరోధక చట్టం, 1997లోని 4వ షెడ్యూల్ కింద సల్మాన్ పేరును చేర్చింది. ఉగ్రవాదులతో సంబంధాలున్నట్లు అనుమానించే వ్యక్తులు ఉండే బ్లాక్‌లిస్ట్‌లో సల్మాన్ పేరును చేర్చింది. ఇలా బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న వ్యక్తుల కదలికలపై పాక్ చట్టాల ప్రకారం నిఘా పెడతారు. వారిపై ఆంక్షలు విధిస్తారు. అవసరమైతే చట్టరీత్యా చర్యలు తీసుకుంటారు. అయితే సల్మాన్ వ్యాఖ్యలు బలూచిస్థాన్ వేర్పాటువాద నేతల్లో మాత్రం ఆనందాన్ని కలిగించాయి. బలూచిస్థాన్ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న ప్రముఖ న్యాయవాది మీర్ యార్ బలూచ్.. సల్మాన్ చేసిన వ్యాఖ్యలు ఆరు కోట్ల ప్రజలకు ఆనందాన్ని కలిగించాయన్నారు.

## మరో స్లీపర్ బస్సులో మంటలు..

**న్యూఢిల్లీ, (నినాదం) :**ఆగ్రా-లఖ్‌నవూ ఎక్స్‌ప్రెస్‌వేపై మరో ప్రైవేటు బస్సులో మంటలు చెలరేగాయి. దిల్లీ నుంచి లఖ్‌నవూ మీదుగా గోండా ప్రాంతానికి వెళ్తున్న ఏసీ స్లీపర్ బస్సులో రెవ్రి టోల్ ప్లాజా సమీపంలో ఆదివారం మంటలు చెలరేగాయి. తెల్లవారుజామున 4:45 గంటల ప్రాంతంలో టోల్ ప్లాజాకు 500 మీటర్ల ముందు బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగినట్లు అధికారులు తెలిపారు. దీంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ ప్రయాణికులందరినీ కిందకు దించేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక బృందాలు ఘటనా స్థలానికి చేరుకొని..మంటలు ఆర్పివేశారు. బస్సులో ఉన్న దాదాపు 39 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. మొదట బస్సు చక్రంలో ప్రారంభమైన మంటలు వాహనంలోని మిగిలిన భాగాలకు వ్యాపించినట్లు డ్రైవర్ జగత్ సింగ్ తెలిపాడు. ప్రమాదం విషయం తెలుసుకున్న ప్రైవేటు బస్సు యాజమాన్యం ప్రయాణికులకు మరోబస్సును ఏర్పాటు చేసింది. బస్సుకు మంటలు అంటుకోవడానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# తన ఓటమికి కుట్ర ఉందో లేదో చెప్పాలి

**కుట్రలు చేసే నన్ను బయటకు గెంటేసారు**
**హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం**
**అమరుల కుటుంబాలకు సరైన గౌరవం దక్కలేదు**
**నిజామాబాద్‌లో ప్రారంభమైన జాగృతి జనంబాటలో కవిత**



నిజామాబాద్ : గత 20 ఏళ్లుగా కేసీఆర్, భారత రాష్ట్రసమితి పార్టీ కోసం పని చేశానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. అయితే తనను కుట్రలతో బయటకు పంపారని అన్నారు. శనివారం జాగృతి జనం బాటను నిజామబాద్ నుంచి ప్రారంభించారు. ఇవాళ నిజామాబాద్ జిల్లా, నవీపేట్ మండలం యంచ గ్రామంలో ఆమె పర్యటించి ప్రారంభ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నిజామాబాద్‌లో తాను ఓటమి పాలవ్వడం వెనుక కుట్ర ఉందో లేదో భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు ఆలోచించాలన్నారు. ఇంటి గుట్టు బయటపెట్టి.. కుట్ర చేసి నన్ను బయటకి పంపించారు. ఇప్పుడు నా దారి నేను వెతుక్కుంటున్నా. ఈ జిల్లా బిడ్డగా, కోడలిగా మీ ఆశీర్వాదం కోసం వచ్చా. 27 ఏళ్ల వయస్సులో ఉద్యమంలోకి వచ్చా. ఎన్ని కష్టాలు ఎదురైనా సరే సహనంతో ఎదురు చూశానని అన్నారు. నేను భారత రాష్ట్రసమితి పార్టీకి వ్యతిరేకంగా ఏమీ చేయలేదు. కానీ, కుట్ర చేసి నన్ను బయటకు పంపించారు. ఏం కుట్ర జరిగిందో పిల్లల్ని అడిగినా చెబుతారు. ఎన్ని అవమానాలు జరిగినా భరించాను. ఈ సమయంలో ఆశీర్వాదం కావాలని మీ ముందుకొచ్చానని అన్నారు. తొలి అడుగు మన గడ్డ మీద నుంచే వేయాలని వచ్చాను. గత 10 ఏళ్లలో మనం కొంత సాధించుకున్నాం. కానీ, అమర వీరుల కుటుంబాలకు దక్కాల్సిన గౌరవం, న్యాయం దక్కలేదు. వాటికోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. జనం బాటలో మేధావులు, విద్యార్థులు సహా అన్ని వర్గాలతో మాట్లాడతాను. అందర్నీ భాగస్వాములను చేస్తాను. ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి కావాలని నేను కోరుతున్నానని కవిత అన్నారు. ఇదే సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలపైనా నిలదీశారు. రైతన్నలకి ఎకరాకి 50 వేలు నష్టపరిహారం, ఆడబిడ్డలకు తులం బంగారం, పింఛన్ల పెంపు ఎప్పుడిస్తారంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. . రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే గోదావరి పరివాహక ప్రాంతంలో పంటలు నీట మునిగాయని కవిత ఆరోపించారు. తెలంగాణలోని 9 గ్రామాల్లో ఐదు వేల ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లిందన్న కవిత, వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి నీటిని విడుదల చేసి ఉంటే, రైతులకు నష్టం జరిగేది కాదన్నారు. అధికారులు, మంత్రులు చేసిన పాపం, రైతులకు శాపంగా మారిందని ఆమె వాపోయారు. రైతులకు యూరియా సైతం అందించలేని అసమర్థ ప్రభుత్వమిదని, బోనస్, మద్దతు ధర ఇవ్వకుండా రైతులను అడుగడుగునా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ÷రిళిదావరి పరివాహక ప్రాంతాల్లో మరో మారు పంట నష్టం పై సర్వే నిర్వహించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. 'ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం రైతులకు అందించాలి. వరద ముంపు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ సందర్శించి నష్టాన్ని అంచనా వేయించాలి. రైతుల సమస్యలను రాజకీయంగా చూడకుండా.. ఆదుకునేందుకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మంత్రి తుమ్మల కృషి చేయాలి. ఆడబిడ్డలకు తులం బంగారం, పింఛన్ల పెంపు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే షకీల్ రైతుల పక్షాన పోరాటం చేయాలని కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తానని ఈ సందర్భంగా కవిత అక్కడి ప్రజలకు మాటిచ్చారు. కవిత రాకతో యంచ జనసంద్రంగా మారింది.

## కవిత అవినీతి వ్యాఖ్యల ఆధార్యంగా చర్యలు

**నారాయణగూడ పోలీస్ స్టేషన్‌లో బల్మూరి ఫిర్యాదు**

హైదరాబాద్,అక్టోబరు25 : మాజీ ఎమ్మెల్సీ కవిత గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై చేసిన ఆరోపణల విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ నారాయణగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సెప్టెంబర్ 2న కవిత చేసిన ఆరోపణలపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని కోరుతూ ఆయన ఈ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు అనంతరం ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మీడియాతో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అవినీతి జరిగినట్లు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె అయిన ఎమ్మెల్సీ కవిత స్వయంగా ఆరోపించారని గుర్తు చేశారు. ఓ నలుగురు వ్యక్తులు కేసీఆర్‌కు తెలియకుండానే రాష్ట్ర సంపదను రాబందుల్లా దోచేశారని కవిత ఆధారాలతో ఆరోపించారు అని వెంకట్ పేర్కొన్నారు. ఇదే అంశంపై నారాయణగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరామని అన్నారు. గత ప్రభుత్వంలో దోచుకున్న సొమ్మును రాబట్టి వాటితో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తాము అని బల్మూర్ వెంకట్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు బాకీ పడినట్లు బీఆర్ఎస్ 'బాకీ కార్డుల' ఆరోపణలతో ప్రచారం చేస్తుండటంపై వెంకట్ మండిపడ్డారు. నిజానికి రాష్ట్రాన్ని పదేళ్లు దోచుకుతిన్నది అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. వారు దోచుకున్న ఆ అవినీతి సొమ్ము వెలికి తీస్తే రాష్ట్ర ప్రజలకు మేలు చేయవచ్చు అని ఆయన స్పష్టం చేశారు. కవిత ఆరోపణలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఔటర్ వద్ద బోల్తా పడ్డ ట్రావెల్స్ బస్సు

హైదరాబాద్,అక్టోబరు25 : హైదరాబాద్‌లో మరో ప్రైవేట్ బస్సు బోల్తా పడింది. పెద్ద అంబర్‌పేట్ ఔటర్ రింగ్ రోడ్డు దగ్గర ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడగా, ప్రమాద సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తుంది. మియాపూర్ నుంచి గుంటూరు వెళ్తుండగా నియో గో ట్రావెల్స్ బస్సు ఔటర్ రింగ్ రోడ్డుపై నుంచి సర్వీస్ రోడ్డుపై నుంచి కిందకు దిగుతుండగా బోల్తా పడింది. అయితే, పఠాన్‌చెరువు దగ్గర ఔటర్ రింగ్ రోడ్డు ఎక్కి, పెద్ద అంబర్‌పేట్ వద్ద కిందికి దిగుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఇక, ఈ ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, స్థానికులు, ఔటర్ రింగ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులను సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.

## బీహార్‌లో ఎన్నికల కోలాహలం

**మరోవైపు ఛత్ పూజా సందడి**

పాట్నా,అక్టోబరు25 : బీహార్‌లో ప్రస్తుతం ఓట్ల పండుగ జరుగుతోంది. తాజాగా ఓట్ల పండుగతో పాటు తరతరాలుగా ఆచారంగా వస్తున్న ఛత్ ఫెస్టివల్ కూడా వచ్చేసింది. దీంతో రాష్ట్రమంతటా సందడి.. సందడి వాతావరణం.. కోలాహలం కనిపిస్తోంది. నాలుగు రోజుల పాటు ఛత్ పండుగ జరగనుంది. శనివారం ప్రారంభం కావడంతో సందడి నెలకొంది. ఈ పండుగ కోసం రాష్ట్రం బయట ఎక్కడున్నా సరే సొంత గ్రామాలకు వచ్చేస్తారు. అంత ఉత్సాహంగా.. ఆనందంగా ఈ పండుగను జరుపుకుంటారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఛత్ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. ఛత్ అనేది ఒక పురాతన ఇండో-నేపాల్ హిందూ పండుగ. తూర్పు భారతదేశం-దక్షిణ నేపాల్‌కు చెందిన పండుగ. ముఖ్యంగా భారతదేశంలోని బీహార్, జార్ఖండ్, తూర్పు ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ పండుగ జరుపుకుంటారు. అలాగే నేపాల్‌లోని కోషి, గండకి, బాగ్మతి, లుంబిని, మాధేష్ ప్రావిన్సుల్లో ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారు. విదేశాల్లో ఉన్న ప్రవాస భారతీయులు కూడా ఎంతో ఆనందంగా ఈ ఫెస్టివల్‌ను నిర్వహిస్తారు. ఛత్ పండుగను దీపావళి తర్వాత 6 రోజులకు జరుపుకుంటారు. ఈ పండుగను 'సూర్య షష్టి వ్రతం'గా పిలుస్తారు. మూడు రాత్రులు-నాలుగు పగళ్లు ఆచరాలు పాటిస్తారు. ఎంతో భక్తితో ఉపవాసం ఉండి.. పవిత్ర స్నానం చేసి సూర్య నమస్కారాలు చేస్తారు. వ్యక్తిగత కోరికలు నెరవేర్చాలని కోరుతూ సూర్యుడికి ప్రార్థనలు చేస్తారు. అందుకే ఈ పండుగను 'సూర్య షష్టి వ్రతం'గా పిలుస్తారు. ఇక భక్తులంతా ఒకేలాటి ప్రసాదాలు, నైవేద్యాలు సిద్ధం చేసుకుంటారు.ఛత్ పండుగలో స్వచ్ఛత, భక్తి, సాంస్కృతి గొప్పతనాన్ని సూచిస్తాయి. ఛత్ పండుగ అనేది అత్యంత పర్యావరణ అనుకూల మత పరమైన పండుగుల్లో ఒకటిగా పర్యావవరణవేత్తలు అభివర్ణిస్తారు. ఛత్ పూజను సూర్య దేవుడికి అంకితం చేస్తారు. ఛత్ మాతను కూడా పూజిస్తారు. పిల్లలకు అనారోగ్యాలు, వ్యాధుల నుంచి రక్షణ, దీర్ఘయుష్షుతో పాటు మంచి ఆరోగ్యం లభిస్తుందని ఈ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం. అక్టోబర్ 25 నుంచి 28 వరకు నాలుగు రోజుల పాటు చాలా భక్తితో నిర్వహిస్తారు. ఈ పండుగను మహిళలే కాకుండా.. పురుషులు కూడా ఎంతో భక్తిశ్రద్ధలతో చేపడతారు. ఉదయం సూర్య భగవానుని పూజించిన తర్వాత రాత్రిపూట ఛత్ పాటలు పాడతారు. అంతేకాకుండా వ్రత కథను చదువుతారు. ప్రతి రోజు ఉదయం 5-7 చెరుకు కర్రలను కలిపి ఒక మండపాన్ని ఏర్పాటు చేస్తారు. దాని కింద 12-24 దీపాలు వెలిగించి తేకువాతో పాటు సీజనల్‌లో వచ్చే పండ్లను సమర్పిస్తారు. మరుసటి రోజు ఉదయం 3-4 గంటల మధ్యే ఈ ఆచారాన్ని పూర్తి చేసేస్తారు. అనంతరం సూర్యుడు ఉదయించగానే సూర్య నమస్కారాలు చేసి వ్యక్తిగత కోరికలను తీర్చాలని ప్రార్థిస్తారు. అనంతరం నైవేద్యాలను అంకితం చేస్తారు. ప్రతి రోజున నది ఒడ్డునే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## స్లీపర్ ట్రావెల్స్.. డేంజర్ బెల్స్




ఇప్పుడు స్లీపర్ బస్సుల పేరు చెబితే భయం కలుగుతోంది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ట్రావెల్స్ బస్సులో శుక్రవారం (24.10.25) తెల్లవారు జామున చెలరేగిన మంటలు అనేక మందిని సజీవ దహనం చేసిన సంఘటన స్లీపర్ బస్సుల నిర్వహణ లోపాలకు సాక్షంగా మరోసారి చర్చనీయాంశం అవుతోంది. ఈ ప్రమాదంలో దాదాపు 20 మంది ప్రాణాలు కోల్పోగా, పది రోజుల క్రితం రాజస్థాన్‌లోనూ ఇలాంటి ప్రమాదమే జరిగి 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి ప్రమాదాల కారణంగానే కొన్ని దేశాల్లో స్లీపర్ బస్సుల వినియోగాన్ని బాగా తగ్గించేశారు. చైనాలో 2009 తర్వాత నుంచి 13 స్లీపర్ బస్సు ప్రమాదాలు జరిగి 252 మంది ప్రాణాలు కోల్పోవడంతో 2012 లో వీటి రిజిస్ట్రేషన్లను చైనా నిలిపివేసింది. మన దేశంలో స్లీపర్ బస్సులు చాలా పాప్యులర్ పొందాయి. చాలా మంది ప్రయాణికులు తమ సుదీర్ఘ ప్రయాణంలో ఈబస్సుల్లో హాయిగా నిద్రపోవచ్చని ఇష్టపడుతుంటారు. %ూశ్రీంశీ =ఝఎ% - హృదయం.. పదిలం %ూఎజవతీఅంవఎవత్% కానీ తరచుగా ప్రమాదాలు జరుగుతుండడంతో వీటి భద్రతపై ప్రశ్నలు ఎదురవుతున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు సాధారణంగా స్లీపర్ బస్సుల రిజిస్ట్రేషన్లకు అధికారికంగా అనుమతించడం లేదు. కానీ చాలామంది ఆపరేటర్లు స్థానిక నిబంధనలను పక్కన పెట్టి ఉత్తరాది రాష్ట్రాల్లో కొన్ని చోట్ల తమ బస్సులకు రిజిస్ట్రేషన్లు చేయించి ఈ రాష్ట్రాల్లో నడుపుతున్నారు. ఈ వక్ర మార్గాలు నిజంగా భద్రతా ప్రమాణాలు అమలవుతున్నాయా లేదా అన్న సందేహాలకు దారితీస్తున్నాయి. ఘోర ప్రమాదాలకు దారి తీస్తున్న స్లీపర్ బస్సుల భద్రత ప్రమాణాలను కట్టుదిట్టం చేయడం ప్రభుత్వ అధికారుల ప్రస్తుత కర్తవ్యం. భద్రతా ప్రమాణాలతో ఫ్యాక్టరీలో తయారైన బస్సులనే రోడ్లపైకి అనుమతించాలి. అత్యధిక లాభాల కోసం అనధికారికంగా బస్సుల డిజైన్లను ఆపరేటర్లు మార్చకుండా నియంత్రించాలి. అలాగే రెగ్యులర్‌గా వీటిపై తనిఖీలు జరగాలి. స్లీపర్ బస్సుల్లో ఓవర్ లోడ్‌ను అనుమతించరాదు. %ూశ్రీంశీ =ఝఎ% - నగరమా.. నరకమా? ఎన్ని సౌకర్యాలు ఉన్నా ప్రాణాలకు రిస్కుగా మారకూడదు. బస్సుల్లో ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే పొగకమ్ముకోవడం ప్రయాణికులకు ఊపిరాడక వెంటనే తప్పించుకునే దారి కనిపించడం లేదు. ఈలోగా జరగవలసిన నష్టం జరిగిపోతోంది. స్లీపర్ బస్సులో ఏదైనా ప్రమాదం జరిగితే అత్యవసరంగా తప్పించుకునే ఏర్పాట్లు ఎంతవరకు ఉన్నాయో మొదట తప్పనిసరిగా పరిశీలించుకోవడానికి బదులు కేవలం తమ సౌకర్యాలపైనే ప్రయాణికులు దృష్టి పెడుతున్నారు. మొదట్లో కొన్ని మాత్రమే స్లీపర్ బస్సులుండేవి. అయితే ట్రావెల్ ఆపరేటర్లు చాలామంది తమ మామూలు సీటింగ్ బస్సులను కూడా స్లీపర్ కోచ్‌లుగా మార్చేసి అత్యధికంగా ఛార్జీలు పిండుకోవడం ప్రారంభించారు. ఫ్యాక్టరీలో భద్రతా ప్రమాణాలతో తయారైన బస్సులను ప్రైవేట్‌గా తమ ఇష్టం వచ్చినట్టు ఆపరేటర్లు వాటి డిజైన్ మార్చేయడం పరిపాటి అయింది. బస్సు కిటికీలు తరచుగా మూసి ఉంటాయి. బస్సులో టివి స్క్రీన్లు, మొబైల్ ఫోన్లు, లాప్‌టాప్ కనెక్షన్లకు ఛార్జింగ్ చేసుకునే సౌకర్యం తదితర హంగులు ఉండడంతో పవర్ లోడ్ అధికమై షార్టు సర్క్యూట్ సంభవించి మంటలు చెలరేగే ప్రమాదాలు ఎదురవుతుంటాయని కొందరు ప్రయాణికులు చెబుతుంటారు. %ూశ్రీంశీ =ఝఎ% - వంతెనలపై రాజకీయ రగడ %ూఎజవతీఅంవఎవత్% బస్సులో ప్రవేశించడానికి, బయటకు రావడానికి ఒకే ద్వారం తెరిచి ఉంటుంది. సాధారణంగా వీటి ఎత్తు 8 నుంచి తొమ్మిది అడుగుల వరకు ఉండడంతో బస్సు ఏదైనా ప్రమాదానికి గురైనప్పుడు ఎమర్జెన్సీ ఎగ్జిట్‌ల నుంచి బయటపడడం కష్టమవుతోంది. ఈ బస్సుల్లో 30 నుంచి 36 వరకు బెర్తులు ఉంటాయి. ఒక్కో బెర్తు 6 అడుగుల పొడవు, 2.6 అడుగుల వెడల్పులో ఉంటుంది. ఈ బెర్తులను అనుసంధానించే గ్యాలరీలు చాలా ఇరుకుగా ఉండడమే అసలు సమస్య. రాత్రివేళల్లో ఇవి అత్యంత స్పీడ్‌తో వెళ్తుండడం డ్రైవర్లకు అగ్నిపరీక్షే. డ్రైవర్లకు ఏమాత్రం అలసట వచ్చినా, మగత కమ్మినా ప్రమాదాలకు దారితీస్తుంటాయి. రాత్రుళ్లు డ్రైవింగ్ సమయంలో 25 శాతం మంది నిద్రమత్తులో ఉంటున్నట్టు 2019 లో నిర్వహించిన ఓ సర్వేలో వెల్లడైంది. అర్ధరాత్రి తర్వాత నుంచి ఉదయం 6 గంటల లోపు డ్రైవర్లు నిద్రమత్తులోకి జారుకునే అవకాశం ఉందని అనేక అధ్యయనాలు వెల్లడించాయి. ఈ ధోరణిని అరికట్టడానికి కృత్రిమ మేధ (ఎఐ) సాంకేతిక వ్యవస్థలను కొన్ని నగరాల్లో వినియోగిస్తున్నారు. %ూశ్రీంశీ =ఝఎ% - లద్దాఖ్ ఉద్యమంపై నిఘా ఎందుకు? పుణె వంటి నగరాల్లో డ్రైవర్లు మగతగా ఉన్నారా లేదా పరధ్యానంలో ఉన్నారా లేదా సిగ్నల్ దాటుకుని స్పీడ్‌గా వెళ్తున్నారా? అని పసికట్టి హెచ్చరించే స్మార్ట్ కెమెరాలు వినియోగిస్తున్నారు. డ్రైవర్ ఎన్నిసార్లు కనురెప్పలు మూస్తూ తెరుస్తూ ఉన్నాడో, తరచుగా వాహనం ఎన్నిసార్లు అదుపు తప్పిందో తెలిసిపోతుంది. రెడ్ లైట్ సిగ్నల్ వద్ద డ్రైవర్ ఏ విధంగా అజాగ్రత్తగా వ్యవహరిస్తునాడో పసిగడతాయి. అలాంటి సమయాల్లో కీచుమని శబ్దం రూపంలో, మరికొన్ని సార్లు స్టీరింగ్ వీల్ ప్రకంపించడం ద్వారా హెచ్చరికలు వస్తుంటాయి. ఇటువంటి ఎఐ వ్యవస్థ డ్రైవింగ్ అవర్స్‌ను ట్రాక్ చేయడమే కాదు, వారు స్మార్ట్‌గా డ్రైవ్ చేయడానికి సహాయపడుతుంది. ఇప్పుడు కొత్తగా బస్సుల్లో డ్రౌజీనెస్ అలర్ట్ సిస్టమ్‌లను ఏర్పాటు చేస్తున్నా వాటి పనితీరు సామర్థ్యంపై ఇంకా అనుమానాలు ఉంటున్నాయి. కృత్రిమ మేధ సాయంతో అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ఢిల్లీ గురుగ్రామ్ ద్వారకా ఎక్స్‌ప్రెస్ ప్రభుత్వం ప్రయోగాత్మకంగా అమలు చేయడం చెప్పుకోతగ్గ విశేషం. దీంతో దేశం లోనే మొట్టమొదటి ఎఐ ఆధారిత స్మార్ట్ ట్రాఫిక్ సిస్టమ్ కలిగిన డిజిటల్ హైవేగా ఈ రహదారి గుర్తింపు పొందింది. ఈ ప్రక్రియను దేశ వ్యాప్తంగా అన్ని జాతీయ రహదారులపై అమలు చేయడానికి కేంద్రం యోచిస్తోంది.

## కర్నూలు బస్సు ప్రమాదంతో అప్రమత్తం

**ఆర్‌టిఏ అధికారుల విస్తృత దాడులు**
**ప్రైవేట్ ప్రయాణానికి దూరంగా ప్రజలు**

హైదరాబాద్ : కర్నూల్ బస్సు ప్రమాదం తరువాత ఆర్టీఏ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టారు. ఫిట్‌నెస్ లేని ప్రైవేటు బస్సులపై కొరడా ఝులిపిస్తున్నారు అధికారులు. నిబంధనలు పాటించని 12 బస్సులపై కేసులు నమోదు చేయడంతో పాటు.. 8 బస్సులను సీజ్ చేశారు. మరోవైపు కర్నూల్ ప్రమాదం తరువాత ప్రైవేటు బస్సుల యాజమాన్యాల్లో కూడా చలనం వచ్చినట్లు తెలుస్తోంది. ఫిట్‌నెస్ లేని బస్సులను పెద్ద ఎత్తున నిలిపివేస్తున్న పరిస్థితి. ముందుగా బుక్ చేసిన టికెట్లను కూడా ప్రైవేటు ట్రావెల్స్ రద్దు చేస్తున్నాయి. వీకెండ్ కావడంతో ప్రైవేటు ట్రావెల్స్‌లో ప్రయాణికులు భారీగా బుకింగ్ చేసుకున్నారు. అయితే ఫిట్‌నెస్ లేని బస్సులు, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సులపై ఆర్టిఏ చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో భారీగా బస్సులను యాజమాన్యాలు నిలిపివేస్తున్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలతో పాటు బెంగళూరులో కూడా ఆర్టీఏ అధికారులు భారీగా బస్సులను సీజ్ చేస్తున్నారు. తెలంగాణలో వారం రోజులు పాటు స్పెషల్ డ్రైవ్‌లు కొనసాగనున్నాయి. ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు పెద్ద ఎత్తున బుకింగ్‌లను రద్దు చేయడంతో ఆర్టీసీకి గిరాకీ పెరిగింది.

## కర్నూలు బస్సు ప్రమాద ఘటన

**వైరల్‌గా మారిన బైకర్ సిసి టీవి ఫుటేజ్**

కర్నూలు,అక్టోబరు25 : కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదం ఘటనలో బైకర్ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారిపోయింది.. బైక్‌ను బస్సు ఢీకొనడం.. కొంత దూరం అలాగే లాక్కెళ్లడంతో.. బైక్‌లో మంటలు.. ఆ తర్వాత బస్సులో మంటలు చెలరేగడంతోనే ప్రమాదం జరిగిందని అంచనా వేస్తున్నారు.. అయితే, ఈ బస్సు ప్రమాద ఘటనలో కీలక విషయాలు వెలుగు చూస్తున్నాయి.. ఇప్పటికే ప్రమాదానికి గురైన బస్సును నడిపిన డ్రైవర్ మిరియాల లక్ష్మయ్యను అరెస్ట్ చేశారు.. ఫేక్ సర్టిఫికెట్లతో హెవీ వెహికల్ లైసెన్స్ పొందినట్టు గుర్తించారు.. మరోవైపు.. ఇప్పుడు బైకర్ శివశంకర్ వీడియో వైరల్ అవుతోంది.. ఈ ప్రమాదానికి ముందు స్థానికంగా ఉన్న పెట్రోల్ బంక్‌లోకి బైక్‌పై శివశంకర్ వెళ్లిన వీడియో వైరల్‌గా మారింది.. పెట్రోల్ కొట్టించుకునేందుకు పెట్రోల్ బంక్‌కు వెళ్లాడు శివశంకర్.. అతడితోపాటు మరో యువకుడు బైక్ వెనకాల ఉన్నాడు.. అయితే, తిరిగి పెట్రోల్ బంక్ నుంచి వెళ్లిపోతున్న సమయంలో మాత్రం శివశంకర్ ఒకడే బైక్‌పై ఉన్నాడు. అంతేకాదు. ఆ సమయంలో శివశంకర్ మద్యం మత్తులో ఉన్నట్లుగా దృశ్యాలను చూస్తే అర్థమవుతోంది.. పెట్రోల్ బంక్ నుంచి బైక్‌పై వెళ్తోన్న సమయంలో.. బైక్‌పై ఉన్న శివశంకర్ తూలినట్టు.. ఆ బైక్ కూడా స్కిడ్ అయినట్టు కనిపిస్తోంది.. ఆ తర్వాత బైక్ హైవే మీదకు రావడం.. ఆ తర్వాత ప్రమాదానికి కారణమైనట్టుగా భావిస్తున్నారు.. ఈ ప్రమాదంలో బస్సులో 19 మంది సజీవదహనం కాగా.. శివశంకర్ కూడా ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే..

## సిపి సజ్జన్నార్ ఫోటోతో సైబర్ మోసాలు

హైదరాబాద్,అక్టోబరు25 : హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఫోటోలతో నేరగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు. వాట్సప్‌లో సజ్జనార్ ఫోటో డీపీగా పెట్టుకొని సందేశాలు పంపుతున్నారు. ఈ విషయం తన దృష్టికి రావడంతో ఆయన స్పందించారు. ముఖం చూసి మోసపోవద్దంటూ జాగ్రత్తలు చెప్పారు. వాట్సప్‌లో డీపీగా నా ఫోటోపెట్టి, తెలిసిన వాళ్లకు సందేశాలు పంపుతున్నారు. ఇవి నకిలీ ఖాతాలు, పూర్తిగా మోసపూరితమైనవి. ఇలాంటి సందేశాలకు స్పందించవద్దు. ఆ నెంబర్లను బ్లాక్ చేసి రిపోర్టు చేయండి. సైబర్ నేరగాళ్లకు మీ వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దు. డబ్బులు అడిగితే పంపొద్దని సజ్జనార్ పేర్కొన్నారు. నకిలీ వాట్సప్ ఖాతాల గురించి 1930కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

## చాదర్‌ఘాట్‌లో స్నాచింగ్

**డిసిపిపై దాడికి దిగిన స్నాచర్**
**కాల్పులు జరపడంతో దొంగకు గాయాలు**

హైదరాబాద్,అక్టోబరు25 : హైదరాబాద్ మహానగరంలో తాజాగా కాల్పుల కలకలం చోటుచేసుకుంది. చాదర్‌ఘాట్ ప్రాంతంలో సెల్‌ఫోన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న ఓ దొంగను పట్టుకునే ప్రయత్నంలో ఈ ఘటన జరిగింది. ఈ సంఘటనలో సౌత్ ఈస్ట్ డీసీపీ చైతన్యపై దొంగ కత్తితో దాడికి యత్నించగా.. డీసీపీ స్వయంగా కాల్పులు జరిపారు. సెల్‌ఫోన్ స్నాచింగ్ చేస్తున్న దొంగను పట్టుకోవడానికి డీసీపీ చైతన్య ప్రయత్నించారు. ఈ సమయంలో ఆ దొంగ డీసీపీ చైతన్యపై కత్తితో దాడికి యత్నించాడు. ఈ తోపులాటలో డీసీపీ గన్‌మ్యాన్ కిందపడటంతో, డీసీపీ చైతన్య వెంటనే గన్‌మ్యాన్ వద్ద ఉన్న ఆయుధాన్ని తీసుకొని సెల్‌ఫోన్ స్నాచర్‌పై కాల్పులు జరిపారు. డీసీపీ చైతన్య ఆ దొంగపై రెండు రౌండ్ల పాటు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒక దొంగకు గాయాలు కావడంతో వెంటనే అతడిని నాంపల్లి ఆసుపత్రికి తరలించారు. మరొకరు తప్పించుకున్నారు. ఈ ఘటనలో డీసీపీతో పాటు మిగతా సిబ్బంది క్షేమంగా బయటపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## డ్రగ్స్‌పై యువతలో పోలీసుల చైతన్యం

భద్రాచలం,అక్టోబరు25 : అశ్వారావుపేట పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్బంధ తనిఖీలు చేపట్టారు. 'చైతన్యం- డ్రగ్స్ పై యుద్ధం' అనే కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం నిర్బంధ తనిఖీలు నిర్వహించారు. సోదాల్లో దస్త్రాలు లేని 70 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, 4 కార్లు, 6 ట్రాక్టర్లు, రెండు లారీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనాలకు సంబంధించిన అన్ని దస్త్రాలతోపాటు వాహనాలను నడిపే వారికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని సీఐ సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే పోలీస్ శాఖ తీసుకునే చర్యలకు తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. అనంతరం స్థానిక ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. అమ్మకం, వాడకం రెండూ నిషేధమని హెచ్చరించారు.

## నార్సింగ్‌లో హిట్ అండ్ రన్ కేసు

**కారు ఢీకొనడంతో వ్యక్తి మృతి**

హైదరాబాద్,అక్టోబర్25 : హైదరాబాద్ నార్సింగి పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హైదర్ షాకోట్ చౌరస్తా దగ్గర జరిగిన ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం చెందాడు. వివరాల్లోకి వెళ్తే, హైదర్ షాకోట్ ప్రాంతానికి చెందిన కృష్ణ అనే వ్యక్తిని గుర్తు తెలియని కారు ఢీకొట్టింది. ఈ సందర్భంగా కృష్ణ కారు చక్రాల కింద నలిగి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదం జరిగిన వెంటనే కారు ఆపకుండా డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. మితిమీరిన వేగంతో డ్రైవర్ తప్పించుకున్నాడు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో తీవ్ర కలకలం రేగింది. ఈ ప్రమాదం గురించి సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు వెంటనే అక్కడకు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# వ్యాపారం



## మీరు ఎస్‌బీఐ కార్డులు ఉపయోగిస్తున్నారా.? అయితే మీకో బ్యాడ్ న్యూస్..




దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన ఎస్‌బీఐ తమ ఖాతాదారులకు ఒక బ్యాడ్ న్యూస్ చెప్పింది. ఎస్‌బీఐ కార్డులపై ఛార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఏ బ్యాంక్ అయిన తమ ఖాతాదారులకు అందించే కార్డులపై ఛార్జీలు వసూలు చేస్తుందనే విషయం తెలిసిందే. ఈ ఛార్జీలను బ్యాంకులు ఏడాదికి ఒకసారి అకౌంట్ హెూల్డర్స్ నుంచి వసూలు చేస్తాయి. అయితే తాజాగా ఈ ఛార్జీలను పెంచుతూ ఎస్‌బీఐ నిర్ణయం తీసుకుంది. కొన్ని డెబిట్ కార్డులకు సంబంధించిన వార్షియ మెయింటెనెన్స్ ఛార్జీలను పెంచుతున్న ఎస్‌బీఐ అధికారికంగా ప్రకటించింది. పెంచిన ఈ ఛార్జీలు ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. ఇందులో భాగంగా ఎస్‌బీఐ క్లాసిక్, సిల్వర్, గ్లోబల్, కాంటాక్ట్‌లెస్ డెబిట్ కార్డులపై ఛార్జీలను ఏకంగా రూ. 75 పెంచేసింది. ప్రస్తుతం ఈ కార్డులపై వార్షిక ఛార్జీ రూ. 125తో పాటు అదనంగా జీఎస్టీ ఉండగా ప్రస్తుతం దీనిని రూ. 200లతో పాటు జీఎస్టీకి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇక యువ, గోల్డ్, కాంబో డెబిట్ కార్డ్, మై కార్డ్ (ఇమేజ్ కార్డ్) వాంటి వాటిపై ఏకంగా 50 శాతం మేర ఛార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఈ కార్డులపై వార్షిక ఛార్జీలు రూ. 175ం జీఎస్టీగా ఉండగా, ప్రస్తుతం రూ. 250ం జీఎస్టీకి పెంచచారు. వీటితో పాటు ప్లాటినమ్ డెబిట్ కార్డు ఛార్జీలను కూడా పెంచేశారు. వీటిపై యాన్యువల్ ఛార్జీలను 30 శాతం పెంచారు. ప్రస్తుతం వీటిపై ఏడాదికి రూ. 250 ప్లస్ జీఎస్టీగా ఉండగా, రూ. 325కి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఎస్‌బీఐ ప్రైడ్ ప్రీమియమ్ బిజినెస్ డెబిట్ కార్డు వంటి వాటి ప్రీమియం కార్డుల ఛార్జీల్ని రూ. 350 ప్లస్ జీఎస్టీ నుంచి రూ. 425 ప్లస్ జీఎస్టీగా నిర్ణయించింది. ఇక్కడ జీఎస్టీ ప్రతి దాంట్లో 18 శాతంగా ఉంటుంది. ఎస్‌బీఐ తీసుకున్న ఈ నిర్ణయంతో యూజర్లపై భారం పడనుంది.

## హీరో ఈవీ స్కూటర్‌పై షాకింగ్ ఆఫర్లు.. ఏకంగా రూ.27 వేల తగ్గింపు



భారతదేశంలో ఈవీ వాహన మార్కెట్ దినదినాభివృద్ధి చెందుతుంది. అన్ని కంపెనీలు సరికొత్త ఆఫర్లను అందిస్తూ ఈవీ వాహనాల కొనుగోలును ప్రోత్సహిస్తున్నారు. ప్రస్తుతం భారతదేశంలో ఆర్థిక ముగింపు నేపథ్యంలో ప్రత్యేక ఆఫర్లను ఇస్తున్నాయి. తాజాగా హీరో మోటోకార్ప్‌కు సంబంధించిన ఎలక్ట్రిక్ బ్రాండ్ విడా ఎలక్ట్రిక్ స్కూటర్‌పై కంపెనీ ఆకర్షణీయమైన తగ్గింపులను అందిస్తోంది. ముఖ్యంగా మార్చి 31లోపు విడా ఈవీ స్కూటర్ కొనుగోలు చేస్తే రూ.27 వేల భారీ తగ్గింపును అందిస్తుంది. అయితే అధునాతన ఫీచర్లతో వచ్చే ఈవీ స్కూటర్‌పై ఆఫర్లను ఎలా పొందాలో? తెలుసుకుందాం. మార్చి నెలలో తమ అమ్మకాలను పెంచుకోవడానికి అనేక ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీదారులు ఆఫర్లు, డిస్కౌంట్లను అందిస్తున్నారు. ఈ క్రమంలో విడా ఎలక్ట్రిక్ స్కూటర్‌పై హీరో ఎలక్ట్రిక్ కూడా డిస్కౌంట్లను అందిస్తోంది. మార్చి 2024లో విడా వీ1 లైనప్‌లో రూ. 27 వేల వరకు ఆదా చేసుకునే అవకాశాన్ని కంపెనీ అందిస్తోంది. కంపెనీ ఇచ్చిన సమాచారం ప్రకారం ఈ ప్యాకేజీ వాలిడిటీ ఐదేళ్లపాటు ఉంటుంది. ఈ స్కూటర్ మార్చి 31, 2024 లోపు కొనుగోలు చేసినట్లయితే ఐదు సంవత్సరాలు లేదా 50 వేల కిలోమీటర్ల పొడిగించిన బ్యాటరీ వారంటీని, రెండు వేల కంటే ఎక్కువ ఫాస్ట్ ఛార్జింగ్ పాయింట్‌లకు యాక్సెస్, ఉచిత సేవ, 24ఐ7 రోడ్‌సైడ్ అసిస్టెన్స్‌ను అందిస్తుంది. యాప్‌లో కనెక్టివిటీ, సేఫ్టీ ఫీచర్‌లను ఉపయోగించడానికి అనువుగా ఉంటుంది. హీరో కంపెనీకు సంబంధించిన విడా ఎలక్ట్రిక్ స్కూటర్ క్రూయిజ్ కంట్రోల్, బూస్ట్ మోడ్, టూ-వే థొరెటల్, కీ-లెస్ యాక్సెస్, ఏడు అంగుళాల టీఎఫ్‌టీ టచ్‌స్క్రీన్ వంటి అనేక ఫీచర్లతో అందిస్తున్నారు. కంపెనీ తెలిపిన వివరాల ప్రకారం ఈ స్కూటర్‌ను పూర్తి ఛార్జ్ తర్వాత 110 కిలోమీటర్ల వరకు నడపవచ్చు. దీని గరిష్ట వేగం గంటకు 80 కిలోమీటర్ల వరకు ఉంటుంది. విడా వీ1 ప్లస్ వేరియంట్‌ను హీరో మోటోకార్ప్ నుండి రూ. 97800 ఎక్స్-షోరూమ్ ధరతో కొనుగోలు చేయవచ్చు. అలాగే విడా వి1 ప్రో ఎలక్ట్రిక్ స్కూటర్ ఎక్స్-షోరూమ్ ధర రూ. 1.26 లక్షలుగా ఉంది.

## న్యూ డిజైన్, కెమెరా అప్‌గ్రేడ్స్‌తో ఆకట్టుకోనున్న వన్‌ప్లస్ 13

వన్‌ప్లస్ 12కు కొనసాగింపుగా రానున్న వన్‌ప్లస్ 13 స్పెసిఫికేషన్స్ ఆన్‌లైన్‌లో లీకయ్యాయి. ఫ్రెష్ డిజైన్, కెమెరా అప్‌గ్రేడ్స్‌తో ఈ డివైజ్ కస్టమర్ల ముందుకు రానుందని చెబుతున్నారు. లీకైన వివరాల ప్రకారం కెమెరా మాడ్యూల్‌లో మార్పులతో పాటు డిజైన్‌లో మార్పుచేర్పులు ఉంటాయని భావిస్తున్నారు. రానున్న వన్‌ప్లస్ 13 రీవ్యాంప్డ్ కెమెరా మాడ్యల్ డిజైన్ కలిగిఉంటుందని వన్‌ప్లస్ క్లబ్ పోస్ట్ వెల్లడించింది. వన్‌ప్లస్ 12 సిరీస్‌లో కనిపించే డిజైన్‌కు భిన్నంగా వన్‌ప్లస్ 13 రీడిజైన్‌తో కస్టమర్ల ముందుకు రానుంది. ఒప్పో సబ్సిడరీ వన్‌ప్లస్ లేటెస్ట్ డివైజ్‌లో 50 ఎంపీ మెయిన్ కెమెరా, 6ఎక్స్ ఆప్టికల్ జూమ్‌తో కూడిన 50 ఎంపీ పెరిస్కోర్ కెమెరాలు వంటి ఫీచర్లను కలిగిఉంటుందని డిజిటల్ చాట్ స్టేషన్ అంచనా వేసింది. వీటికి తోడు వన్‌ప్లస్ 13 క్వాల్‌కాం నెక్ట్స్ జెన్ చిప్ స్నాప్‌డ్రాగన్ 8జెన్ 4చిప్‌సెట్‌పై రన్ అవుతుందని భావిస్తున్నారు. ఇక వన్‌ప్లస్ 13 2కే స్క్రీన్, అల్ట్రాసోనిక్ ఫింగర్‌ప్రింట్ సెన్సర్‌ను కలిగిఉంటుందని అంచనా.



## ఎఫ్‌డీల్లో పెట్టుబడితో రాబడితో పాటు నష్టాలెన్నో..!

# సీనియర్ సిటిజన్లకు ఈ జాగ్రత్తలు మస్ట్



భారతదేశంలో చాలా మంది కష్టపడి సంపాదించిన సొమ్మును నమ్మకమైన రాబడి కోసం ఫిక్స్ డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెడుతున్నారు. అయితే ఎఫ్‌డీలను మన సొమ్ముకు ఎంత భద్రతనిస్తాయో? అంతేస్థాయిలో నష్టాలు తీసుకొస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ద్రవ్యోల్బణం వల్ల ఎఫ్‌డీలు పెద్ద ముప్పును ఎదుర్కొంటాయని స్పష్టం చేస్తున్నారు. ద్రవ్యోల్బణం వల్ల 20 సంవత్సరాల వ్యవధిలో మన ఎఫ్‌డీలపై 60 శాతం రాబడిని తగ్గించవచ్చని నిపుణులు అంటున్నారు. ఎఫ్‌డీలు స్థిరత్వం, హామీతో కూడిన రాబడిని అందిస్తున్నప్పటికీ అవి ద్రవ్యోల్బణానికి సంబంధించిన ప్రభావాలకు అతీతం కావని గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు. పదవీ విరమణ తర్వాత స్థిరమైన ఆదాయం కోసం తరచుగా ఎఫ్‌డీలపై ఆధారపడే సీనియర్ సిటిజన్లకు ఇది ఒక ప్రత్యేక సవాలుగా మారుతుందని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎఫ్‌డీల పెట్టుబడితో వచ్చే రిస్కల గురించి వివరాలను తెలుసుకుందాం. ఎఫ్‌డీల మన సొమ్ముకు మంచి భద్రతను అందిస్తున్నా వాటి రాబడులు ద్రవ్యోల్బణం ద్వారా గణనీయంగా తగ్గుతాయి. ఉదాహరణకు ఎవరైనా ఆరు శాతం వార్షిక వడ్డీ రేటుతో ఎఫ్‌డీలో రూ.1 కోటి పెట్టుబడి పెడితే వార్షిక ద్రవ్యోల్బణం రేటు ఐదు శాతంగా నిర్ణయించిన తర్వాత పెట్టుబడికి సంబంధించిన వాస్తవ విలువ కాలక్రమేణా గణనీయంగా తగ్గిపోతుంది. 20వ సంవత్సరం నాటికి ద్రవ్యోల్బణం ఎఫ్‌డీ రిటర్న్ నుంచి దాదాపు రూ. 2 కోట్లను నష్టం చేకూరుస్తుంది. దీర్ఘకాలిక పొదుపుల పై ద్రవ్యోల్బణానికి సంబంధించిన ప్రతికూల ప్రభావాన్ని అంచనా వేయాలని నిపుణులు సూచిస్తున్నారు. సీనియర్ సిటిజన్లు, ప్రత్యేకించి స్థిర ఆదాయ వనరులపై ఆధారపడే వారు పెరుగుతున్న ఆరోగ్య సంరక్షణ ఖర్చుల కారణంగా ద్రవ్యోల్బణానికి సంబంధించిన ప్రభావాలకు గురవుతారు. ఈ ప్రమాదాన్ని తగ్గించడానికి నిపుణులు తమ పెట్టుబడి పోర్ట్‌ఫోలియోను ఎఫ్‌లకు మించి వైవిధ్యపరచాలని సీనియర్లకు సలహా ఇస్తున్నారు. మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్, రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్మెంట్ ట్రస్టులు, బంగారం, బాండ్లు వంటి ఆస్తుల్లో పెట్టుబడి పెట్టాలని వివరిస్తున్నారు. ఇవి దీర్ఘకాలికంగా ఎఫ్‌డీలతో పోల్చితే చారిత్రాత్మకంగా మెరుగైన రాబడిని అందిస్తాయని పేర్కొంటున్నారు. సీనియర్లు మ్యూచువల్ ఫండ్లలో సిస్టమాటిక్ ఉపసంహరణ ప్రణాళికలు ఎంచుకోమని సలహా ఇస్తున్నారు. ఇవి ఎఫ్‌డీల కంటే మెరుగైన పోస్ట్-టాక్స్ రిటర్న్‌ను అందించేటప్పుడు స్థిరమైన ఆదాయ ప్రవాహాన్ని అందిస్తాయని చెబుతున్నారు. ఇండెక్స్ బాండ్ల వంటి ద్రవ్యోల్బణం రక్షిత సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టడం వల్ల కూడా మంచి ఆదాయాన్ని పొందవచ్చని చెబుతున్నారు. వృద్ధులకు ఆర్థిక పరిస్థితుల గురించి తెలియజేయడంతో అనుభవజ్ఞులైన ఆర్థిక నిపుణుల సహాయంతో వారి పెట్టుబడి పోర్ట్ ఫోలియోను క్రమం తప్పకుండా సమీక్షించడం చాలా అవసరం. వైవిధ్యభరితమైన విధానాన్ని అవలంబించడంతో వారి పొదుపుపై ద్రవ్యోల్బణం ప్రభావాన్ని అర్థం చేసుకోవడం ద్వారా సీనియర్లు పదవీ విరమణలో వారి ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకోవచ్చని వివరిస్తున్నారు.

# ఆటోమొబైల్ రంగంలో విప్లవం.. సముద్రపు నీటితో నడిచే కారు ఆవిష్కరణ




పెరుగుతున్న టెక్నాలజీ కారణంగా సరికొత్త ఆవిష్కరణలు అందరినీ అబ్బురపరుస్తున్నాయి. సాధారణంగా కారు అంటే ఇందనం లేదా ఇటీవల కాలంలో విద్యుత్ శక్తితో నడుస్తాయి. అయితే సముద్రపు నీటితో నడిచే కారును ఇటీవల ఓ కంపెనీ అభివృద్ధి చేసింది. క్వాంట్-ఈ స్పోర్ట్‌లిమౌసిన్ పేరుతో సముద్రపు నీటితో నడిచే మొట్టమొదటి కారును జర్మన్ కంపెనీ క్వాంట్ అభివృద్ధి చేసింది. ఈ కారు కేవలం ఉప్పునీటితో ఇంధనంగా పనిచేసే ఎలక్ట్రోలైట్ ఫ్లో సెల్ పవర్ సిస్టమ్‌పై నడుస్తుంది. ఈ కారు నడిచేది విద్యుత్ శక్తితో అయినా ఆ విద్యుత్‌ను సముద్రుపు నీటితో పొందవచ్చు. ఈ సాంకేతికత ఎలక్ట్రిక్ వాహనాలలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. ఈ నేపథ్యంలో ఈ కారు గురించి వివరాలను తెలుసుకుందాం. ఎలక్ట్రిక్, హైడ్రోజన్ ఇంధన సెల్ కార్లు ఇటీవలి కాలంలో ప్రజాదరణ పొందాయి. అయితే ఆయా కార్ల బ్యాటరీలను రీఛార్జ్ చేయడంతో పాటు హైడ్రోజన్ ట్యాంకులకు ఇంధనం నింపడం పెద్ద సమస్యగా మారుతుంది. ఈ నేపథ్యంలో క్వాంట్ కంపెనీ తీసుకొచ్చిన తాజా ఆవిష్కరణతో ఆ సమస్యలకు చెక్ పడనుంది. క్వాంట్-ఈ స్పోర్ట్‌లిమౌసిన్ సముద్రపు నీటి శక్తిని వినియోగించే ప్రత్యేకమైన పవర్‌ట్రెయిన్‌ని ఉపయోగించి పనిచే స్తుంది. ఇది విద్యుత్ విశ్లేషణ అనే ప్రక్రియ ద్వారా సముద్రపు నీటిని హైడ్రోజన్, ఆక్సిజన్‌గా విభజించే విద్యుత్ విశ్లేషణ రియాక్టర్‌ను ఉపయోగించుకుంటుంది . ఉత్పత్తి చేసిన హైడ్రోజన్ కారు ఇంధన కణాలలోకి అందించబడుతుంది. అయితే ఆక్సిజన్ వాతావరణంలోకి విడుదల అవుతుంది. ఇంధన కణాల లోపల హైడ్రోజన్ గాలి నుండి ఆక్సిజన్‌తో కలిసి విద్యుత్ ప్రవాహాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఈ విద్యుత్తు కారుకు సంబంధించిన ఎలక్ట్రిక్ మోటార్లతో పాటు అన్ని ఇతర విద్యుత్ వ్యవస్థలకు శక్తినివ్వడానికి ఉపయోగిం చబడుతుంది. క్వాంట్- ఈ స్పోర్ట్‌లిమౌసిన్ ఒక ఎలక్ట్రిక్ వాహనం. అయితే ఇది రీఛార్జ్ చేయడానికి ఎలక్ట్రిక్ గ్రిడ్‌లోకి ప్లగ్ చేయాల్సిన అవసరం సముద్రపు నీటిని ఇంధన వనరుగా ఉపయోగించి డిమాండ్‌పై దాని సొంత విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది చాలా ఇతర ఎలక్ట్రిక్ వాహనాలతో పోలిస్తే ఇది అత్యుత్తమ శ్రేణి, రీఫ్యూయలింగ్ సామర్థ్యాలను అందిస్తుంది. పవర్‌ట్రెయిన్ పూర్తిగా ఉద్గార రహితంగా వస్తుంది. క్వాంట్-ఈ స్పోర్ట్‌లిమౌసిన్ నానోఫ్లోసెల్ హెూల్డింగ్స్ ద్వారా రిలీజ్ చేసింది. లీచ్‌టెన్‌స్టెయిన్‌లో ఉన్న ఒక పరిశోధన, అభివృద్ధి సంస్థ. ఈ కంపెనీ ఫ్లో సెల్ బ్యాటరీ, డ్రైవ్ టెక్నాలజీపై దృష్టి పెడుతుంది . నానోఫ్లోసెల్ ఉప్పునీటితో నడిచే ఎలక్ట్రిక్ వాహనాన్ని రూపొందించే లక్ష్యంతో 2014లో క్వాంట్ ఇ-స్పోర్ట్‌లిమౌసిన్‌ని అభివృద్ధి చేయడం ప్రారంభించింది. 2014లో మొదటి డ్రైవ్ చేసే ప్రోటోటైప్‌ను ఆవిష్కరించడానికి ముందు కంపెనీ ఫ్లో సెల్ టెక్నాలజీని పరిశోధించడం, పరీక్షించడం కోసం చాలా సంవత్సరాలు గడిపింది. విస్తృతమైన పరీక్ష, శుద్ధీకరణ తర్వాత, నానోఫ్లోసెల్ 2018లో క్వాంట్ ఇ-స్పోర్ట్‌లిమౌసిన్‌కు సంబంధించిన తుది ఉత్పత్తి నమూనాను వెల్లడించింది. ఉప్పునీటితో ఇంధనంగా నడిచే ఫ్లో సెల్ బ్యాటరీతో నడిచే మొదటి స్ట్రీట్-లీగల్ ఎలక్ట్రిక్ వాహనంగా కంపెనీ దీనిని పేర్కొంది .

## చరిత్రలో తొలిసారిగా బీజింగ్‌ను వెనక్కి నెట్టిన ముంబై.. బిలియనీర్ల నిలయంగా ముంబై



దేశ ఆర్థిక రాజధాని ముంబై ఇప్పుడు బిలియనీర్ల నిలయంగా మారింది. బీజింగ్‌కు ఆసియా బిలియనీర్ క్యాపిటల్ హెూదాను ముంబై లాగేసుకుంది. హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్ 2024 తాజాగా విడుదల చేసిన జాబితా ప్రకారం, ప్రస్తుతం 92 మంది బిలియనీర్లు ముంబైలో నివసిస్తున్నారు. చరిత్రలో తొలిసారిగా ముంబై బీజింగ్‌ను వెనక్కి నెట్టింది. మన ముంబైకి చెందిన ఈ బిలియనీర్లు తమ సంపదను నిరంతరం పెంచుకుంటున్నారు. మరోవైపు పొరుగున ఉన్న చైనా పరిస్థితి దారుణంగా ఉంది. అక్కడ ధనవంతుల సంపద క్రమంగా తగ్గుతూ వస్తోంది. ముంబై నగరంలో కొత్తగా 27 మంది బిలియనీర్లు హురున్ రిచ్ లిస్ట్ ప్రకారం ముంబై నగరంలో కొత్తగా 27 మంది బిలియనీర్లు చేరారు. మరోవైపు, బీజింగ్‌లో ఈ సంఖ్య 6 మాత్రమే. భారతదేశంలో పెరుగుతున్న బిలియనీర్ల సంఖ్య దేశ పటిష్ట ఆర్థిక వ్యవస్థతో ముడిపడి ఉంది. భారతదేశం పెరుగుతున్న ఆర్థిక బలాన్ని ప్రపంచం మొత్తం గుర్తించింది. కొత్త బిలియనీర్ల సంఖ్య పరంగా భారతదేశం ప్రపంచంలో రెండవ స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ పేరు మొదటి స్థానంలో నిలిచింది. ఆసియాలోనే అత్యంత ధనవంతుడు. ప్రపంచంలోని అగ్రశ్రేణి సంపన్నుల జాబితాలో ముఖేష్ అంబానీ పేరును చేర్చడం ద్వారా భారతదేశ ఆర్థిక ఆధిపత్యం కొనసాగుతోంది. భారతదేశంలో సంపద పెరిగింది.. చైనాలో తగ్గింది భారతదేశం, చైనాల మధ్య సంపద వృద్ధి ధోరణులు పూర్తిగా విరుద్ధంగా కనిపిస్తున్నాయి. చైనాలోని 573 బిలియనీర్ల సంపదలో క్షీణత ఉంది. అదే సమయంలో, ఈ ధోరణి భారతదేశంలో 24 మంది బిలియనీర్లతో మాత్రమే కనిపించింది. ప్రపంచ ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ, భారతదేశ మొత్తం సంపద గత ఏడాదితో పోలిస్తే 51 శాతం పెరిగింది. ముంబై సంపద కూడా 47 శాతం పెరిగితే బీజింగ్‌లో 28 శాతం తగ్గింది. ఇది ఆసియాలోని నగరాల్లో ముంబై స్థానాన్ని మరింత బలోపేతం చేసింది. భారతదేశంలోని బిలియనీర్ల సగటు సంపద కేవలం 3.8 బిలియన్ డాలర్లు. చైనాది కేవలం 3.2 బిలియన్ డాలర్లు. ముంబై పురోగతి గ్రాఫ్ వేగంగా పెరుగుతోంది. ముంబై పురోగతి గ్రాఫ్ వేగంగా పెరుగుతోందని హురున్ ఇండియా వ్యవస్థాపకుడు, ప్రధాన పరిశోధకుడు అనస్ రెహ్మాన్ జునైద్ అన్నారు. గ్లోబల్ రిచ్ లిస్ట్ 2024 దీనిని నిర్ధారిస్తోంది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ వేగంగా అడుగులు వేస్తోంది. ఈ ప్రయాణంలో భారతదేశంలోని బిలియనీర్లు కూడా తమ పూర్తి సహకారం అందిస్తున్నారు.

## దేశీ మార్కెట్‌లో త్వరలో వివో ఎక్స్ ఫోల్డ్ 3 లాంచ్



దేశీ మార్కెట్‌లో ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ వివో ఎక్స్ ఫోల్డ్ 3ని వివో త్వరలో లాంచ్ చేయనుంది. అత్యంత థిన్ డిజైన్‌తో రానున్న ఈ ఫోల్డబుల్ ఫోన్ శక్తివంతమైన క్వాల్‌కాం స్నాప్‌డ్రాగన్ 8 జెన్ 3 ప్రాసెసర్‌పై రన్ అవుతుంది. భారత్‌లో ఇప్పటికే వన్‌ప్లస్ ఓపెన్, గెలాక్సీ జడ్ ఫోల్డ్ 5 పేరుతో రెండు ప్రముఖ ఫోల్డబుల్ డివైజ్‌లు ఉండగా వివో ఎక్స్ ఫోల్డ్ 3 ఎంట్రీపై ఆసక్తి నెలకొంది. అయితే ఈ దిగ్గజ బ్రాండ్లకు వివో ఫోల్డబుల్ ఎలాంటి పోటీ ఇస్తుందనేది ఉత్కంఠ రేపుతుందని టెక్ నిపుణులు చెబుతున్నారు. ఎక్స్ ఫోల్డ్ 2 12.9 ఎంఎం స్లీక్‌తో సన్నటి ఫోన్‌గా మార్కెట్‌లోకి రావడంతో దాని కొనసాగింపుగా వస్తున్న వివో ఎక్స్ ఫోల్డ్ 3 మరింత థిన్‌గా ఉండనుంది. ఇక వివో చైనా మార్కెట్‌లో వివో ఎక్స్ ఫోల్డ్ 3, ఎక్స్ ఫోల్డ్ 3 ప్రొను లాంచ్ చేయడంతో స్పెసిఫికేషన్స్‌పై క్లారిటీ నెలకొంది. వివో ఎక్స్ ఫోల్డ్ 3, ఫోల్డ్ 3 ప్రొ ఒకే ఓఎల్ఈడీ డిస్‌ప్లేను కలిగిఉంటాయి. ఎక్స్ ఫోల్డ్ 3 ప్రొ ఇంటిగ్రేటెడ్ అల్ట్రా-సోనిక్ ఫింగర్‌ప్రింట్ స్కానర్ ఫీచర్‌ను కలిగిఉంది. ఇక డిజైన్ విషయానికి వస్తే వివో ఎక్స్ ఫోల్డ్ 3 సిరీస్‌లో రెండు వేరియంట్లలో స్టాండర్డ్ వేరియంట్ ఫోల్డ్ చేసినప్పుడు కేవలం 4.65 ఎంఎంతో థిన్నెస్ట్ ఫోల్డబుల్ ఫోన్‌గా చెబుతున్నారు. ఇది ఐఫోన్ 15 ప్రొ మ్యాక్స్ కంటే బరువు తక్కువగా ఉంటుంది. కెమెరా ఫీచర్లను పరిశీలిస్తే వివో ఎక్స్ ఫోల్డ్ 3 వెనుకభాగంలో మూడు కెమెరాలు ఉన్నాయి. 50ఎంపీ మెయిన్ కెమెరా, వైడ్‌యాంగిల్ షాట్స్ కోసం మరో 50ఎంపీ కెమెరా, పోర్ట్రయిట్ షాట్స్ కోసం 50ఎంపీ రెగ్యులర్ వెర్షన్ కమెరాలున్నాయి. ఎక్స్ ఫోల్డ్ 3 5500ఎంఏహెచ్ బ్యాటరీ సామర్థ్యంతో 80డబ్ల్యూ ఫాస్ట్ చార్జింగ్ సపోర్ట్ చేయనుండగా, ఫోల్డ్ 3 ప్రొ 100డబ్ల్యూ ఫాస్ట్ చార్జింగ్ సపోర్ట్‌తో 5700ఎంఏహెచ్ బ్యాటరీ సామర్థ్యం కలిగిఉంది.

## భారత్‌లో 22.5లక్షల వీడియోలు డిలీట్ చేసిన యూట్యూబ్..! కారణాలు ఏంటంటే..?

గూగుల్ యాజమాన్యంలో యూట్యూబ్ అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో భారత్‌లో 22.5లక్షల వీడియోలను తొలగించింది. కమ్యూనిటీ కమ్యూనిటీ మార్గదర్శకాలను ఉల్లంఘించినందుకు వీడియోలను తొలగించినట్లు యూట్యూబ్ తెలిపింది. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా 90లక్షల వీడియోలను తొలగించినట్లు ఓ నివేదిక పేర్కొంది. ఈ వీడియోల్లో 96శాతం కమ్యూనిటీ గైడ్‌లైన్స్‌ను ఉల్లంఘించినట్లు గుర్తించామని.. అయితే 53.46శాతం వీడియోలు ఒక వ్యూ రాక ముందే తొలగించినట్లు నివేదిక పేర్కొంది. కమ్యూనిటీ మార్గదర్శకాల్లో స్పమ్, సున్నితమైన కంటెంట్, హింసాత్మక కంటెంట్, తప్పుడు సమాచారం, డీప్‌ఫేక్ మొదలైనవి ఉన్నాయి. ఇక అక్టోబర్-డిసెంబర్ 2023 మధ్య 2కోట్ల ఛానెల్స్‌ను సైతం డిలీట్ చేసింది. గత త్రైమాసికంతో పోలిస్తే ఈ సంఖ్య రెట్టింపుగా ఉందని నివేదిక పేర్కొంది. అయితే, ఛానెల్స్‌ను రద్దు చేసిన సమయంలో వీడియోలు సైతం తొలగించనున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో 9 కోట్లకుపైగా వీడియోలు తొలగించినట్లు యూట్యూబ్ పేర్కొంది. ఛానెల్స్ తొలగింపునకు ప్రధాన కారణాల్లో స్పామ్, తప్పుదారి పట్టించే కంటెంట్ 92.8శాతం ఉందని.. 4.5శాతం అశ్లీల కంటెంట్ ఉందని పేర్కొంది. అయితే, యూట్యూబ్ 90 రోజుల్లో మూడుసార్లు మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే యూట్యూబ్ ఛానెల్‌ను రద్దు చేస్తుంది. భారత్‌లో 22.5లక్షల వీడియోలను తొలగించగా.. ఆ తర్వాత సింగపూర్ (,124,387), అమెరికాలో (7,88,354) వీడియోలను తొలగించింది.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలి

**◆ ప్రస్తుత రాష్ట్ర కార్యవర్గానికి పదవుల్లో కొనసాగే అర్హతలేదు ◆ తప్పులు సవరించుకోకుంటే సంఘాన్ని స్వాధీనం చేసుకుంటాం ◆ పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కంటెస్టెడ్ అభ్యర్థి కర్రు సురేష్**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లా సబ్ రిజిస్ట్రారును మోసం చేసి పిఆర్టియుటీఎస్ హౌసింగ్ బోర్డ్ సొసైటీకి చెందిన ఓపెన్ ప్లాట్లను అక్రమంగా బయట వ్యక్తులకు విక్రయించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అవినీతిపై విచారణ జరిపి కేసులు నమోదు చేయాలని పిఆర్టియు తెలంగాణ ప్రెసిడెంట్ కంటెస్టెడ్ అభ్యర్థి కర్రు సురేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2021లో ఉపాధ్యాయసంఘ సొసైటీ యొక్క ఓపెన్ ప్లాట్ల అమ్మకంలో శ్రీపాల్ రెడ్డి బూటకపు తీర్మానాలు చేసి, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీనివాసులునాయుడు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జాలి మహేందర్రెడ్డి, మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కమలాకరరావు, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్రావు సంతకాలను ఫోర్జరీ చేశారని ఆరోపించారు. బాధ్యతాయుత పదవిలో ఉండి నీచపనులు చేయడం సభ్య సమాజానికి అవమానకరమన్నారు. ఇలాంటి అవినీతిపరులకు చట్టసభల్లో కొనసాగే అర్హత లేదన్నారు. సంఘ నాయకుల అక్రమాలను ఎండగడుతున్న వారిని క్రమశిక్షణ చర్యల పేరుతో విచ్చలవిడిగా తొలగిస్తూ, అక్రమ నియామకాలతో సంఘ నియమావళిని తుంగలో తొక్కుతున్నారని దుయ్యబట్టారు. 2019నుండి సంఘ బైలా, నూతన మేనేజిమెంటు కమిటీ అప్రూవల్ కాలేదని కాబట్టి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనధికార వ్యక్తులుగానే పరిగణించబడతారని స్పష్టం చేశారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల అసమర్థత, అవగాహనలోపం, తీవ్ర నిర్లక్ష్యం వలన సంఘ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సభ్యత్వము రద్దయ్యే ప్రమాదం పొంచి



ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమాలపై కమిషనర్ అండ్ ఐజి, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖకి, జిఏడీకి ఫిర్యాదు చేయడం జరిగిందని వివరించారు. ఒంటెద్దు పోకడలతో వెళుతూ సంఘానికి నష్టం జరిగేతే, పోరాటాన్ని తీవ్రతరం చేసి త్వరలోనే పిఆర్టియు టీఎస్ రాష్ట్ర సంఘం అన్ని జిల్లా శాఖలకు ఎన్నికలు నిర్వహించి రాష్ట్ర సంఘాన్ని స్వాధీనం చేసుకుటామని సురేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ రాష్ట్ర నాయకులు బొంతల సతీష్, బాబు, వంతడుపుల రఘు, సత్యనారాయణ, కుంట రామన్న, మోగురం సుధాకర్, శ్రీధర్ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజమౌళి, రఘుబాబు, శ్రీనివాస్ రెడ్డి, ఆడెపు రవి, నాగరాజు, కిష్టయ్య, మల్లేష్, రామన్న, ఓదెలు, సతీష్ కుమార్, అరుణ్, కేశవ్, కృష్ణ, రవి, కృష్ణారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిసిల ఆత్మగౌరవాన్ని బిఆర్ఎస్‌కు కట్టబెట్టారు

**◆ డబ్బులున్నవారికే బిసి పదవులు దక్కడం విచారకరం ◆ దాసరి ఉషను పదవి నుండి తొలగించాలి ◆ బిసి సంఘాలకు రాజీనామా చేసిన తాడూరి శ్రీమాన్**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** బిసిల ఆత్మగౌరవాన్ని బిఆర్ఎస్ పార్టీకి కట్టబెట్టడం తనను తీవ్ర మనస్థాపానికి గురిచేసిందని పేర్కొంటూ జాతీయ బిసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శీ తాడూరి శ్రీమాన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీకి చెందిన దాసరి ఉషను పెద్దపల్లి జిల్లా బిసి జేఏసి చైర్మన్ పదవిలో నియమించడం దారుణమన్నారు. డబ్బులతోనే బహుజన ఉద్యమాలు నడుస్తాయనే అభిప్రాయాన్ని శ్రీమాన్ ఖండించారు. 20యేళ్ళుగా బిసి ఉద్యమాల్లో పాల్గొని, బహుజనులను ఐక్యం చేసే పనిలో కార్యోన్ముఖుడినై ఉన్న తనను సంప్రదించకుండా చైర్మన్ పదవిని ఇతరులకు కట్టబెట్టడం అన్యాయమన్నారు. దాసరి ఉషను వెంటనే పదవి నుండి తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్ క్రిష్ణయ్య తీరుకు నిరసనగా అన్ని బిసి పదవుల నుండి తప్పుకుంటున్నట్లు శ్రీమాన్ ప్రకటించారు.



త్వరలో భవిశ్యత్ కార్యాచరణ ప్రకటించి, బిసి ఉద్యమాన్ని మరింత బలంగా నిర్మిస్తానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు భూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, భూతగడ్డ అజయ్, ముక్కెర్ల రాజేషం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తన వైఖరిని మార్చుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలి

**◆ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

**తిమ్మాపూర్, అక్టోబర్ 26(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలోని ఎల్ఎండి పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే కవ్వంపల్లిపై కేసు నమోదు చేయాలని కోరుతూ ఆదివారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణా రావుతో కలిసి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సీఐ సదన్ కుమార్ కు ఫిర్యాదు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రసమయి మాట్లాడుతూ...... ఉద్యమకారుడైన తనకు మానకొండూర్ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా రెండు సార్లు గెలిపిస్తే గత పదేళ్ళలో నియోజకవర్గం అభివృద్ధి సాధించిందని, కానీ నేడు మానకొండూర్ ఊసెత్తితేనే తెలంగాణ ప్రజలు ఉలిక్కిపడి ఛీకొడుతున్నారంటూ విమర్శించారు. గత సెప్టెంబర్ 28న జర్నలిస్టుల ముందు తనను దుర్భాశలాడిందే కాక దొంగే దొంగ అన్నట్లుగా నిరాధారమైన ఆరోపణలతో తనపైనే కేసులు పెట్టి రాజకీయ పబ్బం గడుపుతూ, తన తల్లిని, భార్యను,పిల్లలను తిట్టి తన రంగును కూడా దూషించడం ఎమ్మెల్యే విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. తాను అమెరికా వెళ్ళాక ఎమ్మెల్యేను తిట్టినట్లు ఒక వీడియోను తయారు చేసి తనపై, బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు పెట్టిస్తున్నాడన్నారు. లారీ ప్రమాదంలో మృతిచెందిన సురేష్ గౌడ్ ను నీచంగా తిట్టి వార్తలు రాసే జర్నలిస్టులపై ఎమ్మెల్యే మండిపడ్డాడని, ఎమ్మెల్యే కవ్వంపల్లి సారధ్యంలోనే పార్టీకి చెందిన చెడ్డి గ్యాంగ్ తన ఇంటిపై దాడి చేసి ఇంట్లో ఉన్న మనుషులపై హత్యాయత్నం చేశారని ఆరోపించారు. దమ్ముంటే రెండేళ్ళలో తాను చేసిన అభివృద్ధిపై చర్చ పెట్టాలి కాని ఉల్టా కేసులు పెడితే బెదిరేది లేదని ఇప్పటికైనా ఎమ్మెల్యే కవ్వంపల్లి తన వైఖరి మార్చుకుని విలేకరుల ముందు బహిరంగ క్షమాపణ చెప్పాలంటూ రసమయి డిమాండ్ చేశారు. నియోజకవర్గ బిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో రసమయి వెంట ఫిర్యాదుకు తరలిన వారిలో ఉన్నారు.





# బఫర్ జోన్‌లో నిర్మాణం

**- మొదలు పెట్టినపుడే నామ మాత్రంగా నోటీసు - నిర్మాణం పూర్తయిన పట్టింపే లేదు - శాఖల మధ్య సమన్వయ లోపం?**

**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్):** అమీన్పూర్ మున్సిపాలిటీ అధికారుల అవినీతి హద్దు దాటింది అమీన్పూర్ మున్సిపల్ కమిషనర్, పట్టణ ప్రణాళికా విభాగంపై స్థానికులు దుమ్మెత్తి పోస్తున్నారు. ఇదంతా మాకు పట్టదు అన్నట్టు అక్రమాలకు సహకరించడం వీళ్లకు పరిపాటిగా మారిందనడానికి అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆక్రమణలు పరిశీలిస్తే అర్థమవుతుంది, ఇది వాస్తవమే అనిపిస్తుంది. ఇసుక బాయి సృజన లక్ష్మీ కాలనీ నక్క వాగు బఫర్ జోన్ లో యదేచ్ఛగా నిర్మాణం కొనసాగుతుంది. ఇరిగేషన్ అధికారులు నిర్మాణం మొదలైనప్పుడే రెవెన్యూ మున్సిపల్ అధికారులకు లేఖ రాసినా





నిర్మాణం పూర్తయినంతవరకు కూడా ఎటువంటి చర్యలు చేపట్టలేదు. నిర్మాణదారుడు వద్ద నుండి పట్టణ ప్రణాళిక అధికారులు భారీ ఎత్తున ముడుపులు పుచ్చుకొని బఫర్ జోన్ లో నిర్మిస్తున్న నిర్మాణానికి సహకరిస్తున్నారని వినిపిస్తున్న వాదనలకు వీళ్ళ తీరు అద్దం పడుతుంది.

# పాకాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేలు రసమయి, ఆరెపల్లి



**బెజ్జెంకి, అక్టోబర్ 26(ది క్రైమ్ న్యూస్):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం లక్ష్మీపూర్‌లో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి తండ్రి చెల్మారెడ్డి ఇటీవల మరణించగా మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, ఆరెపల్లి మోహన్ వేరు వేరుగా మహిపాల్ రెడ్డిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి మనోధైర్యం కల్పించారు. మాజీ ఎంపిపి లింగాల లక్ష్మణ్, నాయకులు కనగండ్ల తిరుపతి, చింతకింది శ్రీనివాస్ గుప్తా, చేలుకల తిరుపతి రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రావుల రామకృష్ణ రెడ్డి, మాజీ సర్పంచ్లు ముక్కిస తిరుపతి రెడ్డి,చింతలపల్లి సంజీవ రెడ్డి,టేకు తిరుపతి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ముక్కిస తిరుపతి రెడ్డి,ముక్కిస రాజిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కిస తిరుపతి రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జి ఎల శేఖర్ బాబు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దిటీ రాజు, లింగాల అర్జున్, కొరివి తిరుపతి, చిలివేరు దేవేందర్ రెడ్డి,ముక్కిస అంజిరెడ్డి, కనగండ్ల సతీష్, జంగపెల్లి పోచయ్య, మాజీ ఎంపీపీ చింతలపల్లి రవీందర్ రెడ్డి, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు రావుల రమేష్, పోతారపు సురేందర్, కరివేద దేవేందర్ రెడ్డి తదితరులు మజీ ఎమ్మెల్యేల వెంట పరామర్శలో పాల్గొన్నారు.

**ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో**

# అయ్యప్పస్వామి గుడికి మైక్ సేట్ వితరణ



**సుల్తానాబాద్, అక్టోబర్ 26(ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి నియోజకవర్గం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి గుడికి ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మైక్ సెట్ అందజేసిన డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ అనంతరం సదయ్య గౌడ్ మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఇప్పటి వరకు115 మైక్ సెట్స్ ఇచ్చామన్నారు. గుడికి మైక్ సెట్ అడగగానే వెంటనే స్పందించి మైక్ సెట్ ఇచ్చినందుకు అయ్యప్పస్వామి సేవా కమిటీ సభ్యులు ట్రస్టు అధ్యక్షులు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ కి శాలువతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్పస్వామి సేవా సంఘం అధ్యక్షులు పెద్దిరెడ్డి వీరారెడ్డి, ఒరుగంటి కొమురయ్య, కాసర్ల తిరుపతి రెడ్డి, గుంటి శ్రీనివాస్, దంతేనపల్లిస్వామి తాటిపెల్లి రాజేంద్రప్రసాద్, అల్లం దేవేందర్, తొట్ల రవి,కొక్కిస దేవేందర్ గౌడ్, చల్ల చంద్రమౌళి,డాక్టర్ ఉప్పు కుమార్, గుడ్ల నరేష్, కూస రాజు,ముల్కోజు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రీ క్రియేషన్ క్లబ్ నూతన ప్రధాన కార్యదర్శికి సన్మానం

**- పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కొట్టె సదానందంకు జర్నలిస్టుల సత్కారం**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఇటీవల జరిగిన రీ క్రియేషన్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించిన సీనియర్ జర్నలిస్టు కొట్టె సదానందమును తోటి జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. ఆదివారం ప్రెస్ క్లబ్బులో జరిగిన వేడుకల్లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, భవిశ్యత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం సదానందం మాట్లాడుతూ, తనపై నమ్మకంతో భారీ విజయాన్ని అందించిన రీ క్రియేషన్ క్లబ్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో పెద్దపల్లికి మంచిపేరును తీసుకువచ్చేలా రీ క్రియేషన్ క్లబ్బును తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపాల్, ఉపాధ్యక్షులు బెజ్జంకి నరేష్, తిర్రి తిరూపతి గౌడ్, కోశాధికారి ఆరెల్ళి మల్లేష్, కీర్తి రమేష్, లైశెట్టి రాజు, కత్తెర్ల తిరుపతి యాదవ్, శిలారపు కిషన్, ఇజ్జగిరి వెంకటేష్, మారుపాకల అంజన్న,నల్లారపు తిరుపతి, నాగపూరి తిరుపతి గౌడ్, సంతోష్, లచ్చన్న, తిర్రి సుధాకర్ గౌడ్, కళ్యాన్, నగునూరి శ్రీనివాస్, తోట సతీష్, కత్తెరల చందర్, మచ్చార్ల వంశీ, కొయ్యాడ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో ఎమ్మెల్యే కవ్వంపల్లి, తుమ్మనపల్లి



**తిమ్మాపూర్, అక్టోబర్ 26(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేవ మధుకర్ మేనకోడలు గంట శ్రీజ – జాజాల మహేష్ ల వివాహాన్ని ఇరు కుటుంబ సభ్యులు ఎల్ఎండీలోని అరుంధతి ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఉదయం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాజీ వైస్ ఎంపిపి తుమ్మనపల్లి శ్రీనివాసరావుతో కలిసి వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మధుకర్ ఆహ్వానం మేరకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో వివాహ వేడుకలో పాల్గొని వధూవరులకు కానుకలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ జాగృతిలో చేరిన బుడిగె పర్శరాములు గౌడ్



**తిమ్మాపూర్, అక్టోబర్ 26(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ కు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఉప సర్పంచ్ బుడిగె పర్శరాములు గౌడ్ బిఆర్ఎస్ ను వీడి తెలంగాణ జాగృతి పార్టీలో చేరారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా జాగృతి కన్వీనర్ గుంజపడుగు హరిప్రసాద్ ఆద్వర్యంలో హైదరాబాద్ కు వెళ్లి జాగృతిలో చేరిన జిల్లాకు చెందిన పలువురితో పాటు బుడిగె పర్శరాములు గౌడ్ కు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# దళారుల చేతిలో అన్నదాత దగా

◆ గిట్టుబాటు ధర లేక నష్టపోతున్న పత్తి రైతు ◆ సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేపట్టి అన్నదాతలను ఆదుకోవాలి








**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో పత్తి పంట చేతికి వస్తున్న సమయంలో ప్రభుత్వం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించకపోవడంతో దళారుల చేతులలో అన్నదాతలు దగా పడుతున్నారు. పత్తికి సరియైన గిట్టుబాటు ధర రాక నష్టపోతున్నారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో సీసీఐ పత్తి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించకపోవడంతో, ఆరుగాలం కష్టపడి పండించి అమ్మకానికి తీసుకువచ్చిన పత్తికి గిట్టుబాటు ధర లేక దళారుల దగాతో నష్టపోతున్నామని పత్తి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొన్నటి వరకు యూరియా కొరత, ఆపై అధిక పెట్టుబడులతో అనుకున్న పంట దిగుబడి రాక, తీరా అమ్మకానికి తీసుకువచ్చిన పత్తికి గిట్టుబాటు ధర లేక పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. రైతు ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలను నిర్లక్ష్యం చేస్తుండగా పంట చేతికి వచ్చే సమయానికి ప్రకృతి సైతం అన్నదాతలను పగబట్టినట్లు జిల్లాలో కురుస్తున్న అకాల వర్షాలకు అన్నదాతలు అతలాకుతల మవుతున్నారు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లుగా ఎరువుల కొరత, పత్తి పంటలో కొత్త కొత్త వైరస్ లు, అతివృష్టి అనావృష్టి, అనుకున్న పంట దిగుబడి రాకపోయినా, కూలీల ఖర్చు, రవాణా ఖర్చు రెట్టింపు అయిన దిగాలు చెందకుండా అన్నదాతలు చేతికి వచ్చిన పంటను మార్కెట్ కు అమ్మకానికి తెస్తే గిట్టుబాటు ధర చెల్లించి సీసీఐ ద్వారా కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వం కళ్ళు మూసుకోవడంతో మధ్యవర్తులే కొనుగోలు చేస్తూ అన్నదాతలను ఆర్థికంగా దగా చేస్తున్నారు. మార్కెట్ యార్డ్ లో మధ్యవర్తులే ఇష్టానుసారంగా ధరలను నిర్ణయిస్తూ తేమ, రంగు పేరుతో కోతలు పెడుతూ కొనుగోలు చేస్తున్నారు. తేమశాతం 7 శాతం నుండి 12 శాతం లోబడి ఉన్న నాణ్యమైన పత్తికి 8000 రూపాయల పైబడి గిట్టుబాటు ధర చెల్లించాల్సి ఉండగా దళారులు తక్కువ ధరతో నాణ్యమైన పత్తిని కొనుగోలు చేస్తూ రైతులను దగా చేస్తున్న, రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడంలేదని అన్నదాతలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిసిఐ ద్వారా వెంటనే పత్తి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించి అన్నదాతలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం చేస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరు

◆ ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ధర్మపురి, అక్టోబర్ 26, (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం ప్రతిపక్ష పార్టీలు చేస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరని ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఆదివారం ధర్మపురి పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ధర్మపురి నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇటీవల బిఆరెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి హరీష్ రావు రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ను ఉద్దేశించి దండుపాళ్యం సినిమాతో పోలుస్తూ మాట్లాడిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని వారు స్పష్టంచేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎటువంటి చర్చకు అయిన సిద్ధమని మీడియా ముఖంగా సవాల్ విసరడం జరిగిందని, దానిలో భాగంగా సిద్దిపేటకు మంత్రి వెళ్లి వెంకటేశ్వర స్వామి వారినీ దర్శించుకొని మీడియాతో మాట్లాడిన అనంతరం అక్కడికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వచ్చి ప్రభుత్వం పైన తీవ్రమైన అవాస్తవ వ్యాఖ్యలను చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఏటువంటి ఆర్థిక క్రమశిక్షణ లేదని అందరికీ తెలుసునని, గత ప్రభుత్వ పాలకులకు కరప్షన్ గురించి మాట్లాడే అర్హత కూడా లేదని, కాళేశ్వరం ప్రాజెక్టులో ఎంత అవినీతి జరిగిందో రాష్ట్ర ప్రజలకు తెలుసునని, వారి హయాంలో జరిగిన ఏ సంక్షేమ పథకాల అమలులో అయిన అందులో అవినీతే ఉంటుందని స్పష్టం చేశారు. మాజీ మంత్రి హరీష్ రావు గురించి మా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడితే వారి భజనపరులైన మాజీ ఎమ్మెల్యే రసమయి ఇష్టానుసారంగా మంత్రి అడ్లూరి గురించి మాట్లాడుతున్నాడనీ, ఒక్క సారి ఆ ఎమ్మెల్యే అతని స్థాయిని మించి మాట్లాడుతున్నాడన్న విషయం గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. అతను చేసిన ఇసుక దంద గురించి ప్రజలు తెలుసునని కొప్పుల ఈశ్వర్ అధికారంలో ఉన్నప్పుడు ధర్మపురికి ఏమి అభివృద్ధి చేశాడో చెప్పాలని, చందాల పైన ఉద్యమాన్ని నడిపిన రసమయి బాలకిషన్ ఇప్పుడు ఇన్ని కోట్లు ఎలా సంపాదించారో చెప్పాలని, అధికారం కోల్పోయిన బాధలో కొప్పుల ఈశ్వర్ ఏం మాట్లాడుతున్నాడో వారికే అర్థం కావడం లేదని పేర్కొన్నారు. మీ ప్రభుత్వ హయాంలో త్రాగడానికి నీళ్ళు లేక బిందెలతో మహిళలు రోడ్లపైకి రావడం జరిగిందనీ, మా ప్రభుత్వంలో అలాంటి సంఘటనలు జరిగాయా అని, మీ ప్రభుత్వ హయాంలో పేపర్ లీకేజీలు, నోటిఫికేషన్లు సరిగా ఇవ్వక నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందని గుర్తు చేశారు. మా ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇప్పటి వరకు సుమారు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగిందని, ఇదే విధంగా అవాస్తవ ఆరోపణలు చేస్తూ ప్రభుత్వం పైన బురద జల్లే ప్రయత్నం చేస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరంలో అందని వైద్యం

◆ మందులు లేవు టెస్టులు లేవు..? ◆ వైద్య శిబిరం పేరుతో పబ్లిసిటీ ఎలా..?

◆ డాక్టర్ రాసిన మందులు ధర్మారం వెళ్లి తెచ్చుకోండి అంటూ డాక్టర్ల సలహా..







**ఎండపల్లి, అక్టోబర్ 26(ది క్రైమ్ న్యూస్):** ఉచిత వైద్య శిబిరం అనగానే గ్రామంలోని నిరుపేదలకు కొండంత ఆశతో ఊరట లభించిన అధి కాస్త నిరాశ గాని మారింది. కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం తూ తూ మంత్రంగానే కొనసాగింది. ఉచిత వైద్య శిభిరంలో అన్ని వైద్య పరీక్షలు నిర్వహించబడతాయని పబ్లిసిటీ చేసి తీరా గ్రామానికి వచ్చిన వైద్యులు వైద్యం చేయకపోగా ప్రైవేటు దుకాణాల్లో మందులు తీసుకోవాలని సెలవియ్యడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత వైద్య శిబిరం పేరుతో అడ్వర్టైజ్మెంట్ మాత్రమే చేస్తున్నారని ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలను ఎందుకు ఇబ్బంది పెడతారని ఆవేదన వ్యక్తం చేశారు. బి పి, షుగర్ పరీక్షలు ఉచితంగా చేయబడును అంటూ జోరుగా ప్రచారం చేసి కనీస టెస్టులు సైతం చెయ్యకపోగా, ఆస్పత్రిలోకి వస్తేనే పూర్తిస్థాయిలో వైద్యం అందుతుందని సెలవియ్యడం విశేషం. వైద్యం కోసం వచ్చిన ప్రజల ముందే డాక్టర్ చరవాణితో కాలక్షేపం చేస్తూ తారసపడ్డారు. స్థానిక నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి సైతం ఇలాంటి వైద్య శిబిరాలను ప్రోత్సహించడం ఏంటని ప్రజలు బాహ్యంగానే తమ ఆవేదనను వెలగక్కారు.

## గుండె సమస్యలు ఉన్నవారు నెయ్యి, వెన్న తినొచ్చా..?

ఒత్తిడితో కూడిన జీవనశైలి, ఫాస్ట్‌ఫుడ్, స్మోకింగ్, డ్రింకింగ్ కారణంగా ప్రజలు అధిక రక్తపోటు, పక్షవాతం, గుండె జబ్బుల సమస్యలను ఎదుర్కొంటున్నారు. వయస్సు మీదపడినవారిలో మాత్రమే కాదు యువతలో కూడా ఈ తరహా కేసులు వేగంగా పెరుగుతున్నాయి. గుండె రోగులు తమ కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుకుంటే, ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు. మనం తినే ఆహారంలో పెద్ద మొత్తంలో కొవ్వు ఉంటే కొలెస్ట్రాల్ ప్రమాదాన్ని పెంచుతుంది. హృద్రోగులు నెయ్యి లేదా వెన్న తినడం తగ్గిస్తే బెటర్ అన్నది నిపుణుల వెర్షన్. ఎందుకంటే నెయ్యి లేదా వెన్నలో కొవ్వు అధికంగా ఉంటుంది. ఇది గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. చాలా మంది హృద్రోగులు తమ డైట్‌లో నెయ్యి లేదా వెన్న లేకుండా జాగ్రత్త పడతారు. ఈ విషయంలో నిపుణులు ఏం సలహాలు ఇస్తున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. హృద్రోగులు ఇంట్లో తయారుచేసిన వెన్న లేదా నెయ్యిని తక్కువ పరిమాణంలో తీసుకోవచ్చట. అలానే జున్ను, బీన్స్, కూరగాయలు వంటి ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలను తినొచ్చట. చక్కెర, ఉప్పు అధికంగా ఉన్న ఆహారాన్ని అవాయిడ్ చేయడం బెటర్ అని చెబుతున్నారు. మీ ఆహారంలో తృణధాన్యాలు ఉండేలా చూసుకోవడం చాలా మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. అలాగే నీళు ఎక్కువగా తాగాలి. సరైన సమయంలో ఆహారం తినడం, టైమ్ పడుకోవడం వంటి అలవాట్లు పాటించండి. అలాగేమద్యపానానికిదూరంగాఉండటంమంచిది. రక్తపోటును క్రమం తప్పకుండా చెక్ చేసుకోండి..

## పేద విద్యార్థినికి లాప్టాప్ అందజేత



**ముత్తారం.అక్టోబర్.26.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం హరిపురం గ్రామానికి చెందిన తాడురి సంపత్-సుమలత దంపతుల కుమార్తె సంకీర్తనకు పై చదువులకై ఎన్ఆర్ఐ ల్యాప్టాప్ అందజేశారు. ఉన్నత విద్యకోసం అవసరమైన ల్యాప్టాప్ కొరకు ఎదురు చూస్తుండగా అడవిశ్రీరాంపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కుమారుడు ఎన్ఆర్ఐ బర్ల రునిల్ కుమార్ పటేల్ స్పందించాడు. ఆదివారం ఆమె స్వగృహంలో మెంగాని తిరుపతి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు నిమ్మతి రమేష్, ఒడ్నాల రవి సంకీర్తనకు ల్యాప్టాప్ అందించారు. లాప్టాప్ అందజేసిన రునిల్ కుమార్ పటేల్ కు విద్యార్థిని, వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ముత్తారం విద్యుత్ ఏఈగా డి.రాజేందర్ బాధ్యతలు స్వీకరణ



**ముత్తారం.అక్టోబర్.26.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల విద్యుత్తు నూతన ఏఈగా డి.రాజేందర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు శాలువా కప్పి సన్మానించి స్వాగతం పలికారు. నూతన ఏఈ రాజేందర్ మాట్లాడుతూ వినియోగదారులకు నిరంతరం విద్యుత్తు సరఫరా కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని, పొలాల మోటార్ల వద్ద రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు



**ముత్తారం.అక్టోబర్.26.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని కాసర్ల గడ్డ చౌరస్తాలో ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు గ్రామాల్లో ఎవరు లేని ఇళ్లలోకి చొరబడి, రోడ్డుపై వెళ్తున్న మహిళల బంగారు ఆభరణాలు దొంగతనాలకు పాల్పడుతున్న నేపథ్యంలో నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యగా సీసీ కెమెరాలు అమర్చినట్లు తెలిపారు. వీటిని మిర్చి కొనుగోలు వ్యాపారులు మారం శ్రీను, అల్లం దేవేందర్ రెడ్డి, స్థానిక నాయకులు గాదం శ్రీనివాస్, రాజు, ప్రశాంత్, చందు, తదితరుల సహకారంతో కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## కృష్ణయ్యను కలిసిన బీసీ నాయకులు



**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఈరోజు హైదరాబాద్‌లో రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్యను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. బీసీలకు 42% రిజర్వేషన్ సాధించడం కోసం అన్ని సంఘాలు కలిసికట్టుగా కృషి చేయాలని వారికి కృష్ణయ్య సూచించడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణయ్యను వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చర్లపల్లి సురేష్ గౌడ్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల అశోక్ పటేల్, మండల అధ్యక్షుడు సింగారపు రవికుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంకేయుఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రౌతు రవికుమార్



**తిమ్మాపూర్, అక్టోబర్ 26(ది క్రైమ్ న్యూస్):** హైదరాబాద్ లోని దిల్సుక్ నగర్లో గల మాల కులాల యునైటెడ్ ఫోరం కార్యాలయంలో ఆదివారం నాయకులు రాష్ట్ర శాఖ సమావేశం నిర్వహించి నూతన రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కరీంనగర్ కార్పోరేషన్ పరిదిలోని 8వ డివిజన్(అల్గునూరు)కు చెందిన రౌతు రవికుమార్ ను ఎన్నుకున్నారు. ఈ మేరకు ఎంకెయూఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మస్తా దయానంద్ రవికుమార్ కు నియమక పత్రాన్ని అందజేశారు. మాలల సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తానని తెలుపుతూ తన నియామకానికి సహకరించిన ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మాస్తా దయానంద్, నాయకులు రాములు, రావిరాల కాంతయ్య, కొడమగుంట్ల అమృతయ్య, గోరటి అశోక్, పెరుమల్ల వెంకటయ్య నాయకుల అందరికీ రౌతు రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# 50 ఏళ్ల అపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సుల్తానాబాద్, అక్టోబర్ 26( ది క్రైమ్ న్యూస్ )** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1975- 76 సంవత్సరంలో విద్యను అభ్యసించిన అలనాటి పూర్వ విద్యార్థులు సుల్తానాబాద్ మండలం నరసయ్య పల్లి లోని ఓ ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై నిర్వహణ కమిటీకి అభినందనలు తెలియజేశారు. 50 వసంతాల తర్వాత ఒకరినొకరు కలుసుకోవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. చిన్ననాటి గురుకులను నెమరేసుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. కుటుంబ సభ్యులతో సహా చిన్న నాటి జ్ఞాపకాలను పంచుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. చిన్నప్పటికి తరగతి విషయాలను గుర్తు చేస్తూ, తరగతి గదిలో ఎట్లాగైతే అటెండెన్స్ తీసుకుంటారో ఉపాధ్యాయులు కూడా నేటి కార్యక్రమంలో అటెండెన్స్ తీసుకోవడం హైలెట్గా నిలిచింది. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి జ్ఞాపికను అందజేశారు. 50 వసంతాల తర్వాత తమ మిత్రులతో కలిసి ఒకరోజు గడపడం చాలా అభినందనీయమని, తాము చదువుకున్న కళాశాలకు లక్ష రూపాయల వ్యయంతో రేకుల షెడ్యూల్ నిర్మాణం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. ఏడుపదుల వయసులో కూడా ఎంతో ఉత్సాహంగా కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా గురువులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... అలనాటి చిన్నారులు ఇప్పటికీ మమ్ములను గుర్తించుకొని ఈ విధంగా సన్మానం చేయడం చాలా ఆనంద దాయకం అని అన్నారు. కమశిక్షణతో చక్కగా చదివి నేడు ఉన్నత స్థానంలో ఉన్న శిష్యులను చూసి గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో







గురువులు బౌద్ధుల లక్ష్మయ్య, అల్లాడి వెంగళరావు, కార్యక్రమ నిర్వాహకులు కందుకూరి ప్రకాష్ రావు, డాక్టర్ మధుకర్, కొత్తిరెడ్డి కమలాకర్ రెడ్డి, మాలహాల్ రావు ఏ లక్ష్మీనారాయణ, జీఎల్ నరేందర్, చిలగాని లక్ష్మయ్య,కాసిం, డాక్టర్ మల్లేశం, నసిరుద్దీన్, లక్ష్మీనారాయణ, శంషా, వసంత, అంజలి, కమల, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో దాన్యం దళారులపాలు

## • మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**ఇల్లంతకుంట, అక్టోబర్ 26(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ముస్కాన్ పేటలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదివారం పర్యటించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రసమయి బాలకిషన్ మాట్లాడుతూ..... రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను మద్దతు ధరకు కొంటామని చెప్పి కొనుగోలు చేయక పోవడంతో ఇందిరమ్మ రాజ్యంలో రైతుల ధాన్యం దళారులపాలవుతొందని ఆరోపించారు. ఆర్భాటంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి వదిలేయగా రైతులు గత్యంతరం లేక దళారులకు 1600నుండి 1700ల వరకు అమ్ముకుని క్వింటాల్ కు ఐదారు వందలు నష్టపోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని పూర్తి స్థాయిలో చేయకుండా సన్నవడ్లకు 500ల బోనస్ ను ఎగణామం పెట్టి, రైతుభరోసా 12వేలు ఇవ్వకుండా ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు.ఎద్దు ఏడ్చిన



ఎవుసం...రైతు కన్నీరు పెట్టిన రాజ్యం నిలువదని, రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పతనం తప్పదంటూ వర్షాలతో ధాన్యం తడిసి కారణంగా త్వరితగతిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రసమయి బాలకిషన్ కోరారు.

# శాలివాహన కుమ్మరి సంఘం ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన రాష్ట్ర నాయకులు పి ఎస్ ఆర్

## • పోనుగోటి శ్రీనివాస రావు సొంత నిధులతో నిర్మించడం పట్ల గ్రామస్తుల హర్షం..







**ఎండపల్లి, అక్టోబర్ 26 : (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం పాతగూడూర్ గ్రామంలో ఎంత ఎదిగిన సొంత గ్రామాన్ని మరువకుండా గ్రామాన్ని కంటికి రెప్పలా కాపాడుతూ స్వగ్రామా భివృద్ధి లో భాగంగా తన సొంత ఖర్చు నిధులతో శాలివాహన కుమ్మరి సంఘం ఫంక్షన్ హాల్ ను నిర్మించి వారికి అండగా నిలిచారు. అనుక్షణం ప్రజాసేవకై పరితపించే నాయకుడు వెల్గటూర్ మాజీ ఎంపీపీ రాష్ట్ర నాయకులు పోనుగోటి శ్రీనివాసరావు ఆదివారం రోజున పేద ప్రజలను శాలివాహన కుమ్మరి సంఘం ఫంక్షన్ హాలు ను ప్రారంభించారు. నాయకులు ఫంక్షన్ హల్ ప్రారంభోత్సవనికి స్వగ్రామనికి విచ్చేసిన సందర్బంగా గ్రామస్తులు డిజే, డప్పు చప్పులతో, టాపసులతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కొంగల చంద్రారెడ్డి మాట్లాడుతూ...మా గ్రామానికి 100 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించారని ఇన్ని ఇండ్లు ఏ గ్రామంలో రాలేదని అలాగే పి ఎస్ ఆర్ తన సొంత నిధులతో శాలివాహన కుమ్మరి సంఘం ఫంక్షన్ హాల్ను కట్టించి ఇచ్చారని తెలిపారు. అనంతరం పోనుగోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ... 100 ఇండ్లు ఏ స్టేజిలో ఉన్నాయని ప్రజలను అడిగారు. కొంతమంది ఆర్థిక స్తోమత లేక కట్టుకోవడం లేదని మాజీ సర్పంచ్ చెప్పడంతో వారికి ఒక్కొక్కరికి ఇంటికి 200సిమెంటు బస్తాల చొప్పన నేను పంపిస్తానని వారికి హామీ ఇచ్చారు.అనంతరం నూతనంగా ప్రారంభించిన ఫంక్షన్ హల్ సమీపంలో అన్నాదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాలివాహన కుమ్మరి సంఘం అధ్యక్షులు గంగాధరి మల్లేశం, ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి బాపు, ఉపాధ్యక్షులు రాజారపు శ్రీనివాస్, కోశాధికారి గంగాధరి సత్తయ్య, కార్యవర్గ సభ్యులు గంగాధరి మల్లేశం, గంగాధర్ శ్రీనివాస్, గంగాధర్ సాగర్, గంగాధర్ కొమురయ్య, తాళ్ల పెల్లి రవి, తాళ్ల పెల్లి స్వామి, గంగాధర్ వినయ్, గంగాధర్ తిరుపతి, గంగాధరి మల్లేశం, గంగాధరి నర్సయ్య, రాజారపు లక్ష్మణ్, గంగాధరి రవి, గంగాధరి రవీందర్, రాజారపు అంజయ్య, గంగాధరి శ్రావణ్, గంగాధర్ సందీప్, గంగాధరి కొమురయ్య, గంగాధరి గౌరవ్వతో పాటు మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** తొర్రూరు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, రియల్టర్ బొమ్మనబోయిన రాజేందర్ యాదవ్ కుమారుడి రాజేష్ వివాహ పట్టణ కేంద్రంలోని అమ్మాపురం రోడ్డులో ఉన్న బి.ఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, పరస్పర ప్రేమాభిమానాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు. వివాహం అనేది జీవితంలో అత్యంత పవిత్రమైన బంధమని,ఈ కొత్త బంధంతో ఇద్దరు వ్యక్తులు మాత్రమే కాదు, రెండు కుటుంబాలు కూడా ఒకటవుతాయని, వధూవరులు పరస్పర అర్థం, నమ్మకం, ప్రేమతో జీవితాన్ని



ఆనందమయం చేసుకోవాలి అని సూచించారు.ఈ వివాహ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు పెదగాని కళావతి సోమయ్య, డాక్టర్ పొనుగొటి సోమేశ్వరరావు, చాపల బాపురెడ్డి,గంజి విజయపాల్ రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, మంగళపల్లి రామచంద్రయ్య, జలకం శ్రీనివాస్,ధరావత్ సోమన్న,భూసాని రాము, అచ్చిరెడ్డి,గజానంద్,ముదసాని సురేష్, భాస్కర్ రెడ్డి, నడిగడ్డ శ్రీనివాస్,రాజేష్ యాదవ్,పయ్యావుల ప్రవీణ్ యాదవ్, మహేష్ యాదవ్,నడిగడ్డ మధు తదితరులు పాల్గొన్నారు.

## గుండె సమస్యలు ఉన్నవారు నెయ్యి, వెన్న తినొచ్చా..?



ఒత్తిడితో కూడిన జీవనశైలి, ఫాస్ట్‌ఫుడ్, స్మోకింగ్, డ్రింకింగ్ కారణంగా ప్రజలు అధిక రక్తపోటు, పక్షవాతం, గుండె జబ్బుల సమస్యలను ఎదుర్కొంటున్నారు. వయస్సు మీదపడినవారిలో మాత్రమే కాదు యువతలో కూడా ఈ తరహా కేసులు వేగంగా పెరుగుతున్నాయి. గుండె రోగులు తమ కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుకుంటే, ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు. మనం తినే ఆహారంలో పెద్ద మొత్తంలో కొవ్వు ఉంటే కొలెస్ట్రాల్ ప్రమాదాన్ని పెంచుతుంది. హృద్రోగులు నెయ్యి లేదా వెన్న తినడం తగ్గిస్తే బెటర్ అన్నది నిపుణుల వెర్షన్. ఎందుకంటే నెయ్యి లేదా వెన్నలో కొవ్వు అధికంగా ఉంటుంది. ఇది గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. చాలా మంది హృద్రోగులు తమ డైట్‌లో నెయ్యి లేదా వెన్న లేకుండా జాగ్రత్త పడతారు. ఈ విషయంలో నిపుణులు ఏం సలహాలు ఇస్తున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. హృద్రోగులు ఇంట్లో తయారుచేసిన వెన్న లేదా నెయ్యిని తక్కువ పరిమాణంలో తీసుకోవచ్చుట. అలానే జున్ను, బీన్స్, కూరగాయలు వంటి ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలను తినొచ్చుట. చక్కెర, ఉప్పు అధికంగా ఉన్న ఆహారాన్ని అవాయిడ్ చేయడం బెటర్ అని చెబుతున్నారు. మీ ఆహారంలో తృణధాన్యాలు ఉండేలా చూసుకోవడం చాలా మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. అలాగే నీళ్లు ఎక్కువగా తాగాలి. సరైన సమయంలో ఆహారం తినడం, టైమ్ పడుకోవడం వంటి అలవాట్లు పాటించండి. అలాగే మద్యపానానికి దూరంగా ఉండటం మంచిది. రక్తపోటును క్రమం తప్పకుండా చెక్ చేసుకోండి..

## అరటిపండు, బొప్పాయి కలిపి తింటే అనారోగ్యానికి గురవుతారా..? ఇదిగో క్లారిటీ



మన ఆరోగ్యానికి పండ్లు చాలా అవసరం. పండ్ల ద్వారా ప్రోటీన్, ఫైబర్, పొటాషియం వంటి పోషకాలు శరీరానికి అందుతాయి. అందుకే డైలీ ఫ్రూట్స్ తినమని డాక్టర్లు చెబుతుంటారు. కొంతమంది వివిధ రకాల పండ్లను సలాడ్ రూపంలో తినడానికి ఇష్టపడతారు. అరటిపండు, బొప్పాయి కలిపి తినడాన్ని చాలామంది ఇష్టపడతారు. అయితే ఈ 2 ఫ్రూట్స్ తినడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను తెలుసుకుందాం పదండి.. అరటిపండు, బొప్పాయి కలిపి తింటే ఆరోగ్యానికి మంచిదా, చెడ్డదా అనే ప్రశ్నకు సమాధానం మన జీర్ణవ్యవస్థపై ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అరటి, బొప్పాయి రెండు విభిన్న స్వభావం కలిగిన పండ్లు కాబట్టి, వాటిని కలిపి తినడం వల్ల ఆరోగ్యంలో ఇబ్బందులు వస్తాయి. కాబట్టి ఇలా తినకపోవడమే మంచిదని అంటున్నారు. అరటిపండు, బొప్పాయి కలిపి తింటే వాంతులు, తలనొప్పి, వికారం, ఎసిడిటీ, గ్యాస్టిక్ ప్రాబ్లెమ్, అలర్జీ వంటి సమస్యలు వస్తాయట. ఉబ్బసం, ఇతర శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న రోగులకు ఈ పండ్ల కాంబినేషన్ తినడం వల్ల సమస్య తీవ్రమయ్యే అవకాశం ఉందట. బొప్పాయి, అరటిపండు కలిపి తింటే కడుపు నొప్పికి కూడా కారణం కావచ్చు. కాగా కామెర్లు బాధపడుతున్నవారు బొప్పాయి తినకూడదని కూడా డాక్టర్లు సలహా ఇస్తున్నారు. ఇందులోని పపైన్, బీటా కెరోటిన్ కామెర్లు సమస్యను పెంచుతుందని చెబుతున్నారు. ఇక శరీరంలో పొటాషియం అధిక స్థాయిలో ఉంటే అరటిపండ్లను తినకూడదు. ఇది శరీరంలో తీవ్రమైన సమస్యలకు దారి తీసే అవకాశం ఉంది.

## 30 దాటిన మహిళలు తప్పని సరిగా ఈ పరీక్షలు చేయించుకోవాలి.. వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది

మారిన జీవన విధానంతో కాలంతో పోటీ పడుతూ ఉరుకులు పరుగుల జీవితాన్ని గడపాల్సి వస్తుంది. బిజీ లైఫ్ స్టైల్ కారణంగా ప్రస్తుతం ఎక్కువ మంది తమ ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నారు. ముఖ్యంగా పని చేసే మహిళలు తా హీరోగా పనిచేసే మహిళలపై పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఇంటి నుంచి ఆఫీస్ వరకు ప్రతిదానికీ బాధ్యత పురుషుల కంటే స్త్రీలపై కొంచెం అధికంగానే ఉంటుంది. అటువంటి పరిస్థితిలో స్త్రీ తన ఆరోగ్యాన్ని తాను సరిగ్గా చూసుకోలేకపోతుంది. చిన్న చిన్న అజాగ్రత్తలే అనేక పెద్ద ఇబ్బందులను కలిగిస్థాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం మహిళలు ఖచ్చితంగా 30 ఏళ్లు దాటిన తర్వాత ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. శరీరాన్ని పరీక్షించడం ద్వారా మధుమేహం, క్యాన్సర్ ,గుండె జబ్బులతో సహా అనేక ప్రమాద కర వ్యాధుల గురించి తెలుసుకోవచ్చు. అంతేకాదు ఇలా పరీక్షలు చేయించుకోవడం వలన ఏదైనా ప్రమాదకరమైన వ్యాధి లక్షణాలు కనిపిస్తే ప్రారంభ దశలోనే చికిత్స తీసుకుంటే ఆ వ్యాధి నిర్మూలించబడుతుడ్ని. ఈ నేపథ్యంలో 30 దాటిన మహిళలు ఎలాంటి ముఖ్యమైన ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలో ఈ రోజు తెలుసుకుందాం. **క్యాన్సర్ పరీక్ష** : 35 ఏళ్లు వచ్చిన మహిళలు గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ పరీక్షలను చేయించుకోవాలి. క్యాన్సర్ మొదటి దశలో బయటపడదు. కనుక మహిళలు తప్పనిసరిగా జన్యు పరీక్ష , పరీక్ష చేయించుకోవాలి. :కంప్లీట్ బ్లడ్ కౌంట్ అంటే పరీక్ష చేయించుకోవడం కూడా అవసరం. ఈ పరీక్ష సహాయంతో శరీరంలో ఇన్ఫెక్షన్, రక్తహీనత, హిమోగ్లోబిన్ సహా అనేక ఇతర వ్యాధులను గుర్తించవచ్చు. **థైరాయిడ్ పరీక్ష:** భారతదేశంలో థైరాయిడ్ రోగుల సంఖ్య నిరంతరం పెరుగుతోంది. మహిళలు 30 సంవత్సరాల వయస్సు దాటిన వెంటనే థైరాయిడ్ పరీక్ష చేయించుకోవాలి. థైరాయిడ్ లక్షణాలు హార్మోన్లలో మార్పులు, బరువు పెరగడం, క్రమరహిత పీరియడ్స్ వంటి సమస్యలను కలిగి ఉంటాయి. **లిపిడ్ ప్రొఫైల్ పరీక్ష:** జంక్ ఫుడ్, జీవనశైలిలో మార్పుల కారణంగా గుండె జబ్బులు కూడా పెరుగుతున్నాయి.కనుక లిపిడ్ ప్రొఫైల్ టెస్ట్ చేయించుకోవాలి.ఈపరీక్ష సహాయంతో హైపర్ కొలెస్టెరోలేమియా, హైపర్ కార్డియోమయోపతి వంటి ప్రమాదకరమైన సమస్యలను సకాలంలో గుర్తించవచ్చు. **మధుమేహం:** మధుమేహ వ్యాధి కూడా వేగంగా పెరుగుతోంది. భారతదేశంలో80లక్షల మందికి పైగా మహిళలు బ్లడ్ షుగర్‌తోబాధపడుతున్నారు.అటువంటి పరిస్థితిలో,రక్తంలోగ్లూకోజ్‌స్థాయిలను పరీక్షించుకోండి.



# బెండకాయలో ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు తెలుసా..?
# ఖాళీ కడుపుతో ఇలా వాడితే బోలెడు లాభాలు..



బెండకాయ చాలా మందికి ఇష్టమైన కూరగాయ. దీంతో ఎన్నో రకాల వంటకాలు తయారుచేస్తాం. బెండకాయ ఫ్రై, బెండకాయ మసాలా, కర్రీ, చారు ఇలా ఎన్నో వంటకాలు. అయితే, రోజూ ఖాళీ కడుపుతో బెండకాయ నీళ్లు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. బెండాకాయను రాత్రంతా నీళ్లలో నానబెట్టి మర్నాడు ఉదయం ఈ నీటిని తాగాలని చెబుతున్నారు. బెండకాయ నీటి కోసం ముందుగా లేత బెండకాయలను నాలుగు తీసుకుని శుభ్రంగా వాష్ చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని నిలువునా, అడ్డంగా ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఒక బౌల్‌లో డ్రింకింగ్ వాటర్ పోసి అందులో కట్ చేసుకున్న బెండకాయ ముక్కలు వేయాలి. రాత్రంతా అవి నీటిలో బాగా నానిపోతాయి. ఆ మర్నాడు బెండకాయ నీటిని వడకట్టి నీటిని తాగండి. ఇక దీంతో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు.. బెండకాయలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, మాంగనీస్, విటమిన్ సి కలిగి



ఉంటాయని చెప్పారు. ఇందులో విటమిన్ బి, సి, ఫోలిక్ యాసిడ్, ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి. ఇది ఆకలిని తగ్గిస్తుంది. తద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అలాగే, ఫెన్నెల్ వాటర్ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి, జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. బెండకాయలో మాంగనీస్ ఉంటుంది. ఇది జీవక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణకు కీలకమైన ఖనిజం. బెండకాయలో కరిగే, కరగని ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో ఇది ప్రభావవంతంగా ఉంటుంది. ఇది శరీరం నుండి కార్బోహైడ్రేట్ల శోషణను నెమ్మదిస్తుంది. జీర్ణక్రియను ఆలస్యం చేస్తుంది. బెండకాయలో విటమిన్ ఎ, సి మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంతోపాటు టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. ఇది చర్మం వృద్ధాప్య ప్రక్రియను ఆలస్యం చేయడంలో, మచ్చలు ఇతర చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. బెండకాయలో ఫైబర్, ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఫాస్పరస్ పుష్కలంగా లభిస్తాయి. ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, సోడియం, కాపర్ వంటి పోషకాలు ఉన్నాయి. బెండకాయ రోగనిరోధక వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. బెండకాయలో ప్లేవనాయిడ్స్, పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు అధికం. కళ్లకు , ఎముకలకు బెండకాయ చాలా మంచిది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు బెండకాయ చాలా మంచిది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో బెండకాయ నానబెట్టిన నీటిని తాగితే రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బెండకాయలో క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నాయి. పేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుచడంలో బెండకాయ సహాయపడుతుంది. బరువు తగ్గడానికి, రక్తపోటు నియంత్రణలో బెండకాయ సహాయపడుతుంది. బెండకాయను ఉడికించేటప్పుడు నూనె తక్కువ వాడితే ఆరోగ్యానికి మంచిది.

# ఆరు గంటల కంటే తక్కువగా నిద్రపోతున్నారా.. అయితే మీ బాడీ ఇక షెడ్డుకే, లేటెస్ట్ సర్వేలో షాకింగ్ నిజాలు

నిద్ర లేమి చాలా మందికి జీవితంలో ఒక భాగమైపోయింది. డిజిటల్ క్రియేటర్స్ అవార్డ్‌లో ఇటీవల జరిగిన ఇంటరాక్షన్ సందర్భంగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా మనిషి నిద్ర ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. చాలామంది తమ నిద్ర దినచర్యకు సంబంధించి క్రమశిక్షణతో లేరని నొక్కి చెప్పాడు. ప్రపంచ నిద్ర దినోత్సవం సందర్భంగా లోకల్ సర్కిల్స్ నిర్వహించిన తాజా సర్వేలో గత రెండేళ్లలో, రోజుకు 7 గంటలు కూడా నిరంతరాయంగా నిద్రపోవడంలో అనేక మంది పౌరులు సమస్యలు ఎదుర్కొంటున్నారని వెల్లడించింది. సర్వే ప్రకారం, 61 శాతం మంది భారతీయులు గత 12 నెలల్లో రాత్రిపూట 6 గంటల కంటే తక్కువ నిరంతరాయంగా నిద్రపోగా, 38 శాతం మంది రాత్రిపూట 4 నుండి 6 గంటల నిరంతరాయ నిద్రను పొందుతున్నారు. వారిలో దాదాపు 23 శాతం మంది పౌరులు 4 గంటల వరకు నిద్రపోవడం లేదట. అయితే 50 శాతం మంది ప్రజలు రోజుకు 6 గంటల కంటే తక్కువ నిద్రపోతున్నారట. సర్వేలో అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఇంతకు ముందు నిర్వహించిన సర్వేలతో పోల్చినప్పుడు, ప్రతిరోజూ 6 గంటల కంటే తక్కువ నిద్రపోయే భారతీయ పౌరుల శాతం 2022లో 50 శాతం నుండి 2023లో 55 శాతానికి పెరిగింది. 2024లో నిద్ర లేమి ఫిర్యాదులతో ప్రతివాదులు 61 శాతానికి నిరంతరంగా పెరుగుతున్నారని సర్వే పేర్కొంది. 72 శాతం మంది ప్రతివాదులు నిద్రలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సార్లు వాష్‌రూమ్‌ని ఉపయోగించడం కోసం మేల్కొంటారని చెప్పారు. అంతరాయం లేని నిద్ర వెనుక మానసిక ఆరోగ్య సమస్యల నుండి శారీరక ఆరోగ్య సమస్యల వరకు ఉండవచ్చు. ఇక దాదాపు 72 శాతం మంది తమ నిద్రలో ఒకసారి లేదా అంతకంటే ఎక్కువ సార్లు వాష్‌రూమ్‌ని ఉపయోగించారు. సర్వేలో దాదాపు 43 శాతం మంది వ్యక్తులు నిద్రపోవడానికి చాలా సమయం తీసుకుంటున్నారని, ఇక ఉదయాన్నే ఇంటి కార్యకలాపాలకు దూరంగా ఉంటారని చెప్పారు. -19 మహమ్మారి సమయంలో వారి నిద్ర నాణ్యత క్షీణించిందని సర్వేలో



పాల్గొన్న 26 శాతం మంది వ్యక్తులు గుర్తించారు. యోగ, ధ్యానం నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మంచి నిద్ర కోసం కొన్ని చిట్కాలు రోజూ నడవడం, గంటపాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల నిద్ర మెరుగుపడుతుంది. ఆరోగ్యంగా తినండి లేదా తేలికపాటి రాత్రి భోజనం చేయండి. రాత్రి భోజనం, నిద్రవేళ మధ్య 3 గంటల గ్యాప్ ఉంచండి. నిద్రకు 3 గంటల ముందు టీ లేదా కాఫీకి దూరంగా ఉండండి. మంచి నిద్ర కోసం మీరు పుస్తకాన్ని చదవవచ్చు. ధ్యానం చేయవచ్చు

## ఈ సూపర్ ఫుడ్స్‌తో మెరిసే చర్మం సొంతం



కాంతులీనే చర్మం కోసం పలువురు రకరకాల చర్మ సంరక్షణ ఉత్పత్తులను వాడుతూ ప్రయోగాలు చేస్తుంటారు. చర్మ సౌందర్యాన్ని సహజ సిద్ధంగా పెంపొందించి చర్మ నిగారింపులో కీలకంగా పనిచేసే ఆహార పదార్ధాలను మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటారు. యూఎస్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ 2020 పరిశోధనా కథనంలో ప్రస్తావించిన వివరాల ప్రకారం పోషకాహారానికి చర్మ ఆరోగ్యంతో సంబంధం ఉందని వెల్లడైంది. దెబ్బతిన్న చర్మాన్ని పోషకాహారం, మన ఆహారపు అలవాట్లతో చక్కదిద్దవచ్చని పోషకాహార నిపుణులతో పాటు డెర్మటాలజిస్టులూ చెబుతున్నారు. మీ చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలంటే ఐదు భారతీయ సూపర్ ఫుడ్స్‌ను ఎంచుకోవాలని ఎండీ, డెర్మటాలజిస్ట్ డాక్టర్ జుష్య భాటియా సరిన్ ఇన్‌స్టాగ్రాంలో షేర్ చేశారు. నట్స్ నుంచి కూరగాయాలు, మసాలా దినుసులు, తృణధాన్యాల వంటివి వివిధ రెసిపీల్లో వాడితే చర్మ సంరక్షణ, చర్మ ఆరోగ్యం మెరుగవుతుందని చెబుతున్నారు. టమాటాలు చర్మ సౌందర్యానికి అద్భుతంగా పనిచేస్తాయని ఆమె చెబుతున్నారు. ఇందులో ఉండే లైకోపీన్ అనే యాంటీ ఏజింగ్, యాంటీఆక్సిడెంట్స్ చర్మానికి మేలు చేస్తాయి. టమాటా సూప్స్, టమాటా కర్రీ వంటి వండిన టమాటా డిష్‌లను అధికంగా తీసుకోవాలని ఇన్‌స్టాగ్రాం రీల్‌లో ఆమె వివరించారు. ఇంకా రెడ్ క్యారెట్స్, వాటర్ మెలన్స్, పపాయాల వంటివి కూడా చర్మ సంరక్షణకు ఉపయోగపడతాయని తెలిపారు. ఇక చర్మ ఆరోగ్యానికి మేలు చేసే ఐదు ఆహార పదార్ధాలను పరిశీలిస్తే..

## ఆలివ్ షాట్స్.. ఇప్పుడిదే సరికొత్త ట్రెండ్

షాట్స్ అంటే మద్యానికి సంబంధించిన గ్లాసులే గుర్తుకొస్తాయి. కానీ ఇప్పుడో సరికొత్త ట్రెండ్ మొదలైంది. అదే ఆలివ్ ఆయిల్ షాట్స్! ఓ రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ నూనెను గుటుక్కున మింగేయడమే. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. సాక్షాత్తు కర్దాషిన్, జెన్నిఫర్ లోపెజ్ మద్దతిస్తున్న ట్రెండ్. జెన్నిఫర్‌కు ఆలివ్ ఆయిల్ మీద ఎంత నమ్మకం అంటే తన తరగని అందానికి రహస్యం బొటిక్స్, సర్జరీలు కాదు, ఆలివ్ ఆయిల్ సేవనమే అని చెబుతారు. నిజంగానే ఆలివ్ ఆయిల్‌తో చాలా ఉపయోగాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే పాలిఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ సంరక్షణకు దోహదం చేస్తాయట. గుండె నుంచి కాలేయం వరకు శరీరంలోని అన్ని అవయవాలకూ ఆలివ్ ఆయిల్ మేలు చేస్తుందనేది నిపుణుల మాట. భోజనానికీ భోజనానికీ మధ్య విరామంలో ఆలివ్ షాట్స్ తీసుకుంటే మంచిదని సూచిస్తున్నారు. దీనికోసం ఎలాంటి రసాయనాలూ కలవని వర్జిన్ ఆలివ్ ఆయిల్‌ని రెండు చెంచాలు వాడాలి. అయితే, ఇలా చేయడం అందరి శరీరాలకు పడకపోవచ్చనీ, వైద్యులను సంప్రదించిన తర్వాతే ఆలివ్ షాట్స్ తీసుకోవాలనీ నిపుణులు సూచిస్తున్నారు.

## మౌత్‌వాష్ వాడటం మంచిదేనా.. నోటిలో పుండ్లు ఉంటే వాడొచ్చా ?




మౌత్‌వాష్‌ను ఒకప్పుడు విలాసంగా భావించేవారు. ఇప్పుడలా కాదు. నలుగురిలో మాట్లాడే టప్పుడు అసౌకర్యంగా ఉండకూడదన్నా, నోరు తాజాగా అనిపించాలన్నా.. మౌత్‌వాష్ వాడేస్తున్నారు. ఫ్లోరైడ్ జోడించిన మౌత్‌వాష్ వల్ల పళ్లకు బలమనీ, ఆల్కహాల్ కలవని మౌత్‌వాష్ వల్ల దుష్ఫలితాలు తగ్గుతాయనీ, అలొవెరా లాంటి సహజ పదార్థాలు జోడించిన మౌత్‌వాష్ మరింత ప్రయోజనకరమని నిపుణులు చెబుతున్నారు. ఇంకా బ్యాక్టీరియాను అరికట్టి, పంటి ఎనామిల్‌ను కాపాడటంలో ఫ్లోరైడ్ కలిగిన మౌత్‌వాష్‌లు సాయపడతాయి. హానికర సూక్ష్మక్రిములను అడ్డుకుని.. చిగుళ్లు గట్టిగా ఉండేలా, వాపులాంటి సమస్యలు రాకుండా చూసుకుంటాయి. పంటి మీద మరకల్ని పోగొట్టి, మెరిసేలా చేస్తాయి. శ్వాసలో దుర్వాసన హరించి, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. నోటిలో ఏర్పడే పుండ్లను తగ్గించడంలోనూ కీలకపాత్ర పోషిస్తాయి. అయితే ఏ మౌత్‌వాష్ వాడాలి అనే విషయాన్ని దంతవైద్యుడిని సంప్రదించిన తర్వాతే నిర్ణయించుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్యనిపుణులు.

## గుడ్డు- పాలు..ఇందులో ఆరోగ్యానికి ఏది ఎక్కువ ప్రయోజనకరం!



గుడ్డు, పాలు రెండూ ఎక్కువ పరిమాణంలో తీసుకుంటారు. అయితే ఎప్పుడూ చర్చకు వచ్చే ప్రశ్న ఒకటుంది. అదేంటంటే రెండు గుడ్లు లేదా పాలల్లో ఏది ఎక్కువ ప్రయోజనకరం. ఈ రెండింటిలోనూ శరీరానికి మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. గుడ్లు, పాలు రెండింటిలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కండరాల పెరుగుదలను మెరుగుపరచాలనుకునే వ్యక్తులు గుడ్లు, పాలు తీసుకోవడం మంచిది. రెండింటిలో విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. అయితే మరింత ప్రయోజనకరమైనది ఏమిటో తెలుసుకుందాం. ఒక గుడ్డులో ఎలాంటి పోషకాలు ఉంటాయి? హెల్త్‌లైన్ నివేదికల ప్రకారం, ఒక ఉడికించిన గుడ్డు (1 గుడ్డు)లో 6.3 గ్రాముల ప్రోటీన్, 77 కేలరీలు, 5.3 గ్రాముల మొత్తం కొవ్వు, 212 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్, 0.6 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 25 మిల్లీగ్రాముల కాల్షియంతో పాటు విటమిన్ విటమిన్ 2, విటమిన్ 12, విటమిన్ బి5, ఫాస్పరస్, సెలీనియం వంటి అనేక పోషకాలు కూడా ఉన్నాయి. ఇంకో విషయం ఏంటంటే ఇది కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. అయితే ఇది రక్త కొలెస్ట్రాల్‌పై తక్కువ ప్రభావాన్ని చూపుతుంది. అలాగే గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచదు. అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు గుడ్లు తీసుకునే ముందు వారి వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించాలి. ఒక కప్పు పాలలో ఎలాంటి పోషకాలు ఒక కప్పు పాలలో అంటే 250 గ్రాముల పాలు. 8.14 గ్రాముల అధిక నాణ్యత గల ప్రోటీన్, 152 కేలరీలు, 12 గ్రాముల పిండి పదార్థాలు, 12 గ్రాముల చక్కెర, 8 గ్రాముల కొవ్వు, 250 మిల్లీగ్రాముల కాల్షియం, విటమిన్ 12, రిబోఫ్లావిన్, ఫాస్పరస్, అనేక ఇతర పోషకాలు ఉన్నాయి. పాలలో 88 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. పాలలో కొంత వెయ్ ప్రొటీన్ కూడా ఉంటుంది. ప్రోటీన్‌తో పాటు, పాలు కాల్షియం అద్భుతమైన మూలంగా పరిగణించబడుతుంది. ముఖ్యంగా పాల నుండి లభించే కాల్షియం శరీరం సులభంగా గ్రహించబడుతుంది. రెండింటిలో ఏది ఎక్కువ ప్రయోజనకరం? ఇప్పుడు మనం పాలు, గుడ్లను పోల్చినట్లయితే రెండింటిలో మంచి మొత్తంలో ప్రోటీన్లు ఉంటాయి. కానీ పాలలో గుడ్లు కంటే ఎక్కువ కాల్షియం ఉంటుంది. గుడ్లలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. కానీ పాలలో ఉండదు. రెండూ చాలా ఎక్కువ కేలరీలు కలిగి ఉండవు. తినడానికి సురక్షితంగా పరిగణించబడతాయి. కానీ మీరు శాఖాహారులైతే పాలను సమృద్ధిగా తీసుకోండి. కానీ గుడ్లు తింటే వారానికి 4 నుంచి 5 గుడ్లు తినొచ్చు. మరోవైపు మీరు ప్రతిరోజూ పాలు తాగవచ్చు. ఎందుకంటే ప్రతిరోజూ పాలు తాగడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రావు.

## మందుబాబులు ఇది మీకు తెలుసా..! ఆల్కహాల్.. మెదడుపై ఎంతసేపట్లో ఎఫెక్ట్ చూపుతుంది..?







సాధారణంగా చాలామంది మానసిక ఉల్లాసం కోసం మద్యం సేవిస్తుంటారు. మద్యం అలవాటు, ఆల్కహాల్ తాగడం అనేది కొందరికి హాబీ, కొందరికి అలవాటు. మద్యానికి అలవాటు పడిన చాలా మంది దానికి బానిసలయ్యారు. ఇప్పుడు చాలా పార్టీలలో ఆల్కహాల్ ప్రత్యేక విందుగా, స్టేటస్ సింబల్‌గా ఏర్పాటు చేస్తున్నారు. మద్యం అలవాటుతో మెదడు ఉత్తేజితమవుతుంది. ఆల్కహాల్ తాగిన వెంటనే శరీరంలో ఉత్సాహం పెరుగుతుంది. అయితే మద్యం మెదడుపై ప్రభావం చూపడానికి ఎంత సమయం పడుతుందో తెలుసా? మద్యానికి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు ఇక్కడ తెలుసుకుందాం.. మద్యం సేవించిన తర్వాత ఎంతకాలం అది మెదడుపై ప్రభావం చూపుతుందనే విషయంపై అధ్యయనం చేసిన పరిశోధకులు పలు విషయాలను వెల్లడించారు. ఒక పరిశోధన ప్రకారం, మద్యం తాగిన 6 నిమిషాల తర్వాత మెదడుపై ప్రభావం చూపుతుందని తేల్చారు. అప్పుడు శరీరంలో ఉత్పత్తయ్యే డోపమైన్, ఎండార్ఫిన్ లాంటి హార్మోన్లు మెదడును తాత్కాలికంగా ఉత్తేజపరుస్తాయి. అలాంటి ఆల్కహాల్ ఎఫెక్ట్ ప్రభావం పురుషులు, స్త్రీలపై సమానంగా ఉంటుందా అనే విషయానికి వస్తే.. మద్యం మత్తు పురుషులు, స్త్రీలను భిన్నంగా ప్రభావితం చేస్తుందని చెప్పారు. ప్రపంచంలోనే బలమైన బీర్‌లో ఆల్కహాల్ ఎంత శాతం ఉందనే దానిపై కూడా పరిశోధకులు విశ్లేషించారు. ప్రపంచంలోనే అత్యంత బలమైన బీర్‌లో 67.5 శాతం ఆల్కహాల్ ఉంటుందని వెల్లడించారు. ఇకపోతే, కొందరు మహిళలకు మద్యం అలవాటు ఉంటుంది. అలాంటి వారు గర్భధారణ సమయంలో మద్యపానం చేయటం వల్ల పుట్టబోయే శిశువుపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే విషయంపై కూడా పరిశోధకలు విశ్లేషించారు..గర్భధారణ సమయంలో మద్యం సేవించడం వల్ల బిడ్డకు 428 రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని గుర్తించారు. అలాగే, మద్యం మత్తు ఎప్పుడు గరిష్ట స్థాయికి చేరుకుంటుందనే విషయాన్ని వారు వెల్లడించారు. ఖాళీ కడుపుతో ఆల్కహాల్ తాగడం వల్ల ఎక్కువ మత్తు వస్తుందని చెప్పారు. అయితే ఆహారంతో పాటు ఆల్కహాల్ తీసుకోవడం వల్ల మత్తుకు ఎక్కేందుకు ఆలస్యం అవుతుందని చెప్పారు. అంతేకాదు..ఆల్కహాల్ తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందా..? అనే విషయంపై కూడా పరిశోదించగా, ఆల్కహాల్ తీసుకున్న తర్వాత శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని చాలా మంది అనుకుంటారు. కానీ అలా జరగదు. నిజానికి శరీర ఉష్ణోగ్రత తగ్గుతోందని గుర్తించారు. మద్యం అతిగా తాగటం వల్ల మెదడులో క్రియాశీలత తగ్గిపోతుంది. నాడులు దెబ్బతింటాయి. గుండె కొట్టుకునే వేగం తగ్గుతుంది. శ్వాస క్రియ కూడా నెమ్మదిస్తుంది. అది కొన్నిసార్లు మరణానికి కూడా దారితీయవచ్చునని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, అత్యధికంగా బీరు తాగిన రికార్డుకెక్కిన వ్యక్తి కూడా ఒకరు ఉన్నారని పరిశోధకులు వెల్లడించారు. అతను రెజ్లర్ ఆండ్రీ ది జెయింట్ అత్యధికంగా బీర్ తాగిన రికార్డును సొంతం చేసుకున్నాడు. కానీ, ఆల్కహాల్ ప్రభావం వివిధ దశలుగా ఉంటుంది. ఆఖరి దశ మరణం. మద్యం ఎంత ఎక్కువగా తీసుకుంటే దుష్ప్రభావాల తీవ్రత అంతగా పెరుగుతుంది. గణాంకాల ప్రకారం, మద్యం సేవించడం వల్ల ప్రతి సెకనుకు ఒకరు మరణిస్తున్నారని చెప్పారు. ఇకపోతే, మద్యం సేవించడం వల్ల కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయని చెప్పారు. మానవులు జీవించడానికి 13 ఖనిజాలు అవసరం, ఈ ఖనిజాలన్నీ ఆల్కహాల్‌లో ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు.


# పవన్‌ను.. కలవాలనుంది, అపాయింట్మెంట్ ఇస్తారా : గ్రంధి శ్రీనివాస్



**పశ్చిమగోదావరి, అక్టోబర్ :** భీమవరం వైసీపీ మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ హాట్ కామెంట్స్ చేశారు. భీమవరం నియోజకవర్గం రాష్ట్రవ్యాప్తంగా పేకాటలో చర్చనీయాంశం అయ్యిం దన్న గ్రంధి.. దీనిపై పవన్ కళ్యాణ్ స్పందించడం హర్షనీయమన్నారు. 'పవన్ కళ్యాణ్.. మిమ్మల్ని కలిసి అన్నీ చెప్పాలని ఉంది. నాకు అపాయింట్మెంట్ ఇస్తారో లేదో తెలియదు' అని గ్రంధి శ్రీనివాస్ ఇవాళ భీమవరంలో మీడియా ముఖంగా కోరారు. 2019 ఎన్నికల్లో గ్రంధి శ్రీనివాస్ వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి జనసేనాని పవన్ కళ్యాణ్ పై విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇక, భీమవరంలో జరుగుతున్న పలు అంశాలపైనా గ్రంధి స్పందించారు. 14 నెలలుగా క్లబ్ నుంచి డబ్బు వసూలు చేస్తున్న వాళ్లు.. రెండు నెలలుగా ఆదాయం రాకపోవడంతో పోలీసు అధికారిని టార్గెట్ చేశారని చెప్పారు. సదరు పోలీస్ అధికారి మీద పవన్ కళ్యాణ్ కు ఫిర్యాదు చేయడం చాలా దారుణమని గ్రంధి వ్యాఖ్యానించారు. పోలీసు అధికారి పేకాట ఎప్పుడు ఆపాడో.. అప్పుడు వాళ్లకు వ్యతిరేకం అయ్యాడని గ్రంధి చెప్పుకొచ్చారు. 'కొత్త ప్రభుత్వం వచ్చి 16 నెలలు అయ్యింది. పోలీసులు రెండు నెలలుగా పేకాట క్లబ్ లు ఆపేశారు. 14 నెలలుగా భీమవరం క్లబ్ లలో పేకాట జరిగింది. ప్రజాప్రతినిధి, అధికార కూటమికి చెందిన వ్యక్తి ప్రతి క్లబ్ నుంచి రూ.10 లక్షలు తీసుకుంటున్నాడని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒక్కో బ్రాందీ షాపు నుంచి నెలకు రూ.4.5 లక్షలు తీసుకుంటున్నారని అనుకుంటున్నారు' అని గ్రంధి వెల్లడించారు. డీఎస్పీ జయసూర్య విషయంలో రఘురామకృష్ణరాజు చెప్పింది కరెక్ట్ అని గ్రంధి అన్నారు. అసలు దొంగ ఎవరనేది తెలుసుకోవడానికి పవన్ కళ్యాణ్ కు ఒక్క నిముషం కూడా పట్టదన్న గ్రంధి.. పేకాట విషయంలో చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకున్నందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాని తెలిపారు.

# మొంథా తుపాన్.. అధికార యంత్రాంగం అప్రమత్తం

### సీఎం చంద్రబాబు



**అమరావతి, అక్టోబర్ 26(నినాదం) :** మొంథా తుపాన్ ప్రభావం ఆంధ్రప్రదేశ్ పై ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలతోపాటు ఉన్నతాధికారులందరూ అన్ని శాఖల సమన్వయంతో పనిచేసేలా సన్నద్ధం చేశామని చెప్పారు. జిల్లాలకు అవసరమైన నిధులు అందుబాటులో ఉంచి.. ప్రత్యేక అధికారులను నియమించామని వివరించారు. విద్యుత్, తాగునీరు, రవాణా సేవలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. అలాగే వర్షం తీవ్రత, తుపాన్ ప్రభావానికి సంబంధించిన సమాచారాన్ని నేరుగా ప్రజలకు పంపడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు.అధికార యంత్రాంగానికి, ప్రభుత్వానికి సహకరించాలని ఈ సందర్భంగా ప్రజలకు సీఎం చంద్రబాబు సూచించారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి.. అక్కడ అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా సీఎం చంద్రబాబు మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం మరింత బలపడి మొంథా తుఫాన్‌గా మారే అవకాశం ఉందని అమరావతిలోని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ తుఫాన్ కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఈ తుఫాన్ ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని.. అలాగే బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది. తుపాన్ కారణంగా సహాయక చర్యలు చేపట్టేందుకు జిల్లాలకు ప్రత్యేక అధికారులను ఇప్పటికే ప్రభుత్వం నియమించింది. ఇక అక్టోబర్ 30వ తేదీ వరకు ప్రభుత్వ ఉద్యోగులు సెలవులను రద్దు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు. తుపాన్ కారణంగా ఎవరికి ఎటువంటి సమస్య ఎదురైనా.. సహాయం కోసం కంట్రోల్ రూమ్‌లను సంప్రదించాలని ప్రజలకు ప్రభుత్వం సూచించింది. మూడు రోజుల వరకు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని తీర ప్రాంత ప్రజలను ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేశారు.

**కార్తీక మాసం.. సముద్ర స్నానం..**

కార్తీక మాసం నేపథ్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో సముద్ర స్నానాలు ఆచరిస్తారు. ఈ తుపాన్ ప్రభావం కారణంగా.. సముద్రంలో అలల తీవ్రత అధికంగా ఉంటుంది. దాంతో ప్రమాదం పొంచి ఉందని.. సముద్ర స్నానాలు చేయవద్దని ప్రజలకు ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా
VETAPALEM
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 27.01.2026 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

Muthoot Finance Ltd
Ground Floor, D.No.10-103,
Beside Chenna Kesava Temple,
Vetapalem, Prakasam District,
Andhra Pradesh State, Pin - 523187.
Phone No - 08594247555,
09188903368, 08138911891.
Email id : mgvet2131@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

# ఏపీకి పొంచి ఉన్న ముప్పు.. ఈ ప్రాంత ప్రజలు జాగ్రత్త..!



**విశాఖపట్నం, అక్టోబర్ :** ఆగ్నేయ బంగాళాఖాతంలోతీవ్ర వాయుగుండం ప్రభావం ఇంకా కొనసాగుతోంది. గడిచిన ఆరుగంటల్లో గంటకు 6 కిలోమీటర్లు వేగంతో ప్రయాణిస్తోంది.పోర్ట్ బ్లేయర్ పశ్చిమ దిశకు 620 కిలోమీటర్లు, చెన్నైకు తూర్పుఆగ్నేయ దిశలో 780 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక విశాఖకుదక్షిణ ఆగ్నేయంగా 830 కిలోమీటర్ల దూరంలో ఉంది. కాకినాడకు ఆగ్నేయంగా 800 కిలోమీటర్ల దూరంలో వాయు గుండం కేంద్రీకృతమై ఉంది. కాగా, ఈ వాయుగుండం రాగల 24 గంటల్లో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ తుపాన్‌గా బలపడే అవకాశం ఉంది. అనంతరం ఈ నెల 28వ తేదీ నాటికి తీవ్ర తుపాన్‌గా బలపడే అవకాశం ఉంది. ఈ నెల 28వ తేదీన సాయంత్రం లేదా రాత్రికి కళింగపట్నం - మచిలీపట్నం మధ్య కాకినాడకి సమీపంలో తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో గరిష్ఠంగా 110 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఆదివారం నాడు రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాల కురవనున్నాయి. ఈ నేపథ్యంలోనే కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాలకు యెల్లో అలర్ట్ జారీ చేశారు వాతావరణ శాఖ అధికారులు. ఇక సోమవారం నాడు కాకినాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, నంద్యాల, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. అదే సమయంలో కర్నూలు, అనంతపురం, సత్యసాయి జిలాలకు యెల్లో అలర్ట్ జారీ చేశారు. సముద్ర తీరం వెంబడి ఆదివారం నాడు 35 నుంచి 55 కిలోమీటర్లు వేగంతో ఈదురు గాలులు వీస్తాయి. సోమవారం నాడు 45 నుంచి 55 కిలోమీటర్లు వేగంతో గాలి వీయనుంది. మంగళవారం నాడు 60 నుంచి 80 కిలోమీటర్లు వేగంతో ఈదురు గాలులు వీస్తాయి. తుపాను ప్రభావం నేపథ్యంలో రానున్న ఐదు రోజుల పాటు మత్స్యకారులు వేటకు వెళ్లవొద్దని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. రాష్ట్రంలోని అన్ని ఓడరేవుల్లో ఒకటో నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు.

# శ్రీశైలం మల్లన్న భక్తులకు గుడ్ న్యూస్.. ఫ్రీగా లడ్డూ



**నంద్యాల జిల్లా, అక్టోబర్ :** కార్తీక మాసం కావడంతో ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీశైలంకు భక్తుల తాకిడి పెరిగింది. మల్లన్నను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలంకు వెళ్తున్నారు. ఇక భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసిన అధికారులు.. భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేశారు. నవంబర్ 14న కోటి దీపోత్సవం నిర్వహణకు కూడా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదే సమయంలో మల్లన్న భక్తులకు ఆలయ పాలక మండలి ఓ గుడ్ న్యూస్ చెప్పింది. స్వామి వారి స్పర్శ దర్శన టికెట్ తీసుకున్న ప్రతి భక్తుడికి ఉచితంగా లడ్డు అందిస్తామని ఆలయ ఛైర్మన్ రమేశ్ నాయుడు తెలిపారు.

# పరకామణి వ్యవహారంలో నిందితులను వదిలిపెట్టం..

### భానుప్రకాష్ వార్నింగ్



**హైదరాబాద్, అక్టోబర్ :** పరకామణి వ్యవహారంలో నిందితులనువదిలిపెట్టమని తిరుమల తిరుపతి పాలకమండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి హెచ్చరించారు. జగన్ హయాంలో కొంతమంది రాజకీయ నేతల అండదండలు చూసుకొని వేంకటేశ్వరస్వామి సొమ్ములు కాజేశారని ఆరోపించారు. శ్రీవారికి భక్తులు కానుకగా ఇచ్చిన సొమ్మును కాజేసిన దొంగను పట్టుకోకుండా.. ఇంకొందరూ వ్యక్తులు కలిసి కాజేశారని మండిపడ్డారు. ఈ వ్యవహారంలో తనను, తన కుటుంబాన్ని టార్గెట్ చేశారని ఫైర్ అయ్యారు భానుప్రకాష్ రెడ్డి. పరకామణి వ్యవహారాన్ని ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో దొంగలను పట్టుకుంటామని హెచ్చరించారు. అయితే, పరకామణి వ్యవహారం గురించి మాట్లాడుతున్న సందర్భంలో ఆయన కన్నీరు పెట్టుకున్నారు. తాను టీటీడీలో రేపు ఉంటానో, ఉండనో తెలియదని చెప్పుకొచ్చారు. పరకామణి వ్యవహారంలో మీడియా సమావేశం పెట్టకుండా కొంతమంది తనపై విపరీతమైన ఒత్తిడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు భాను ప్రకాష్ రెడ్డి. హైదరాబాద్‌లోని తాజ్ డక్కన్‌లో తాళ్లపాక రాఘవన్ అన్నమాచార్య 12వ తరం వంశీయులు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో భానుప్రకాష్ పాల్గొని ప్రసంగించారు. పరకామణి వ్యవహారం వెనుక ఎవరు ఉన్నారో బయటపడాలని కోరారు. ఈ కేసుపై పూర్తిగా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. పరకామణి వ్యవహారంలో వాస్తవాలు భక్తులందరికీ తెలియాలని చెప్పుకొచ్చారు భాను ప్రకాష్ రెడ్డి. సోషల్ మీడియాలో తన కుటుంబాన్ని కొంతమంది టార్గెట్ చేశారని వాపోయారు. తాను టీటీడీ బోర్డు మెంబర్ అయినా.. పరకామణి వ్యవహారంలో ఇంప్లిడ్ అయ్యే అవకాశం లేదని అడ్వొకేట్ చెప్పారని పేర్కొన్నారు. తనకు బోర్డు మెంబర్ పదవి పోయినా ఫర్వాలేదని... తనకు వ్యక్తిగతంగా ఎవరిపైనా ద్వేషం లేదని స్పష్టం చేశారు. పరకామణి వ్యవహారంలో వాస్తవాలు బయటపడాలని తాను పోరాడుతున్నానని భానుప్రకాష్ రెడ్డి ఉద్ఘాటించారు.

# కర్నూలు బస్సు ప్రమాదం..

### బ్లూ మీడియాపై ప్రభుత్వం సీరియస్

**అమరావతి, అక్టోబర్ :** కర్నూలు వేమూరి ట్రావెల్స్ బస్సుప్రమాదానికి కారకుడైన బైకర్ శివశంకర్ బెల్ట్ షాపులో మద్యం తాగాడంటూవైసీపీకి అనుకూలమైన బ్లూ మీడియాతో సహా కొన్ని మీడియా, సోషల్‌మీడియాలో ప్రచారం జరిగింది. బస్సు ప్రమాదంతో ఏపీ ప్రభుత్వంపై బురదజల్లడమే పనిగా పెట్టుకుంది వైసీపీ బ్లూ మీడియా. అయితే, ఈ దుష్ప్రచారంచేస్తున్న మీడియా సంస్థలపై చంద్రబాబు సర్కార్ సీరియస్ అయింది.అవాస్తవాలతో ప్రజల్లో అపోహలు సృష్టించేలా బ్లూ మీడియా అబద్ధపు కథనాలుప్రచారం చేస్తోందని కూటమి ప్రభుత్వం ఫైర్ అయింది. పెద్ద టేకూరులోని లైసెన్స్‌పొందిన రేణుక ఎల్లమ్మ వైన్స్ నుంచి లిక్కర్ కొనుగోలు చేసినట్లు ఎక్సైజ్ శాఖఅధికారులు గుర్తించారు. రెండుసార్లు లిక్కర్ కొన్నట్లు సీసీ ఫుటేజీలో రికార్డుఅయిందని ఎక్సైజ్ శాఖ అధికారులు స్పష్టం చేశారు. రాత్రి ఏడు గంటలకోసారి...ఆ తర్వాత 8:25లకు మరోసారి మద్యం కొనుగోలు చేశారని ఎక్సైజ్ శాఖఅధికారులు క్లారిటీ ఇచ్చారు. అయితే, పెద్దటేకూరు, ఆ సమీపంలో మద్యంషాపులు మాత్రమే ఉన్నాయని.. బెల్ట్ షాపులు అసలు లేవని ఎక్సైజ్ శాఖఅధికారులు క్లారిటీ ఇచ్చారు. పెద్దటేకూరు, ఆ సమీపంలో ఉన్న మద్యం షాపులుప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే నిర్వహిస్తోన్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులుస్పష్టం చేశారు. అబద్ధపు కథనాలు ప్రసారం చేసిన బ్లూ మీడియా, తదితర వాటిపైచట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ శాఖ అధికారులు హెచ్చరించారు.కాగా, మద్యం మత్తులో బైకర్ శివశంకర్ డివైడర్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదంజరిగిందని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఆ తర్వాత రోడ్డు పై పడినబైక్‌ను వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ఢీకొట్టిందని చెప్పుకొచ్చారు.

# మొంథా తుఫాన్.. కంట్రోల్ రూమ్ నెంబర్లు ఇవే

కోస్తా జిల్లాలను మొంథా తుఫాన్ అతలాకుతలం చేయనుందని ఇప్పటికే రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈ తుఫాన్ కారణంగా సముద్రం అల్లకల్లోలంగా మారనుందని.. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ల వద్దని హెచ్చరించింది. అవసరం అయితేనే తప్ప బయటకు రావద్దని ప్రజలకు సూచించింది. అలాగే విపత్తుల నిర్వహణ సంస్థ స్టేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 112, 1070, 1800 425 0101 ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం.. గడిచిన 6 గంటల్లో గంటకు 5 కి. మీ వేగంతో కదులుతొందని తెలిపారు. మరో 12 గంటల్లో నైరుతి, పశ్చిమ - మధ్య బంగాళాఖాతంలో ఇది తుఫానుగా బలపడుతుందని చెప్పారు. మంగళవారం ఉదయానికి ఇది తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుతానికి చెన్నైకి 770 కి. మీ, విశాఖపట్నానికి 820 కి. మీ, కాకినాడకి 810 కి. మీ దూరంలో కేంద్రీకృతమైందని పేర్కొన్నారు. రేపు అంటే సోమవారం కాకినాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, తూర్పు గోదావరి జిల్లాలతోపాటు ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, నంద్యాల, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వివరించారు. ఎల్లుండి నుంచి అంటే.. మంగళవారం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఈ వర్ష ప్రభావంతో.. బలమైన ఈదురుగాలులు వీస్తాయని పేర్కొన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని.. ఇంట్లోనే సురక్షితంగా ఉండాలంటూ ప్రజలకు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.

# మొంథా తుపాను నేపథ్యంలో స్కూల్స్ బంద్



**విశాఖపట్నం, అనకాపల్లి, పశ్చిమగోదావరి, అక్టోబర్ :** మొంథా తుపాను నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో పాఠశాలల మూసివేయాలని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సీఎం ఆదేశాలతో ఆయా జిల్లాల కలెక్టర్లు అలర్ట్ అయ్యారు. వెంటనే విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో పాఠశాలలను మూసివేయనున్నారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో విశాఖపట్నం జిల్లాలో ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కాలేజీలకు, అంగన్‌వాడీలకు ఈ నెల 27, 28 తేదీల్లో సెలవులు ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

**అనకాపల్లి జిల్లాలో స్కూల్స్ బంద్...**

మొంథా తుపాను ప్రభావం దృష్ట్యా అనకాపల్లి జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థలకు అక్టోబరు 27, 28, 29 మూడు రోజుల పాటు సెలవులు ప్రకటించారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఓ ప్రకటన విడుదల చేశారు. భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా విద్యా సంస్థలను తెరిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ హెచ్చరించారు.

**తూర్పుగోదావరి జిల్లాలో విద్యాసంస్థలకు సెలవులు..**

తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తం అయ్యారు. ఈనెల 27, 28వ తేదీల్లో తూర్పుగోదావరి జిల్లాలో విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించారు. కలెక్టరేట్, రెవెన్యూశాఖ కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే, విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మరో పది రోజుల్లో వరిపంట చేతికి వచ్చే సమయంలో తుపాను హెచ్చరికలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో ఈదురుగాలులకు వరిపంట నేలకొరుగుతోందని అన్నదాతలు వాపోతున్నారు. వరి దుబ్బులు నీటమునగటంతో పంట నష్టపోయామని రైతులు ఆవేదన చెందుతున్నారు.

**ప్రయాణాలు చేయొద్దు: కలెక్టర్ చదలవాడ నాగరాణి**

మరోవైపు.. పశ్చిమగోదావరి జిల్లాలోని తీరప్రాంతాల్లో మొంథా తుపాను ప్రభావం ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలకు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పలు సూచనలు చేశారు. ఈ మేరకు కలెక్టర్ చదలవాడ నాగరాణి ఓ ప్రకటన విడుదల చేశారు. తుపాను పరిస్థితుల దృష్ట్యా ఈనెల 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు అత్యవసరమైతే తప్పా ప్రయాణాలు చేయొద్దని సూచించారు. ముఖ్యంగా సముద్రతీర ప్రాంతాల్లో ప్రజలు తిరగవద్దని దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే బీచ్‌లు, పర్యాటక రీక్రియేషన్ సంబంధిత కార్యకలాపాలను నిలిపివేసినట్లు గుర్తుచేశారు. విద్యుత్ ఉద్యోగులు అంతా మార్గనిర్దేశం చేశారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్ సమస్యలు తలెత్తితే వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆజ్ఞాపించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులంతా అందుబాటులో ఉండాలని సూచించారు. కిందపడిన కరెంట్ వైర్లు, స్తంభాలతో ప్రజలు జాగ్రత్త వహించాలని దిశానిర్దేశం చేశారు. రేపు(సోమవారం) నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)ని రద్దు చేస్తున్నట్లు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం అక్రమ ప్రాజెక్టులు నిర్మిస్తుంది

### ఏబీ వెంకటేశ్వరరావు



**కడప, అక్టోబర్ :** తెలంగాణప్రభుత్వం అక్రమ ప్రాజెక్టుల నిర్మాణానికిప్రయత్నిస్తుందని మాజీ ఐపీఎస్ అధికారి ఏబీవెంకటేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ సర్కార్ తీసుకువచ్చిన జీవో-32పైఏపీ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదనిప్రశ్నించారు. ఆల్మట్టి డ్యాం ఎత్తుతో కృష్ణానదిజలాల్లో 130 టీఎంసీలని ఏపీ నష్టపోతుందనివాపోయారు. నదీజలాల ట్రిబ్యునల్ చట్టానికివిరుద్ధంగా తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తుందని.. అయినా ఏపీ ప్రభుత్వం ఎందుకు సుప్రీంకోర్టుకు వెళ్లడం లేదని నిలదీశారు. తెలంగాణ అక్రమ ప్రాజెక్టుల నిర్మాణంతో రాయలసీమ ఎక్కువగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఏబీ వెంకటేశ్వరరావు.

**రాయలసీమకు నీటి వనరులు తక్కువ..**

రాయలసీమకు గ్రావిటీతో నీళ్లు వచ్చే ప్రాజెక్టులు ఉన్నాయని వివరించారు. కడపలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. భౌగోళిక పరిస్థితుల కారణంగా రాయలసీమకు నీటి వనరులు తక్కువ అని చెప్పుకొచ్చారు. రాయలసీమ సముద్ర మట్టానికి ఎత్తులో ఉండటంతో వర్షాలు తక్కువగా పడతాయని వివరించారు. కొన్ని పంటలకు అనువైన ప్రాంతమని..రాయలసీమకు దీర్ఘకాలికంగా నీటి సమస్యను పరిష్కరించేందుకు ఎవరో ఒకరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు ఏబీ వెంకటేశ్వరరావు.

**పార్టీలు రైతుల బాగోగుల కోసం కృషి చేయాలి..**

పార్టీలు ఓట్ల కోసం కాదని.. రైతుల బాగోగుల కోసం కృషి చేయాలని కోరారు. ప్రభుత్వాలు దయాదాక్షిణ్యాలతో కాదని.. బాధ్యతతో మెలగాలని సూచించారు. 35 ఏళ్ల క్రితం ట్రైనీ ఐపీఎస్‌గా తాను కడపలో పని చేశానని గుర్తుచేశారు.. నాటికి, నేటికి వ్యవసాయంలో పెద్దగా మార్పు లేదని చెప్పుకొచ్చారు. రాయలసీమకు నీళ్లు ఇవ్వగలిగితే మంచి పంటలు పండించే అవకాశం ఉందని ఉద్ఘాటించారు. రాయలసీమ కోసం శివరామకృష్ణ మంచి ప్రాజెక్టులు డిజైన్ చేశారని ప్రశంసించారు. గాలేరు - నగరి ప్రాజెక్టు రాయలసీమ రూపురేఖలు మార్చే ప్రాజెక్టు అని నొక్కిచెప్పారు. 2004లో రాయలసీమకు జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టుల నిర్మాణంలో కదలిక తెచ్చారని గుర్తుచేశారు. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు వాటిని వదిలేశాయని ఏబీ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

**బనకచర్ల ప్రాజెక్టుతో నష్టపోతాం: ఏబీ వెంకటేశ్వరరావు**

'బనకచర్ల, పోలవరం ప్రాజెక్టులని మనకు గుదిబండలా అంటగడుతున్నారు. బనకచర్ల ప్రాజెక్టుతో నష్టపోతామని తెలంగాణ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారని.. అసలు బనకచర్లతో తెలంగాణ కంటే ఏపీకే ఎక్కువ నష్టం. కడప జిల్లా ప్రాజెక్టుల్లో నీరు ఉన్నా పంట కాల్వలు లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారు. గాలేరు - నగరి ప్రాజెక్టుకు ఫారెస్ట్ అనుమతులతో ఆలస్యం అంటూ సాకులు చెబుతున్నారు. ఫారెస్ట్ అనుమతుల కోసం రూ.25 కోట్లు ఖర్చు చేయలేకపోతున్నారు. రాయలసీమలో ప్రాజెక్టుల కోసం ఎవరూ పోరాటం చేసినా నేను ముందుంటా. నీళ్లు రాని ప్రాజెక్టులకు ఎన్నిసార్లు శంకుస్థాపనలు చేస్తారు. ఎన్నిసార్లు జలహారతులు ఇస్తారు.. సిగ్గు అనిపించడం లేదా. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత జిల్లాలో ప్రాజెక్టులను పూర్తి చేయకపోవడం వింతగా ఉంది' అని ఏబీ వెంకటేశ్వరరావు విమర్శలు చేశారు.

# శవాల మీద రాజకీయం చేస్తున్న వైసీపీ: ఎంపీ శబరి



**అమరావతి, అక్టోబర్ :** కర్నూలు బస్ ప్రమాద ఘటనపై వైసీపీ అనుసరిస్తున్న వైఖరిపై నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి మండిపడ్డారు. ఆదివారం అమరావతిలో ఎంపీ శబరి విలేకరర్లతో మాట్లాడుతూ.. ఈ ప్రమాద ఘటనపై అందరూ బాధలో ఉంటే.. వైసీపీ, సాక్షి మీడియా మాత్రం శవాల మీద రాజకీయం చేస్తుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శవాల మీద వాలే రాబందుల మాదిరిగా వైసీపీ, సాక్షి మీడియా వ్యవహరిస్తోందని విమర్శించారు. సత్యమే జయతే అనే పేరు పెట్టుకుని అసత్య కథనాలు పుట్టిస్తున్నారని పేర్కొన్నారు. కల్తీ మద్యం తాగిన బైకర్ వల్లే బస్సు ప్రమాదం జరిగిందంటూ అసత్య కథనాలు పుట్టించారని సదరు మీడియా ఛానల్‌పై ఆమె నిప్పులు చెరిగారు. మహిళ అయిన వైఎస్ భారతీ నడుపుతున్న సాక్షి మీడియాలో అవాస్తవాలే వస్తున్నాయని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రాజకీయంగా లబ్ధి పొందాలనే దురుద్దేశ్యంతోనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని స్పష్టం చేశారు. గతంలో అలా చేయడం వల్లే వైసీపీకి 11 సీట్లు వచ్చాయని గుర్తు చేశారు. ఇంకా ఇలాగే అసత్య ప్రచారాలు కొనసాగిస్తే.. ఆ పార్టీకి ఒక్క సీటు కూడా రాదని ఎంపీ శబరి జోస్యం చెప్పారు. లైసెన్స్‌డ్ వైన్ షాప్ నుంచి బైకర్ మద్యం కొనుగోలు చేసినట్లు విచారణలో తేలిందని ఎంపీ వివరించారు. ఇంకా బస్సు ప్రమాద ఘటన బాధ నుంచి తేరుకోక ముందే శవ రాజకీయాలు చేయడం ఎందుకు..? అని వైసీపీతోపాటు ఆ పార్టీ అనుబంధ మీడియాను ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి సూటిగా ప్రశ్నించారు. ఇలాంటి బాధాకర సంఘటనల నుంచి కూడా రాజకీయం చేసే స్థాయికి జగన్‌తోపాటు ఆయన కుటుంబం సైతం దిగజారిపోయిందన్నారు. విలువ లేని రాజకీయం చేయడం సరికాదంటూ ఆ పార్టీ నేతలకు ఎంపీ బైరెడ్డి శబరి హితవు పలికారు.

# మొంథా తుపాన్.. జిల్లా అధికారులకు కీలక ఆదేశాలు : హోం మంత్రి



**అమరావతి, అక్టోబర్ :** మొంథా తుపాన్ కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని.. ఈ నేపథ్యంలో ప్రత్యేక దృష్టి సారించాలని వివిధ జిల్లాల ఉన్నతాధికారులకు రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఆదివారం అమరావతిలో అనకాపల్లి, కాకినాడ, కోనసీమ జిల్లా కలెక్టర్లు, స్పెషల్ ఆఫీసర్లు, ఎస్పీలతో హోం మంత్రి అనిత వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆమె కీలక సూచనలు చేశారు. 100 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలుల ప్రభావంతో చెట్లు, పోల్స్ పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడవచ్చునన్నారు. ఆ క్రమంలో పునరుద్ధరణకు ముందుగానే ట్రాన్స్‌ఫార్మర్స్, పోల్స్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అలాగే జేసీబీలు, జనరేటర్స్ సైతం రెడీగా ఉంచాలన్నారు. అయితే వివిధ ప్రాంతాల్లోని భారీ హోర్డింగ్స్‌ను వెంటనే తొలగించాలని పేర్కొన్నారు. డెలివరీ తేదీ దగ్గరలో ఉన్న గర్భిణీల కుటుంబాలతో సైతం మాట్లాడుతూ ఉండాలని సూచించారు. వారికి మెడికల్ ఎమర్జెన్సీ కోసం అంబులెన్సులను సైతం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇక కాకినాడ జిల్లాలోని 6 మండలాలపై ఈ తుపాన్ ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందన్నారు. ఈ జిల్లాలో అత్యధిక రిలీఫ్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు. రోడ్డు బ్లాక్ అయితే డైవర్షన్స్‌కు ముందే మ్యాప్‌ను సిద్ధం చేసుకోవాలని సూచించారు. జిల్లా, మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్లు ప్రతి ఒక్కరికి చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లోని వారికి పరిశుభ్రమైన ఆహారం అందించాలన్నారు. నిత్యవసర వస్తువులు, మెడిసిన్, శానిటేషన్ మెటీరియల్ తదితర వస్తువులు రిలీఫ్ కేంద్రాల్లో ఉండే వారికి అందుబాటులో ఉంచాలని చెప్పారు. అవసరం అయితే వారిని తరలింపునకు ట్రాక్టర్, జేసీబీ, బస్సు, ఇతర వాహనాలను సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు. సముద్ర తీర ప్రాంత గ్రామాల వారిని ముందుగానే ఒప్పించి రిలీఫ్ కేంద్రాలకు తరలించాలని అధికారులకు హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

TARAJYOTHI TELUGU DAILY
తారాజ్యోతి
తెలుగుదిన పత్రిక
చీఫ్ ఎడిటర్ : డాక్టర్ జె.బి.ఎల్
సోమవారం 27.10.2025

## షుగర్ లెవల్స్‌ను అద్భుతంగా తగ్గించే
# ఆయుర్వేద చిట్కాలు




టైప్ 2 దయాబెటిస్ సమస్య ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. ప్రస్తుతం చాలా మందికి టైప్ 2 దయాబెటిస్ వస్తోంది. ఒకప్పుడు కేవలం వయస్సు మీద పడిన వారికి మాత్రమే షుగర్ వచ్చేది. కానీ ప్రస్తుతం యుక్త వయస్సులో ఉన్నవారు కూడా ఈ వ్యాధి బారిన పడుతున్నారు.

**ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అధికంగా బరువు ఉండడం, శారీరక శ్రమ చేయకపోవడం, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక సమస్యలు ఉండడం, రోజూ గంటల తరబడి ఒకే చోట కూర్చుని పనిచేయడం, వేళకు భోజనం చేయకపోవడం, ఆహారం అతిగా తినడం, నిద్రలేమి వంటి అనేక కారణాల వల్ల టైప్ 2 దయాబెటిస్ వస్తోంది. ఈ వ్యాధి వచ్చిన వారు డాక్టర్ సూచన మేరకు క్రమం తప్పకుండా మందులను వాడాల్సి ఉంటుంది. అలాగే సరైన జీవనశైలిని పాటించాలి. దీంతో షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. అయితే టైప్ 2 దయాబెటిస్ ఉన్నవారికి పలు ఆయుర్వేద చిట్కాలు కూడా ఎంతగానో పనిచేస్తాయి.**

**కాకరకాయ, దాల్చిన చెక్క...**

టైప్ 2 దయాబెటిస్ ఉన్నవారు కాకరకాయను రోజూ తినాల్సి ఉంటుంది. షుగర్ లెవల్స్‌ను కంట్రోల్ చేయడంలో కాకరకాయ అద్భుతంగా పనిచేస్తుంది. అయితే దీన్ని రోజూ తినాలంటే ఇబ్బందిగా ఉంటుంది. కనుక దీన్ని జ్యూస్ లేదా ట్యాబ్లెట్లు, పొడి రూపంలో తీసుకోవచ్చు. ఇలా తీసుకున్నా కూడా మేలు జరుగుతుంది. కాకరకాయ జ్యూస్ అయితే రోజూ ఉదయం, సాయంత్రం భోజనానికి 30 నిమిషాల ముందు 30 ఎంఎల్ మోతాదులో తాగాల్సి ఉంటుంది. కాకర కాయ ట్యాబ్లెట్లను ఆయుర్వేద వైద్యుల సూచన మేరకు రోజూ ఉదయం, సాయంత్రం భోజనానికి ముందు 1 లేదా 2 వేసుకోవచ్చు. లేదా కాకరకాయ పొడిని నీటిలో కలిపి కూగా తాగవచ్చు. ఇలా ఈ చిట్కాను పాటిస్తుంటే షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. అలాగే వంటల్లో వాడే దాల్చిన చెక్కను తింటున్నా కూడా షుగర్‌ను కంట్రోల్ చేయవచ్చు. ఇందుకు గాను దాల్చిన చెక్క వేసి మరిగించిన నీళ్లను రోజూ తాగాలి. లేదా దాల్చిన చెక్క పొడిని కూడా ఆహారాలపై చల్లి తినవచ్చు. ఇలా చేస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది.

**మెంతులు, ఉసిరికాయ..**

షుగర్‌ను తగ్గించడంలో మెంతులు కూడా బాగానే పనిచేస్తాయి. నిత్యం ఉదయాన్నే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో 1 టీస్పూన్ మెంతుల పొడిని కలుపుకుని తాగితే దయాబెటిస్ తగ్గుతుంది. లేదా 1 టేబుల్ స్పూన్ మెంతులను రాత్రంతా నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయాన్నే వాటిని తినాలి. అనంతరం వాటిని నానబెట్టిన నీటిని తాగాలి. ఇలా రోజూ చేస్తున్నా కూడా షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. అదేవిధంగా నిత్యం ఉదయాన్నే పరగడుపునే 30 ఎంఎల్ మోతాదులో ఉసిరికాయ రసం తాగాలి. లేదా పూటకు రెండు లేదా మూడు ఉసిరికాయలను అలాగే తినవచ్చు. ఉసిరికాయల నుంచి తీసిన పదార్థాలతో చేసిన ట్యాబ్లెట్లు కూడా అందుబాటులో ఉన్నాయి. వాటిని కూడా డాక్టర్ సూచన మేరకు వాడుకోవచ్చు. దీని వల్ల షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు.

**తిప్పతీగ, రాగి నీళ్లు...**

షుగర్‌ను తగ్గించేందుకు తిప్పతీగ కూడా అద్భుతంగా పనిచేస్తుంది. ఈ మొక్క మన చుట్టూ పరిసరాల్లో పెరుగుతుంది. ఈ మొక్క ఆకుల నుంచి రసం తీసి తాగుతుంటే ఉపయోగం ఉంటుంది. తిప్పతీగ రసం మనకు మార్కెట్‌లో మందుల షాపుల్లోనూ లభిస్తుంది. తిప్పతీగ రసం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అలాగే రాగి పాత్రలో నిల్వ ఉంచిన నీళ్లను రోజూ తాగడం వల్ల కూడా షుగర్‌ను తగ్గించుకోవచ్చు. రాత్రంతా రాగి పాత్రలో నిల్వ ఉంచిన నీళ్లను ఒక గ్లాస్ మోతాదులో మరుసటి రోజు ఉదయం పరగడుపునే తాగుతుండాలి. ఇలా రోజూ చేస్తుంటే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. ఈ విధంగా ఆయా ఆయుర్వేద చిట్కాలను రోజూ పాటిస్తుంటే టైప్ 2 దయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. దయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది.

## ఎవరెవరికి ఎంత
# జింక్ అవసరం




*మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే అవసరం అయ్యే అనేక పోషకాల్లో జింక్ కూడా ఒకటి అనే విషయం అందరికీ తెలిసిందే. జింక్ మినరల్స్ జాబితాకు చెందుతుంది. ఇది మన శరీరంలో అనేక జీవక్రియలు సరిగ్గా నిర్వహించేందుకు సహాయం చేస్తుంది. జింక్ మనకు అనేక రకాల ఆహారాల ద్వారా లభిస్తుంది. వృక్ష సంబంధ లేదా జంతు సంబంధ ఆహారాలు వేటిని తీసుకున్నా సరే జింక్‌ను పొందవచ్చు. జింక్ వల్ల మన శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అలాగే జింక్ వల్ల చర్మం సురక్షితంగా మారి ఆరోగ్యంగా ఉంటుంది. గాయాలు, పుండ్లు త్వరగా మానాలంటే కూడా జింక్ అవసరం అవుతుంది. జింక్ ఉన్న ఆహారాలను తీసుకుంటే వాపులు సైతం తగ్గిపోతాయి. ఇలా జింక్ మనకు అనేక రకాలుగా ఉపయోగపడుతుంది.*

**వీటిని తీసుకోవాలి..** తృణ ధాన్యాలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే ఫైబర్ అధికంగా లభిస్తుంది. అలాగే జింక్ ను కూడా వీటి ద్వారా పొందవచ్చు. గోధుమలు, బ్రౌన్ రైస్, కినోవా, ఓట్స్ వంటి ఆహారాలను రోజూ తింటుంటే జింక్ సులభంగా లభిస్తుంది. అలాగే పాలు లేదా పాల ఉత్పత్తులను తీసుకోవడం వల్ల కూడా దీన్ని పొందవచ్చు. పాలు, చీజ్, పెరుగు, నెయ్యి తీసుకుంటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. వీటి ద్వారా కేవలం జింక్ మాత్రమే కాకుండా క్యాల్షియంను కూడా పొందవచ్చు. ఇది ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే బాదంపప్పు, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా, పల్లీలు, అవిసె గింజలు, గుమ్మడి విత్తనాలు, నువ్వులు, చియా సీడ్స్, పొద్దు తిరుగుడు విత్తనాలను తినడం వల్ల కూడా జింక్ సమృద్ధిగా లభిస్తుంది. ఈ గింజలు లేదా విత్తనాలను రోజూ గుప్పెడు మోతాదులో తీసుకుని నీటిలో నానబెట్టి తింటుంటే ఉపయోగం ఉంటుంది. అదేవిధంగా ఆలుగడ్డలు, బీన్స్, బ్రోకలీ, పుట్ట గొడుగులు, వెల్లుల్లి, ఉల్లిపాయలను రోజూ తింటున్నా కూడా జింక్‌ను పొందవచ్చు.

**జింక్ లోపిస్తే కనిపించే లక్షణాలు..** ఇక మన శరీరంలో జింక్ లోపం ఉంటే పలు లక్షణాలు కనిపిస్తాయి. ఉన్నట్లుండి సడెన్‌గా బరువు తగ్గుతారు. గాయాలు, పుండ్లు మానడం ఆలస్యం అవుతుంది. అప్రమత్తంగా ఉండలేకపోతుంటారు. బద్ధకంగా అనిపిస్తుంది. రుచి, వాసన చూసే శక్తిని కోల్పోతారు. విరేచనాలు అవుతుంటాయి. ఆకలిగా ఉండు. ఆహారం తినాలనిపించదు. చర్మంపై ఉండే రంధ్రాలు తెరుచుకుని చర్మం అంద విహీనంగా కనిపిస్తుంది. ఇలా జింక్ లోపం ఉంటే మన శరీరం మనకు ఆయా లక్షణాలను, సంకేతాలను తెలియజేస్తుంది. జింక్ లోపం ఉన్నవారు సాధారణంగా ఆయా ఆహారాలను తీసుకుంటే ఈ లోపం నుంచి సులభంగా బయట పడవచ్చు. అలాగే వైద్యులు పరీక్షలు చేసి మందులను సైతం ఇస్తారు. వాటిని కూడా క్రమం తప్పకుండా వాడుతున్నా ఉపయోగం ఉంటుంది.

**ఎవరెవరికి ఎంత జింక్ అవసరం..** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రకారం పురుషులకు రోజుకు 11 మిల్లీగ్రాముల వరకు జింక్ అవసరం అవుతుంది. అదే స్త్రీలకు అయితే రోజుకు 8 మిల్లీగ్రాముల వరకు జింక్ కావల్సి ఉంటుంది. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు రోజుకు 12 మిల్లీగ్రాముల వరకు జింక్ లభించేలా చూసుకోవాలి. జింక్ లోపిస్తే సాధారణంగా ఆహారాలను తీసుకుంటుంటే సరిపోతుంది. కానీ వైద్య చికిత్స ద్వారా ఈ లోపాన్ని అధిగమిస్తే మేలు జరుగుతుంది. దీని వల్ల మళ్లీ ఈ లోపం రాకుండా చూసుకోవచ్చు. అయితే సమతుల ఆహారాన్ని రోజూ తీసుకుంటే జింక్ మాత్రమే కాదు, అసలు పోషకాహార లోపమే రాకుండా చూసుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

# శరీరానికి మసాజ్ చేసేందుకు ఏ నూనెలను వాడాలి..?



ఆయుర్వేదంలో అనేక చికిత్సా పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో మసాజ్ చేయడం కూడా ఒకటి. నిర్దిష్టమైన నూనెను వాడి మసాజ్ చేస్తారు. తరువాత స్టీమ్ బాత్ చేయిస్తారు. ఇలా ఆయుర్వేదంలో రకరకాల మసాజ్ థెరపీలు ఉంటాయి. అయితే ఇవే కాకుండా సాధారణంగా ఎవరైనా సరే వారంలో ఒక రోజు శరీరానికి ఏదైనా నూనెతో మసాజ్ చేసి తలస్నానం చేస్తే ఎన్నో ఉపయోగాలు ఉంటాయని ఆయుర్వేదం చెబుతోంది. శరీరానికి మసాజ్ చేయడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. అందులో భాగంగానే చాలా మంది మసాజ్‌లను కూడా చేయించుకుంటుంటారు. అయితే మసాజ్ కోసం ఏ నూనెను వాడాలి, ఏ నూనెను వాడి మసాజ్ చేస్తే ఎలాంటి లాభాలు కలుగుతాయి అన్న విషయాలపై చాలా మందికి సందేహాలు ఉంటాయి. వీటి గురించి ఆయుర్వేద వైద్యులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఆలివ్ ఆయిల్, నువ్వుల నూనె..** శరీరానికి మసాజ్ చేసేందుకు ఏ నూనె పడితే అది పనికి రాదు. అందుకు కొన్ని నిర్దిష్టమైన ఆయిల్స్‌ను మాత్రమే ఉపయోగించాలి. అలాంటి నూనెల్లో ఆలివ్ ఆయిల్ చాలా ముఖ్యమైనది. శరీరానికి తేలికపాటి మసాజ్ చేసేందుకు అయితే ఆలివ్ ఆయిల్ చక్కగా పనిచేస్తుంది. ఈ నూనెను శరీరం చాలా సులభంగా శోషించుకుంటుంది. దీని వల్ల కండరాలు రిలాక్స్ అయి నొప్పులు తగ్గుతాయి. శరీరానికి తేమ లభిస్తుంది. పొడిదనం తగ్గుతుంది. రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఈ నూనెతో తరచూ మసాజ్ చేసుకుంటుంటే చర్మం ఆరోగ్యంగా సురక్షితంగా ఉంటుంది. అలాగే మసాజ్ కోసం ఉపయోగించాల్సిన నూనెల్లో నువ్వుల నూనె కూడా ముఖ్యమైనది. నువ్వుల నూనెతో మసాజ్ చేయడం వల్ల ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. యాక్టివ్‌గా ఉంటారు. అలాగే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.

**కొబ్బరినూనె, బాదం నూనె..** శరీరానికి మసాజ్ చేసేందుకు గాను కొబ్బరినూనెను కూడా వాడవచ్చు. ఇది చర్మానికి కావల్సిన తేమను అందిస్తుంది. పొడిదనాన్ని తగ్గిస్తుంది. దీంతో చర్మం సురక్షితంగా మారి ఆరోగ్యంగా ఉంటుంది. కొబ్బరినూనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి చర్మ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. కనుక చర్మ సమస్యలు ఉన్నవారు ఈ నూనెను ఉపయోగిస్తుంటే మేలు జరుగుతుంది. అలాగే మసాజ్ కోసం బాదంనూనెను కూడా వాడుకోవచ్చు. ఇది కూడా మనకు లాభాలను అందిస్తుంది. బాదం ఆయిల్‌ను కూడా శరీరం త్వరగా శోషించుకుంటుంది. దీని వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. ఈ నూనెలో ఉండే యాంటీ ఫంగల్ గుణాలు చర్మ సమస్యలను తగ్గిస్తాయి. తామర, గజ్జి వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు.

**ఆవనూనె..** శరీరానికి ఆవనూనెతోనూ మసాజ్ చేయవచ్చు. ఇది ఇతర నూనెలతో పోలిస్తే కాస్త జిడ్డు ఎక్కువగా ఉంటుంది. కానీ అనేక లాభాలను అందిస్తుంది. ఈ నూనెతో మసాజ్ చేసుకోవడం వల్ల కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే చర్మం పొడిబారకుండా ఉంటుంది. చర్మానికి కావల్సిన తేమ లభిస్తుంది. పొడి చర్మం ఉన్నవారికి ఈ నూనె ఎంతో మేలు చేస్తుంది. దీని వల్ల చర్మ క్యాన్సర్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. అయితే ఈ నూనెలలో ఏ నూనెతో మసాజ్ చేసుకున్నా సరే ఉదయం చేసుకుంటే మంచిది. అలాగే మసాజ్ చేసిన తరువాత కనీసం 30 నిమిషాలు వేచి ఉండి అనంతరం స్నానం చేయాలి. దీని వల్ల చర్మంలోకి నూనె సరిగ్గా శోషించుకోబడుతుంది. అలాగే మసాజ్ చేసేటప్పుడు సున్నితంగా చేయాల్సి ఉంటుంది. నిపుణులతో చేయించుకుంటే ఇంకా ఎంతో ఫలితం ఉంటుంది.

## మార్కెట్

### జీవనకాల గరిష్ఠానికి చేరువలో విదేశీ మారకపు నిల్వలు




మన విదేశీ మారకపు నిల్వలు మరోసారి పెరిగాయి. అక్టోబర్ 17తో ముగిసిన వారంలో 4.5 బిలియన్ డాలర్లు పెరిగి 702.280 బిలియన్ డాలర్లకు చేరాయి. ముఖ్యంగా బంగారు నిల్వల పెరుగుదల కారణంగా ఈ వృద్ధి చోటుచేసుకుందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలిపింది. 2024 సెప్టెంబరు చివర్లో నమోదైన 704.885 బిలియన్ డాలర్ల విదేశీ మారకపు నిల్వలే ఇప్పటివరకు జీవనకాల గరిష్ఠంగా ఉండగా.. ఇప్పుడు నమోదైన నిల్వలు వాటికి చేరువలో ఉన్నాయి. ఆర్‌బీఐ విడుదల చేసిన వివరాల ప్రకారం.. సమీక్షిస్తున్న వారంలో విదేశీ కరెన్సీ ఆస్తులు 1.692 బిలియన్ డాలర్లు తగ్గి 570.411 బిలియన్ డాలర్లకు చేరాయి. పసిడి నిల్వలు 6.181 బిలియన్ డాలర్లు పెరిగి 1.8.546 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. గత కొంతకాలంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితులు పెరగడంతో సురక్షిత ఆస్తిగా భావించే బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయని ఆర్బీఐ పేర్కొంది.

### వారానికి 26,495 విమాన సర్వీసులు

నేటి నుంచి ప్రారంభమయ్యే శీతాకాల షెడ్యూల్‌లో వారానికి 26,495 విమాన సర్వీసులు నిర్వహించేందుకు సంస్థలు సిద్ధమయ్యాయి. మొత్తం 126 విమానాశ్రయాలకు ఈ సర్వీసులు రాకపోకలు సాగిస్తాయి. మార్చి 28 వరకు ఈ షెడ్యూల్ నడుస్తుందని పౌర విమానయాన శాఖ తెలిపింది. కొత్త షెడ్యూల్ సర్వీసుల సంఖ్య ప్రస్తుత వేసవి షెడ్యూల్‌తో పోలిస్తే 3.46%, గతేడాది శీతాకాల షెడ్యూల్‌తో పోలిస్తే 6% అధికం. ప్రస్తుత వేసవి షెడ్యూల్‌లో 129 విమానాశ్రయాల నుంచి 25,610 సర్వీసులు వారానికి నడుస్తున్నాయి. దేశీయ విమానయాన సంస్థల్లో ఎయిరిండియా, అలయన్స్ ఎయిర్, ఫ్లైబిగ్ మినహా మిగిలిన సంస్థలన్నీ, గతేడాది శీతాకాల షెడ్యూల్ కంటే అధిక సర్వీసులు నిర్వహించనున్నాయి. ఈసారి అమరావతి, హిస్సార్, పూర్ణియా, రూప్సి విమానాశ్రయాల నుంచి కొత్తగా సర్వీసులు నడవనున్నాయి.



# అవగాహనతోనే రొమ్ము క్యాన్సర్‌ను జయించగలం

**యశోద హాస్పిటల్స్–హైటెక్ సిటీ సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్. రాజేష్ గౌడ్ రచించిన "పింక్ పవర్" రొమ్ము క్యాన్సర్ అవగాహన పుస్తకాన్ని ఆవిష్కరించిన "తెలంగాణ మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ప్రముఖ సినీ నటి కుమారి శ్రీలీల**




**హైదరాబాద్, :** భారతదేశంలో రోజురోజుకీరొమ్ము క్యాన్సర్ కేసులు పెరుగుతూనే ఉన్నాయి. మనదేశంలో రొమ్ము క్యాన్సర్ చికిత్సలో అద్భుతమైన పురోగతిఉన్నప్పటికీ, సరైన సమయంలో గుర్తించకపోవడం వల్లమనుగడ రేట్లు ఇప్పటికీ అభివృద్ధి చెందిన దేశాల కంటేవెనుకబడి ఉన్నాయి. దీనికి ప్రధాన కారణం సరైనఅవగాహన లేకపోవడం మరియు రొమ్ము క్యాన్సర్ఆలస్యంగా నిర్ధారణ జరగడం. దురదృష్టవశాత్తు, మనదేశంలో చాలా మంది మహిళలు ఇప్పటికీ ముందుకువచ్చి తమ సమస్యలను వ్యక్తపరచడానికి వెనుకాడతారు. ఆంకాలజీ క్యాన్సర్ చికిత్సా వైద్య రంగంలో దశాబ్దానికిపైగా అనుభవం ఉన్న యశోద హాస్పిటల్స్–హైటెక్ సిటీసీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ అయినడాక్టర్. రాజేష్ గౌడ్, రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్, ముందస్తుహెచ్చరిక సంకేతాలు, పోషకాహారం, వ్యాయామం,చికిత్స సమయంలో మరియు తరువాత సమగ్రశ్రేయస్సుపై మహిళలకు అవగాహన కల్పించడంలక్ష్యంగా పెట్టుకొని రాసిన "పింక్ పవర్" అనే పుస్తకాన్నితెలంగాణ మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రిసీతక్క, ప్రముఖ సినీ నటి కుమారి శ్రీలీల ముఖ్యఅతిథిలుగా హాజరై యశోద హాస్పిటల్స్ గ్రూప్ మేనేజింగ్‌డైరెక్టర్, డాక్టర్. జి.ఎస్. రావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ మహిళా, శిశు సంక్షేమ శాఖమంత్రి సీతక్క మాట్లాడుతూ "భారతదేశంలోని మహిళల్లోఅత్యంత సాదారణంగా వచ్చే క్యాన్సర్లలో రొమ్ము క్యాన్సర్ఒకటి. మనదేశంలో గ్రామీణ మరియు పట్టణప్రాంతాలలో రొమ్ము క్యాన్సర్ రోజురోజుకీ పెరుగుతోంది.

దీనికి ప్రధాన కారణం రొమ్ము క్యాన్సర్ పై మహిళలలో సరైన అవగాహన లేకపోవడమే అని అన్నా రు. కొంత అవగాహనతో స్త్రీలు తమ పరిస్థితిని స్వీయ-నిర్ధారణ చేసుకోవచ్చు అందుకు డాక్టర్. రాజేష్ గౌడ్, రచించిన "పింక్ పవర్" అనే ఈ పుస్తకం రొమ్ము క్యాన్సర్ పై అవగాహనకు గొప్ప సహాయక వ్యవస్థ" అని, మంత్రి సీతక్క తెలిపారు.

"అధునాతన శస్త్రచికిత్సలతో ఇప్పుడు ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధికి సమర్థవంతమైన చికిత్సలు మనకు అందుబాటులోనే ఉన్నాయి. క్యాన్సర్ వ్యాధిని జయించవచ్చు ఇందుకు క్యాన్సర్ వ్యాధిని ముందుగా గుర్తించడం కీలకం నమ్మకం కోల్పోవద్దు. మహిళలు సంకోచంలేకుండా తమ సమస్యలను బయటకు చెప్పుకోవాలి సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలి. క్యాన్సర్ అంటే జీవితంపై ఆశను వదులుకోకండి డాక్టర్. రాజేష్ వంటి వైద్య నిపుణులు, యశోద హాస్పిటల్స్ వంటి ప్రపంచస్థాయి హాస్పిటల్స్ మీకు క్యాన్సర్ వ్యాధికి ఉత్తమ చికిత్సలు అందించడానికి మీ కోసం సిద్ధంగా ఉన్నారు. మహిళల సంక్షేమం కోసం ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని యశోద హాస్పిటల్స్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది." అని ప్రముఖ సినీ నటి కుమారి శ్రీలీల తెలిపారు. "యశోద హాస్పిటల్స్–క్యాన్సర్ సెంటర్ సమగ్ర క్యాన్సర్ సంరక్షణ కోసం ఒక ఎక్సలెన్స్ సెంటర్‌గా ఉంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానంతో మనం క్యాన్సర్ పై విజయం సాధించ వచ్చని. రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసం సందర్భం గా, డాక్టర్. రాజేష్ గౌడ్ సమగ్రమైన ఆధారాల, ఆధారి తంగా రచించిన "పింక్ పవర్" అనే పుస్తకం సరళమైన, సులభంగా అర్థమయ్యే భాషలో వ్రాయబడింది మరియు బహుళ భారతీయ భాషలలో అందుబాటులో ఉంది. ఈపుస్తకం రొమ్ము క్యాన్సర్‌ను ఓడించడంలో సహాయం చేస్తుందని "రొమ్ము క్యాన్సర్" అనే పేరు చుట్టూ ఉన్న కళంకం నుండి తమను తాము రక్షించుకోవడానికి ఎవరి కైనా ఆశను కల్పిస్తుందని". యశోద హాస్పిటల్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. జి.ఎస్. రావు అన్నారు. యశోద హాస్పిటల్స్–హైటెక్ సిటీ, సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్. రాజేష్ గౌడ్, మాట్లాడుతూ... "చాలా మంది మహిళలు రొమ్ము క్యాన్సర్ అనగానే వారి రొమ్ము గుర్తింపును కోల్పోవడం అని భయపడుతున్నారు. అది ఇకపై నిజం కాదు.

లాపరోస్కోపిక్ మరియు రోబోటిక్ సర్జరీతో అత్యంత క్లిష్టమైన క్యాన్సర్ శస్త్రచికిత్సలు చేయవచ్చు. ప్లాస్టిక్ మరియు పునర్నిర్మాణ శస్త్రచికిత్సలు, ప్రభావితమైన అవయవాలను తొలగించిన తర్వాత ఎలాంటి వైకల్యం లేకుండా ఉండే అద్భుతమైన సౌందర్య రూపాన్ని తిరిగి పొందే అత్యాధునిక చికిత్స విదానాలు అందుబాటులో ఉన్నయని. ముందస్తు రోగ నిర్ధారణ మరియు అధునాతన ఆంకోప్లాస్టిక్ రొమ్ము శస్త్రచికిత్సలతో, క్యాన్సర్ ఫలితాలతో రాజీ పడకుండా మనం రొమ్మును కాపాడుకోవచ్చు మరియు స్త్రీ గౌరవాన్ని కాపాడుకోవచ్చు" అని డాక్టర్. రాజేష్ గౌడ్, తెలియజేసారు.

# మహిళల ఆరోగ్య సంరక్షణలో రోబోటిక్ సర్జరీ ఒక కొత్త యుగానికి నాంది

## 'గైనకాలజీలో రోబోటిక్ హారిజన్స్' సమావేశంలో డాక్టర్ మంజుల అనగాని

**హైదరాబాద్,** ఇండియన్ అసోసియేషన్ ఆఫ్గైనకాలజికల్ ఎండోస్కోపిస్ట్స్ – తెలంగాణ చాప్టర్, అబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజికల్ సొసైటీ ఆఫ్ హైదరాబాద్ కలిసి, బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ సహకారంతో తాజ్ డెక్కన్‌లో "రోబోటిక్ హారిజన్స్ ఇన్ గైనకాలజీ" పేరుతో ఒక రోజు వైద్య విద్యా సమావేశాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్య సంరక్షణలో కొత్త దిశను చూపించారు. ప్రముఖ సర్జన్లు, అధ్యాపకులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో, గైనకాలజీ శస్త్రచి కిత్సల్లో ఖచ్చితత్వం, భద్రత, త్వరిత రికవరీకి దారితీసే రోబోటిక్ మరియు మినిమల్లీ ఇన్వాసివ్ సర్జరీల తాజా సాంకేతిక ధోరణులపై చర్చ జరిగింది. ఈ సదస్సును తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య, వైద్య , కుటుంబ సంక్షేమం, సైన్స్, టెక్నాలజీ మంత్రి సి. దామోదర్ రాజనరసింహ ప్రారంభించారు. శస్త్రచికిత్సల్లో ఖచ్చితత్వాన్ని పెంచడంలో, ఆధునిక వైద్యసేవలను ప్రజలకు చేరువ చేయడంలో రోబోటిక్ వ్యవస్థల పాత్రను ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్, డాక్టర్ ఎస్. శాంత కుమారి, డాక్టర్ మంజుల అనగని, డాక్టర్ సుజల్ మున్షి, డాక్టర్ అతుల్ గణత్ర మరియు డాక్టర్ కళ్యాణ్ బర్మాడే పాల్గొన్నారు. బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ భారతదేశంలో ప్రముఖ రోబోటిక్ గైనకాలజీ శస్త్రచికిత్సల కేంద్రంగా పేరు తెచ్చుకుంది. కేర్ వాత్సల్య ఉమెన్ , చైల్డ్ ఇన్‌స్టిట్యూట్ క్లినికల్ డైరెక్టర్ మరియు విభాగాధిపతి పద్మశ్రీ డాక్టర్ మంజుల అనగాని మార్గదర్శకత్వంలో హిస్టెరెక్టమీ, మైయోమె క్టమీ, ఎండోమెట్రియోసిస్ వంటి ఆధునిక శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ సమా వేశంలో డాక్టర్ మంజుల అనగాని మాట్లాడుతూ, "రోబోటిక్ టెక్నాలజీతో శస్త్రచికిత్సలు మరింత ఖచ్చితంగా, తక్కువ ఇన్వాసివ్‌గా జరుగుతాయి. ఇది రోగులకు త్వ రగా కోలుకునే అవకాశం కల్పిస్తుంది. మహిళల ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడం కోసం క్లినికల్ ఎక్స లెన్స్, నిరంతర అభ్యాసంపై మేము దృష్టి సారిస్తున్నా ము" అని తెలిపారు. వైద్య శిక్షణ మరియు కొత్త ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడంలో ఆసుపత్రి కట్టుబాటును బలంగా చూపిస్తూ, కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజునాయర్ మాట్లాడుతూ, "క్లిని కల్ నాలెడ్జ్‌ను పంచుకోవడం, వైద్యంలో



ప్రొసీజర్ల మెరు గుపరచడం కోసం ఏర్పాటైన శిక్షణ వేదికలకు మద్ద తు ఇవ్వడం మాకు ముఖ్యమని మేము నమ్ముతు న్నాం. కేర్ బంజారా హిల్స్ సాంకేతికత, శిక్షణ, సహకార క్లినికల్ విధా నాల ద్వారా మహిళల ఆరోగ్య సంరక్షణను మరింత ముందుకు తీసుకె ళ్తోంది." ఈ శాస్త్రీయ కార్యక్రమంలో ప్రత్యక్ష రోబోటిక్ సర్జరీ ప్రద ర్శనలు, నిపుణుల చర్చలు, అలాగే వైద్యులు, పరిశోధ కులు కలిసే ఆధారాల ఆధారిత సెషన్‌లు ఉన్నాయి. రోబోటిక్ గైనకాలజీ రంగంలో నైపుణ్యాలు పెంపొందిం చుకోవడానికి, వైద్యులు సమూహంగా నేర్చుకోవడానికి ఈ కార్య క్రమం ముఖ్యమైన వేదికగా నిలిచింది.

